VELTHURU TELUGU DAILY

వెలుతురు

తెలుగు దిన పత్రిక

రంగారెడ్డి, నల్గొండ : శుక్రవారం 18.09.2026
సంపుటి : 09 సంచిక : 97, పేజీలు : 12 , వెల:రూ . 5/-

SRI SHANTHI PUBLICATIONS PUBLISHED FROM TELANGANA | ANDHRAPRADESH

www.velthuru.com

పేదల ఇళ్ల స్థలాలపై ప్రత్యేక దృష్టి: మంత్రి పొంగులేటి

- కబ్జాలో ఉన్న ప్రభుత్వ భూములను గుర్తించి అర్హులైన పేదలకు అందిస్తాం

వెలుతురు హైదరాబాద్, కూసుమంచి, సెప్టెంబర్ 17:

అమరుల ఆశయాలకు ప్రజాసంక్షేమ పాలనే నిజమైన నివాళి

- ప్రయోజనం రైతు పొలం నుంచి పేదవాడి వంటింటి వరకు భరోసా కల్పిస్తున్న ప్రజా ప్రభుత్వ
- సూర్యాపేట కలెక్టరేట్‌లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన మంత్రి ఉత్తమ్
- రాచరికపు సంకెళ్లను తెంచిన పోరాటయోధుల త్యాగాలే ప్రజా ప్రభుత్వానికి దిక్సూచి
- రూ.2,889.66 కోట్ల సాగునీటి పథకాలతో 1,39,837 ఎకరాలకు

సూర్యాపేట, వెలుతురు సెప్టెంబర్ 17:

రాచరికపు చీకట్లను చీల్చి ప్రజాస్వామ్య ఉదయానికి తమ ప్రాణాలనే ప్రమిదలుగా వెలిగించిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుల త్యాగాలు చరిత్ర ఉన్నంతకాలం చిరస్మరణీయంగా నిలుస్తాయని రాష్ట్ర నీటిపారుదల, ఆయకట్టు అభివృద్ధి, ఆహార–పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.

▶ మిగతా 2లో

ప్రజా పాలనకు ప్రజలే కేంద్రం

- సెప్టెంబర్ 17 చరిత్రను గుర్తు చేసే రోజే కాదు.. మన బాధ్యతను గుర్తు చేసే రోజు: సీఎం రేవంత్‌రెడ్డి

హైదరాబాద్, వెలుతురు, సెప్టెంబర్ 17:

ప్రజల మాటకు విలువ ఇవ్వడం, వారి సమస్యలకు పరిష్కారం చూపడం, హక్కులను కాపాడడం, ప్రభుత్వ వనరులు అందరికీ చేరేలా చూడటమే ప్రజా పాలన అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. సెప్టెంబర్ 17 సందర్భంగా ప్రజా పాలన దినోత్సవ వేడుకల్లో ఆయన ప్రసంగించారు.నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలకు ప్రజా పాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన సీఎం.. తెలంగాణ ప్రజల స్వేచ్ఛ, ఆత్మగౌరవం, హక్కుల కోసం పోరాడిన యోధులందరికీ నివాళులర్పించారు. సమ్మక్క–సారలమ్మల పోరాటం నుంచి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం, ప్రత్యేక తెలంగాణ ఉద్యమం వరకు అన్యాయాన్ని ఎదిరించడం తెలంగాణ గడ్డ స్వభావమన్నారు.1948 సెప్టెంబర్ 17న హైదరాబాద్ రాజ్యం భారతదేశంలో విలీనమైన ఘటన రాచరిక పాలన నుంచి ప్రజాస్వామ్య పాలనకు మార్గం తెరిచిన చారిత్రక సందర్భమని పేర్కొన్నారు. ఆ చరిత్ర ప్రజలను కేంద్రంగా చేసుకుని పాలన సాగించాలనే సందేశాన్ని ఇస్తోందన్నారు.

రైతు సంక్షేమానికి పెద్దపీట

రైతు పక్షపాత ప్రభుత్వంగా రూ.2 లక్షల వరకు పంట రుణాలు మాఫీ చేశామని సీఎం తెలిపారు. రూ.20,616 కోట్లు విడుదల చేసి 25.35 లక్షల రైతు కుటుంబాలకు ప్రయోజనం కల్పించామని చెప్పారు. రైతు భరోసా కింద రూ.36 వేల కోట్లకు పైగా రైతుల ఖాతాల్లో జమ చేశామని, సన్నాలకు క్వింటాల్‌కు రూ.500 బోనస్ అందించామని తెలిపారు.వ్యవసాయం, రైతు సంక్షేమానికి 32 నెలల్లో దాదాపు రూ.1.72 లక్షల కోట్లు ఖర్చు చేశామని చెప్పారు. భూ భారతి చట్టంతో భూ పరిపాలనలో సంస్కరణలు చేపట్టామని, భూధార్, ఏఐ ఆధారిత భూమిత్ర సేవలను ప్రారంభించామని వెల్లడించారు.

▶ మిగతా 11లో

పుస్తెమెట్టెలు స్వర్ణకారులే విక్రయించే ఫైల్ పైనే మొదటి సంతకం

- కల్వకుంట్ల కవిత
- విశ్వకర్మల జీవితాల్లో మార్పులు తెస్తాం
- విశ్వకర్మ జయంతి కార్యక్రమంలో తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత

హైదరాబాద్, వెలుతురు, సెప్టెంబర్ 17:

తెలంగాణ రక్షణ సేన పార్టీకి ప్రజలు అండగా నిలిచి అధికారంలోకి తీసుకొస్తే, విశ్వకర్మల జీవితాల్లో వెలుగులు నింపే పలు కీలక నిర్ణయాలు తీసుకుంటామని ఆ పార్టీ చీఫ్ కల్వకుంట్ల కవిత హామీ ఇచ్చారు. స్వర్ణకారులు మాత్రమే పుస్తెలు, మెట్టెలు తయారు చేసి విక్రయించేలా చర్యలు తీసుకునే ఫైల్‌పై అధికారంలోకి వచ్చిన వెంటనే తొలి సంతకం చేస్తానని ప్రకటించారు.నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో నిర్వహించిన విశ్వకర్మ జయంతి వేడుకల్లో కల్వకుంట్ల కవిత పాల్గొని ప్రసంగించారు. విశ్వకర్మల్లోని ఐదు దాయిలైన మను, మయ, త్వష్ట, విశ్వజ్ఞ, శిల్పిల జీవితాల్లో మార్పు రావాల్సిన అవసరం ఉందన్నారు. ఆయా వృత్తుల్లోని కష్టాలను తాను దగ్గరుండి చూశానని, ఈ సమస్యలపై అనేకసార్లు చట్టసభల్లో ప్రస్తావించానని గుర్తుచేశారు. కమర్షియల్ గోల్డ్ షాపులు పెరగడంతో సంప్రదాయ స్వర్ణకారుల జీవనోపాధి తీవ్రంగా దెబ్బతిందని కవిత ఆవేదన వ్యక్తం చేశారు. పరిస్థితులు విషమించి కొందరు ఆత్మహత్యలకు పాల్పడే దుస్థితి ఏర్పడిందన్నారు. విశ్వకర్మ వృత్తిదారుల సంక్షేమానికి ప్రత్యేక చర్యలు అవసరమని పేర్కొన్నారు.వడ్రంగులకు ఇన్సూరెన్స్ సదుపాయం కల్పించడంతో పాటు, శిల్పులకు దేవాలయాల కమిటీల్లో ప్రాతినిధ్యం కల్పించాల్సిన అవసరం ఉందన్నారు

బీఆర్ఎస్ భూదోపిడీని ప్రస్తావించింది డీల్ కోసమే

- స్పెషల్ ఎంక్వైరీ కమిషన్ పేరుతో ఓపెన్ ఆఫర్ ఇస్తున్నరు
- సీఎం వద్ద భూదోపిడీపై అన్ని ఆధారాలున్నాయి కదా?
- ఇంకా విచారణ పేరుతో జాప్యమేల?
- వెంటనే అరెస్ట్ చేసి చర్యలు తీసుకునే అధికారముంది కదా?
- కేసీఆర్ పుట్టుకతోనే వందల ఎకరాల యజమాని కానేకాదు
- 2004 ఎన్నికల అఫిడవిట్ లో ఎకరా భూమి కూడా లేదని కేసీఆరే అఫిడవిట్ ఇచ్చారు
- కేసీఆర్ ఒకనాడు అక్రమ పాస్

పోర్టుల దొంగ

- రేవంత్ రెడ్డి నిజాంను పొగడటం దుర్మార్గం
- నిజాం గొప్పోడైతే నెహ్రూ, పటేల్ ఆర్మీని దింపి నిజాం మెడలు ఎందుకు వంచారు?

హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 17:

ఒకప్పుడు ఒక్క ఎకరం మాత్రమే ఉన్న కేటీఆర్ కు నేడు వందల ఎకరాల భూ సామ్రాజ్యం

- మంత్రి ఇందిరమ్మ ఇండ్ల శీనన్న
- తండ్రి భూ దందాలను చూశాం... ఇప్పుడు డ్రామారావు భూదోపిడీలను చూద్దాం-X లో మంత్రి ఇందిరమ్మ ఇండ్ల శీనన్న

హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 17:

ఏళ్ల తరబడి కేటీఆర్ తన "అమెరికా సక్సెస్" గురించి గొప్పలు చెప్పుకుంటూ... చిన్నప్పటి నుంచే తనకు వందల ఎకరాల భూములు ఉన్నాయని చెప్పుకున్నారు.కానీ ఆయన స్వయంగా దాఖలు చేసిన 2009 ఎన్నికల అఫిడవిట్ మాత్రం అసలు నిజాన్ని చెబుతోంది: మరి 1 ఎకరం ఉన్న భూమి, వందల ఎకరాలుగా, వేల కోట్ల విలువైన భూములుగా ఎలా మారింది? అధికారం అండగా....ధరణి ఆయుధంగా....ప్రభుత్వ, దళితుల భూములే లక్ష్యంగా... సీఎం శ్రీ రేవంత్ రెడ్డి గారు అసెంబ్లీలో ఆధారాలతో సహా కల్వకుంట్ల కుటుంబ భూ దోపిడీని ఎండగట్టారు.బీఆర్ఎస్ పదేండ్ల పాలనలో ప్రత్యేక తెలంగాణ ఉద్యమకారులు, అమరుల కుటుంబాలు అప్పుల పాలైతే... కేసీఆర్ కుటుంబం మాత్రం వేల కోట్ల విలువైన ఆస్తులను కూడబెట్టుకుంది.కుటుంబ పాలనలో అక్రమంగా ఆస్తులను కూడబెట్టుకున్న కేటీఆర్ ఇప్పుడు తెలంగాణకు నీతులు చెబుతున్నారు. దెయ్యాలు వేదాలు వల్లిస్తే ఇంతకంటే నమ్మశక్యంగా ఉండేది.

తిమ్మాపూర్‌లో ఘనంగా 'ఆశీర్వాద దీపం' కార్యక్రమం..

- కేంద్ర మంత్రులు శివరాజ్ సింగ్ చౌహాన్, కిషన్ రెడ్డిలకు దీపాలతో ఘన స్వాగతం పలికిన మహిళలు

తిమ్మాపూర్ వెలుతురు సెప్టెంబర్ 17:

ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ 76వ జన్మదినం మరియు ప్రభుత్వ అధినేతగా ఆయన అంకితభావంతో కూడిన 25 ఏళ్ల ప్రజా సేవను పురస్కరించుకుని చేపట్టిన 'సేవా సంకల్ప అభియాన్' కార్యక్రమంలో భాగంగా, రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం తిమ్మాపూర్ గ్రామంలో "ఆశీర్వాద దీపం" కార్యక్రమాన్ని స్థానిక మహిళలు అత్యంత వైభవంగా నిర్వహించారు.ఈ ప్రత్యేక కార్యక్రమానికి విచ్చేసిన కేంద్ర వ్యవసాయ రైతుల సంక్షేమ శాఖ .

▶ మిగతా 2లో

నేడే హైదరాబాద్‌లో దక్షిణ రాష్ట్రాల వ్యవసాయ మంత్రుల సదస్సు

- సదస్సులో పాల్గొనున్న కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్
- సదస్సుకు అవసరమైన ఏర్పాట్లు చేసిన వ్యవసాయ శాఖ

హైదరాబాద్, వెలుతురు సెప్టెంబర్ 17:

కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ (DA&FW) అధ్వర్యంలో దక్షిణ రాష్ట్రాల వ్యవ సాయ, అనుబంధ రంగాల సదస్సు 2026, ఈరోజు అనగా సెప్టెంబర్ 18వ తేదీ శుక్రవారం నాడు హైదరాబాద్‌లోని ట్రైడెంట్ హోటల్‌లో నిర్వహించనున్నారు.

▶ మిగతా 2లో

డిసెంబర్ నుంచి హైదరాబాద్ లో హార్వర్డ్ యూనివర్సిటీ ఎగ్జిక్యూటివ్ ఎడ్యుకేషన్ కోర్సు

- యూకే బిజినెస్ స్కూల్స్ బృందంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- ఫ్యూచర్ సిటీలో ఎడ్యుకేషన్ హబ్ ను తీర్చిదిద్దుతున్నాం
- తెలంగాణకు అత్యుత్తమ బిజినెస్ స్కూల్స్ రాకతో అగ్రగామి కార్పొరేట్ సంస్థల చూపు రాష్ట్రం వైపు

హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 17:

ప్రపంచ ప్రఖ్యాత 'హార్వర్డ్ యూనివర్సిటీ' హైదరాబాద్‌లో ఔత్సాహికులకు ఎగ్జిక్యూటివ్ ఎడ్యుకేషన్ కోర్సులను డిసెంబర్ నుంచి అందించనున్నట్టు గౌరవ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి తెలిపారు.

జాతీయ జెండా ఎవరి సొత్తు కాదు.. రాజకీయాలకు దూరంగా ఉంచాలి

- సెప్టెంబర్ 17ను రాజకీయ విభజనలకు వేదికగా మార్చొద్దు.. చరిత్రను సమగ్రంగా చెప్పాలి: మంత్రి పొన్నం ప్రభాకర్

హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 17:

జాతీయ జెండాను రాజకీయాల్లోకి లాగడం సరికాదని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. జాతీయ జెండా దేశ ప్రజలందరిదని, అది ఏ ఒక్క రాజకీయ పార్టీ సొత్తు కాదని స్పష్టం చేశారు.సెప్టెంబర్ 17 సందర్భంగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు ఆయన కౌంటర్ ఇచ్చారు.

సెప్టెంబర్ 17న జాతీయ జెండా ఎగురవేయడం బీజేపీకి కొత్తగా వచ్చిన ఆలోచన కాదని మంత్రి అన్నారు.

తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా శాసనసభ ఆవరణలో జాతీయ జెండాను ఆవిష్కరించిన తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్

హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 17:

తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా శాసనసభ ఆవరణలో జాతీయ జెండాను ఆవిష్కరించిన తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్ గారు.ముందుగా జాతిపిత మహాత్మా గాంధీ, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్, మరియు తెలంగాణ తల్లి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించిన శాసనమండలి చైర్మన్ శ్రీ గుత్తా సుఖేందర్ రెడ్డి గారు, స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ గారు .శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు, శాసనమండలి కార్యదర్శి డా. వి నరసింహా చార్యులు, శాసనసభ కార్యదర్శి రేండ్ల తిరుపతి, లెజిస్లేచర్ అధికారులు, సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించిన ఎమ్మెల్యే పాయల్ శంకర్

ఆదిలాబాద్ వెలుతురు సెప్టెంబర్ 17:

తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భం గా ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ ఈరోజు బీజేపీ పార్టీ కార్యాలయంలో, అలాగే ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే పాయల్ శంకర్ మాట్లాడు తూ, 1948 సెప్టెంబర్ 17 తెలంగాణ చరిత్ర లో అత్యంత కీలకమైన రోజు అని అన్నారు. భారతదేశానికి 1947 ఆగస్టు 15న స్వాతం త్ర్యం వచ్చినప్పటికీ, అప్పటి హైదరాబాద్ సంస్థానంలోని తెలంగాణ, మరాఠ్వాడా, కర్ణాటక ప్రాంతాలు మరో 13 నెలల పాటు నిజాం పాలనలోనే ఉన్నాయని గుర్తుచేశారు. నిజాం పాలనలో రజాకార్ల అరాచకాలు, ప్రజలపై జరిగిన అణచివేతకు వ్యతిరేకంగా ప్రజలు చేసిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందన్నారు. ఉక్కు మనిషి సర్దార్ వల్లభభాయ్ పటేల్ నాయకత్వంలో భారత ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ పోలో (పోలీస్ యాక్షన్) అనంతరం 1948 సెప్టెంబర్ 17న హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్‌లో విలీనమైందని అన్నారు.

చర్లపల్లి రైల్వే స్టేషన్‌లో 'ఆశీర్వాద్ కా దియా' కార్యక్రమం

- ప్రధాని మోదీ జన్మదినం సందర్భంగా దీపాలు వెలిగించిన బీజేపీ నేతలు

చర్లపల్లి, హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 17:

ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినం సందర్భంగా చర్లపల్లి రైల్వే స్టేషన్‌లో నిర్వహించిన 'ఆశీర్వాద్ కా దియా' కార్యక్రమంలో బీజేపీ శాసనసభా పక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ 25 ఏళ్ల ప్రజాసేవా ప్రస్థానాన్ని పురస్కరించుకుని నిర్వహించిన ఈ కార్యక్రమంలో దేశ అభివృద్ధి, ప్రజాసేవ, 'వికసిత్ భారత్' నిర్మాణం కోసం ఆయన చేస్తున్న కృషిని నాయకులు గుర్తుచేసుకున్నారు. ప్రధాని మోదీకి ఆయురారోగ్యాలు, దీర్ఘాయుష్షు కలగాలని ఆకాంక్షిస్తూ దీపాలు వెలిగించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి, మాజీ ఎంబీసీ చైర్మన్ తాడూరి శ్రీనివాస్ ప్రజాపతి, మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడు గిరివర్ధన్‌రెడ్డి, మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు శిల్పారెడ్డి, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పుల్లారావు తదితర నాయకులు పాల్గొన్నారు.

అమరుల ఆశయాలకు ప్రజాసంక్షేమ పాలనే నిజమైన నివాళి

సూర్యాపేట, వెలుతురు సెప్టెంబర్ 17:

అమరుల ఆశయాలను ప్రజాసంక్షేమ పాలనగా మలచడమే వారికి అర్పించే నిజమైన నివాళి అని ఆయన అభివర్ణించారు.తెలంగాణ ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం సూర్యాపేట జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట అమరవీరులు, స్వాతంత్ర్య సమరయోధులు, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరులకు ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు.తెలంగాణా తల్లి విగ్రహానికి పూల మాల సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు.సెప్టెంబర్ 17 తెలంగాణ చరిత్రలో ఒక తేదీ మాత్రమే కాదని, రాచరిక వ్యవస్థ నుంచి ప్రజాస్వామ్య వ్యవస్థలోకి ఈ నేల అడుగుపెట్టిన చారిత్రక మలుపని మంత్రి ఉత్తమ్ పేర్కొన్నారు. హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్‌లో విలీనమై 78 సంవత్సరాలు పూర్తిచేసుకొని 79వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా జిల్లా ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు.భారతదేశం 1947 ఆగస్టు 15న స్వాతంత్ర్య సంబరాల్లో మునిగిపోతే, హైదరాబాద్ సంస్థాన ప్రజలు మాత్రం స్వేచ్ఛ కోసం పోరాటం కొనసాగించాల్సి వచ్చిందన్నారు. భూస్వామ్య, జాగీర్దారీ వ్యవస్థల దోపిడీ, రజాకార్ల దౌర్జన్యాలకు ఎదురొడ్డి తెలంగాణ ప్రజలు సాగించిన సాయుధ పోరాటం ప్రపంచ చరిత్రలోనే ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుందని చెప్పారు. రైతులు, కూలీలు, మహిళలు, విద్యార్థులు ప్రాణాలను పణంగా పెట్టి సాగించిన మహోన్నత పోరాటమే ప్రజాస్వామ్య తెలంగాణకు పునాది వేసిందన్నారు.హైదరాబాద్ సంస్థానాన్ని భారతదేశంలో విలీనం చేయాలని అప్పటి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ, హోంమంత్రి సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ చేసిన ప్రయత్నాలు, ప్రజల సుదీర్ఘ పోరాటం ఫలితంగా 1948 సెప్టెంబర్ 17న హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్‌లో విలీనమైందని గుర్తుచేశారు. ప్రజల సంకల్పం ముందు రాచరికం తలవంచిన ఆ రోజు తెలంగాణ చరిత్రలో ప్రజాస్వామ్య విజయపతాకం ఎగిరిన రోజుగా నిలిచిపోయిందన్నారు.1969 ప్రత్యేక తెలంగాణ ఉద్యమం నుంచి మలిదశ ఉద్యమం వరకు సాగిన సుదీర్ఘ పోరాటంలో విద్యార్థులు, ఉద్యోగులు, కార్మికులు, రైతులు చేసిన త్యాగాలను మంత్రి స్మరించుకున్నారు. ఉద్యోగులు 42 రోజులపాటు నిర్వహించిన సకల జనుల సమ్మె తెలంగాణ ఆకాంక్షను దేశానికి చాటిచెప్పిందన్నారు. తెలంగాణ బిడ్డల త్యాగాలను గౌరవించిన శ్రీమతి సోనియా గాంధీ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు మార్గం సుగమం చేయడంతో 2014 జూన్ 2న తెలంగాణ రాష్ట్రం సాకారమైందని చెప్పారు. రాష్ట్ర సాధన ఘనత అమరులదేనని, వారి త్యాగాలకు వెలకట్టలేమని పేర్కొన్నారు.తెలంగాణ చరిత్రను, పోరాట వారసత్వాన్ని గౌరవిస్తూ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం కోఠి మహిళా విశ్వవిద్యాలయానికి చాకలి ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయంగా నామకరణం చేసిందన్నారు. హ్యాండ్లూమ్ టెక్నాలజీ సంస్థకు కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు పెట్టడం ద్వారా తెలంగాణ పోరాటయోధులకు సముచిత గౌరవం కల్పించిందని తెలిపారు.ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం ఒక్కొక్కటిగా కార్యరూపంలోకి తీసుకొస్తోందని మంత్రి ఉత్తమ్ చెప్పారు. ప్రభుత్వ పథకాల ఫలితాలను మరింత సమర్థంగా ప్రజలకు చేరవేసేందుకు, క్షేత్రస్థాయి సమస్యలను గుర్తించి పరిష్కరించేందుకు 2026 మార్చి 6 నుంచి జూన్ 12 వరకు 99 రోజులపాటు నిర్వహించిన 'ప్రజాపాలన–ప్రగతి ప్రణాళిక' సత్ఫలితాలను ఇచ్చిందన్నారు. పారిశుద్ధ్యం, ఆరోగ్యం, రోడ్డు భద్రత, రైతు సంక్షేమం, విద్య, మహిళా సంక్షేమం, బాలల భద్రత, మాదకద్రవ్యాల నియంత్రణ, యువజన–క్రీడలు, పర్యావరణ పరిరక్షణ వంటి పది ప్రధాన రంగాల్లో సూర్యాపేట జిల్లాలో విస్తృత కార్యక్రమాలు చేపట్టినట్లు వివరించారు.ప్రజా సమస్యల పరిష్కారమే పాలనకు అసలైన కొలమానమన్న లక్ష్యంతో ప్రజావాణి కార్యక్రమాన్ని క్షేత్రస్థాయి వరకు విస్తరించామని తెలిపారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, సిబ్బంది సమన్వయంతో ప్రజల వద్దకే పాలనను తీసుకెళ్తున్నామని చెప్పారు.మహిళల ఆర్థిక సాధికారతకు మహాలక్ష్మి పథకం బలమైన భరోసాగా నిలిచిందన్నారు. సూర్యాపేట జిల్లాలో మహిళలు ఇప్పటివరకు 5.81 కోట్ల ఉచిత బస్సు ప్రయాణాలు చేసి రూ.355.03 కోట్ల మేర ఆదా చేసుకున్నారని తెలిపారు. రూ.500కే వంటగ్యాస్ పథకం కింద 4,05,898 మంది వినియోగదారులకు 6,43,088 సిలిండర్లు పంపిణీ చేసి రూ.19 కోట్ల సబ్సిడీని వారి ఖాతాల్లో జమ చేసినట్లు చెప్పారు.గృహజ్యోతి పథకం కింద 1,91,803 కుటుంబాలకు నెలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తూ 2024 మార్చి నుంచి 2026 ఆగస్టు వరకు రూ.164.77 కోట్ల సబ్సిడీని ప్రభుత్వం భరించిందన్నారు.రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందన్న సంకల్పంతో వానాకాలం–2026లో సాగు చేసిన ప్రతి ఎకరానికి రూ.6 వేల చొప్పున 2.90 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.364.08 కోట్లు జమ చేసినట్లు మంత్రి ఉత్తమ్ వెల్లడించారు. రైతుబీమా కింద 739 మంది మృతిచెందిన రైతుల కుటుంబాలకు రూ.36.95 కోట్లు చెల్లించామన్నారు. 2025–26 వానాకాలంలో కొనుగోలు చేసిన సన్న ధాన్యానికి క్వింటాల్‌కు రూ.500 బోనస్‌గా రూ.118.41 కోట్లను రైతుల ఖాతాల్లో జమ చేసినట్లు వివరించారు.ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం తగ్గడం, జలాశయాల్లో నీటి నిల్వలు పరిమితంగా ఉండడాన్ని దృష్టిలో ఉంచుకొని రైతులకు ప్రత్యామ్నాయ పంటలపై అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. వరికి అనుకూలత తక్కువగా ఉన్న ప్రాంతాల్లో కందులు, పెసలు, మినుములు, మొక్కజొన్న, నూనెగింజలు, మిరప, ఉద్యాన పంటలు, ఆయిల్‌పామ్, కూరగాయల సాగును ప్రోత్సహిస్తున్నామని తెలిపారు.పేదవాడి వంటింటికి ఆహార భద్రత కల్పించడంలో తెలంగాణ ప్రభుత్వం దేశానికే ఆదర్శంగా నిలుస్తోందని మంత్రి ఉత్తమ్ పేర్కొన్నారు. జిల్లాలోని 3,72,658 ఆహార భద్రత కార్డుదారులకు ప్రతి నెల 6,835 మెట్రిక్ టన్నుల సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని, ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వం నెలకు రూ.27 కోట్లు ఖర్చు చేస్తోందన్నారు. జిల్లాలో ఇప్పటివరకు 48,493 కొత్త రేషన్ కార్డులను జారీ చేయడంతోపాటు 1.64 లక్షల మంది పేర్లను కార్డుల్లో చేర్చినట్లు తెలిపారు. ప్రతి రేషన్ కార్డుదారుడికి స్మార్ట్ కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని చెప్పారు.ఇందిరమ్మ ఇళ్ల పథకంలో జిల్లాకు 12,868 గృహాలు కేటాయించగా, 8,855 గృహాలు మంజూరయ్యాయని తెలిపారు. వాటిలో 6,090 గృహాలు వివిధ నిర్మాణ దశల్లో ఉండగా, 2,160 గృహాలు పూర్తై లబ్ధిదారులకు అందించేందుకు సిద్ధంగా ఉన్నాయన్నారు. అవసరమైన మౌలిక సదుపాయాల కోసం మరో రూ.20 కోట్లు మంజూరు చేసినట్లు వెల్లడించారు. రెండు పడక గదుల పథకంలో రూ.185.71 కోట్లతో 3,225 గృహాలను పూర్తి చేసి, 2,875 గృహాలను లబ్ధిదారులకు అందించినట్లు తెలిపారు. చేయూత పథకం కింద 1,41,948 మంది పింఛన్‌దారులకు రూ.127.98 కోట్లను అందిస్తున్నామన్నారు.సూర్యాపేట జిల్లాలోని సుమారు 5.82 లక్షల ఎకరాల ఆయకట్టును పరిరక్షిస్తూ సాగునీటి సామర్థ్యాన్ని శాశ్వతంగా బలోపేతం చేసేందుకు ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతోందని మంత్రి ఉత్తమ్ చెప్పారు. ప్రస్తుత ఎల్‌నినో పరిస్థితుల్లో తాగునీటి అవసరాలకు తొలి ప్రాధాన్యం ఇస్తూనే అందుబాటులో ఉన్న ప్రతి నీటిబొట్టును శాస్త్రీయంగా వినియోగిస్తున్నామన్నారు. నాగార్జునసాగర్, ఎస్సారెస్పీ రెండో దశ తదితర ప్రాజెక్టుల్లో నీటి లభ్యతను ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నామని తెలిపారు.రూ.1,649 కోట్లతో మహాత్మా గాంధీ ముక్త్యాల బ్రాంచ్ కెనాల్ ఎత్తిపోతల పథకం ద్వారా 53 వేల ఎకరాలకు, రూ.292.08 కోట్లతో జవహర్ జాన్‌పహాడ్ బ్రాంచ్ కెనాల్ పథకం ద్వారా 10 వేల ఎకరాలకు, రూ.452.40 కోట్లతో రాజీవ్ గాంధీ ఎత్తిపోతల పథకం ద్వారా 14,100 ఎకరాలకు సాగునీరు అందించే పనులు కొనసాగుతున్నాయని వివరించారు.బెట్టితండా, మోతె, రెడ్లకుంట, రాజీవ్ శాంతినగర్, నక్కగూడెం, ఆర్–9 ఎత్తిపోతల పథకాల కింద రూ.496.18 కోట్లతో మరో 62,737 ఎకరాలకు సాగునీటి ప్రయోజనం కల్పిస్తున్నామన్నారు. ఈ ప్రధాన పథకాల ద్వారా మొత్తం రూ.2,889.66 కోట్ల వ్యయంతో 1,39,837 ఎకరాలకు సాగునీటి ప్రయోజనం చేకూరేలా ప్రభుత్వం కార్యాచరణ చేపట్టిందని తెలిపారు.నాగార్జునసాగర్ ఎడమ కాలువ, అనుబంధ కాలువల ఆధునీకరణకు రూ.396 కోట్లు, మూసీ ప్రాజెక్టు ఆధునీకరణకు రూ.75.35 కోట్లు మంజూరు చేసి పనులు కొనసాగిస్తున్నామన్నారు. రూ.266.37 కోట్లతో చేపట్టిన 39 చెక్‌డ్యామ్‌లలో ఇప్పటికే 31 చెక్‌డ్యామ్‌ల నిర్మాణం పూర్తయిందని, మిగిలినవి పురోగతిలో ఉన్నాయని చెప్పారు. కాలువల అత్యవసర మరమ్మతులకు గత ఆర్థిక సంవత్సరంలో రూ.20 కోట్లతో 93 పనులు, ప్రస్తుత సంవత్సరంలో రూ.2 కోట్లతో 11 పనులకు అనుమతులు ఇచ్చినట్లు తెలిపారు.విద్య ద్వారానే పేద కుటుంబాల భవిష్యత్తును మార్చగలమన్న లక్ష్యంతో హుజూర్‌నగర్, కోదాడ, తుంగతుర్తి నియోజకవర్గాల్లో ఒక్కోటి రూ.200 కోట్ల వ్యయంతో మూడు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లకు మొత్తం రూ.600 కోట్లు మంజూరు చేశామన్నారు. సూర్యాపేట, మునగాల, మేళ్లచెరువు, కోదాడలో 19.12 ఎకరాల్లో రూ.53.15 కోట్లతో జవహర్ నవోదయ విద్యాలయం, హుజూర్‌నగర్‌లో 100 ఎకరాల్లో రూ.126 కోట్లతో వ్యవసాయ కళాశాల ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు.ఉమ్మడి నల్లగొండ జిల్లా నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు సెప్టెంబర్ 19న కోదాడలోని సెయింట్ జోసెఫ్ సీసీఆర్ విద్యానిలయంలో 300కుపైగా కంపెనీలతో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నామని మంత్రి ప్రకటించారు. యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. జిల్లాలో ఇప్పటికే 12 భారీ, మధ్యతరహా పరిశ్రమలు, 1,343 సూక్ష్మ–చిన్నతరహా పరిశ్రమల ద్వారా 7,805 మందికి ఉపాధి లభించిందని తెలిపారు. టీఎస్–ఐపాస్ ద్వారా రూ.395.61 కోట్ల పెట్టుబడితో 60 పరిశ్రమలు ఏర్పడి వెయ్యిమందికిపైగా ఉపాధి పొందారని చెప్పారు.ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచిన అనంతరం జిల్లాలో 23,310 మందికి శస్త్రచికిత్సలు నిర్వహించి రూ.69.40 కోట్లు ఖర్చు చేసినట్లు తెలిపారు. విద్య–వైద్యం–ఉపాధి అవకాశాలను విస్తరించడం, రైతుకు సాగునీరు, పేదవాడికి ఆహార భద్రత, మహిళకు ఆర్థిక స్వావలంబన కల్పించడమే నిజమైన ప్రజాపాలన అని పేర్కొన్నారు.ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలో అమరుల ఆశయాలకు అనుగుణంగా ప్రజాస్వామ్య విలువలు, సామాజిక న్యాయం, సమాన అభివృద్ధి లక్ష్యాలుగా తెలంగాణ ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు.

సూర్యాపేట జిల్లాను సంక్షేమం, సాగునీరు, విద్య, వైద్యం, ఉపాధి రంగాల్లో అగ్రగామిగా నిలిపేందుకు నిరంతరం కృషి చేస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు.

జాతీయ జెండా ఎవరి సొత్తు కాదు.. రాజకీయాలకు దూరంగా ఉంచాలి

హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 17:

ముఖ్యమంత్రి, మంత్రులు సైతం అధికారిక కార్యక్రమాల్లో జాతీయ జెండాను గౌరవంగా ఎగురవేస్తున్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కూడా జాతీయ జెండాను గౌరవంగా ఎగురవేస్తున్నామని, "మేమే జాతీయ జెండాను ఎగురవేస్తున్నాం.. మిగతావారు ఎగురవేయడం లేదు" అనే ప్రచారం రాజకీయ ప్రయోజనాల కోసమేనని మంత్రి విమర్శించారు.

సెప్టెంబర్ 17 చరిత్రను రాజకీయాలకు వాడొద్దు

సెప్టెంబర్ 17 తెలంగాణ చరిత్రలో ముఖ్యమైన రోజని పొన్నం ప్రభాకర్ అన్నారు. హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్‌లో విలీనమైన చారిత్రక సందర్భాన్ని స్మరించుకోవడంలో ఎవరికీ అభ్యంతరం లేదని, అయితే ఆ చరిత్రను ఒక పార్టీ లేదా ఒక సిద్ధాంతానికి మాత్రమే పరిమితం చేయడం సరికాదని అన్నారు.హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్‌లో విలీనానికి సంబంధించిన చరిత్రను సమగ్రంగా ప్రజలకు వివరించాల్సిన అవసరం ఉందన్నారు. ఆ కాలంలో బీజేపీ ఉనికిలోనే లేదని, కాంగ్రెస్, కమ్యూనిస్టు పార్టీలతో పాటు వివిధ వర్గాలు ఉద్యమాల్లో పాల్గొన్నాయని మంత్రి గుర్తుచేశారు.

ఇతర సంస్థానాల విలీన చరిత్రను కూడా చెప్పాలి

హైదరాబాద్‌తో పాటు దేశంలోని ఇతర సంస్థానాల విలీన చరిత్రను కూడా సమగ్రంగా ప్రజలకు తెలియజేయాలని పొన్నం ప్రభాకర్ కోరారు. జమ్మూ–కాశ్మీర్, జునాగఢ్ వంటి ప్రాంతాల విలీన చరిత్రపై కేంద్ర ప్రభుత్వం ఇదే స్థాయిలో దృష్టి పెట్టాలని అన్నారు.కేంద్రంలో పూర్తి మెజారిటీతో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం ఇతర సంస్థానాల విలీన దినోత్సవాలను కూడా ఇదే తరహాలో అధికారికంగా ఎందుకు నిర్వహించడం లేదని కిషన్ రెడ్డిని మంత్రి ప్రశ్నించారు.జునాగఢ్ విలీనానికి సంబంధించి కేంద్ర ప్రభుత్వం ఏ విధంగా అధికారిక కార్యక్రమాలు నిర్వహించింది? జమ్మూ–కాశ్మీర్ విలీన చరిత్రను ప్రజలకు ఇదే స్థాయిలో ఎందుకు తెలియజేయడం లేదు?" అని ప్రశ్నించారు.

జాతీయ జెండాపై మాకు ఎవరూ పాఠాలు చెప్పాల్సిన అవసరం లేదు

జాతీయ జెండాపై తమకు ఎవరూ పాఠాలు చెప్పాల్సిన అవసరం లేదని పొన్నం ప్రభాకర్ అన్నారు. జాతీయ జెండా పట్ల ప్రతి ఒక్కరికీ గౌరవం ఉండాలని, దానిని రాజకీయ ప్రచార సాధనంగా మార్చకూడదని సూచించారు.ఆర్‌ఎస్‌ఎస్‌కు సంబంధించిన జాతీయ జెండా ఆచరణపై గతంలో వచ్చిన విమర్శలను కూడా మంత్రి ప్రస్తావించారు. ఈ చరిత్రను గుర్తు చేసుకుని జాతీయ జెండాపై ఇతర పార్టీలకు దేశభక్తి పాఠాలు చెప్పాలని అన్నారు.

సెప్టెంబర్ 17 వస్తేనే తెలంగాణపై ప్రేమ ఎందుకు?

సెప్టెంబర్ 17 సందర్భంగా మాత్రమే తెలంగాణపై ప్రేమను ప్రదర్శించడం కాకుండా, రాష్ట్రానికి రావాల్సిన నిధులు, ప్రాజెక్టులు, అభివృద్ధి సహకారం విషయంలో కేంద్ర ప్రభుత్వం తన బాధ్యతను నిర్వర్తించాలని మంత్రి డిమాండ్ చేశారు."సెప్టెంబర్ 17న కార్యక్రమాలు నిర్వహించడానికి కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు ఎన్ని నిధులు ఇచ్చింది? తెలంగాణ అభివృద్ధికి కేంద్రం నుంచి రావాల్సిన నిధుల విషయంలో ఏం చేసింది?" అని ప్రశ్నించారు.తెలంగాణ సాయుధ పోరాటంలో పాల్గొన్న యోధులు, వారి కుటుంబాలు ఇంకా మన మధ్య ఉన్నారని, వారి త్యాగాలను గుర్తించి గౌరవం కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. వారిని ఫ్రీడమ్ ఫైటర్లుగా గుర్తించి పెన్షన్ అందించాలనే డిమాండ్లపై కేంద్రం స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలని అన్నారు.

తెలంగాణకు రాజకీయ ప్రేమ కాదు.. నిధులు, అభివృద్ధి కావాలి

తెలంగాణ ప్రజలు ప్రశాంతంగా, సంతోషంగా ఉండాలని కోరుకుంటున్నారని మంత్రి అన్నారు. మతం, ప్రాంతం, చరిత్ర పేరుతో ప్రజల మధ్య విభేదాలు సృష్టించడం రాష్ట్ర ప్రయోజనాలకు విరుద్ధమని పేర్కొన్నారు."సెప్టెంబర్ 17 వస్తేనే తెలంగాణ చరిత్ర గుర్తుకు రావడం, మిగతా రోజుల్లో తెలంగాణ హక్కులు, నిధులు, అభివృద్ధి గురించి పట్టించుకోకపోవడం ప్రజలు గమనిస్తున్నారు. తెలంగాణపై రాజకీయ ప్రేమను చూపించడం కాదు.. చరిత్రను గౌరవిద్దామని, అమరవీరుల త్యాగాలను స్మరించుకుందామని, జాతీయ జెండాకు గౌరవం ఇద్దామని.. అయితే దాన్ని రాజకీయాలకు ఉపయోగించవద్దని ఆయన పిలుపునిచ్చారు.

తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించిన ఎమ్మెల్యే పాయల్ శంకర్

ఆదిలాబాద్ వెలుతురు సెప్టెంబర్ 17:

. ఈ చారిత్రక పరిణామంలో సర్దార్ పటేల్ పాత్రను కేంద్ర ప్రభుత్వం కూడా అధికారికంగా గుర్తుచేస్తోందన్నారు. మహారాష్ట్రలో మరాఠ్వాడా విమోచన దినోత్సవంగా, కర్ణాటకలో కూడా సెప్టెంబర్ 17ను అధికారికంగా నిర్వహిస్తున్నారని, తెలంగాణలో కూడా ఈ చారిత్రక దినాన్ని ఘనంగా గుర్తించి ప్రజలకు, యువతకు విమోచన పోరాట చరిత్రను తెలియజేయాల్సిన అవసరం ఉందని పాయల్ శంకర్ అన్నారు. "గతంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించకుండా తెలంగాణ ప్రజల చారిత్రక ఆకాంక్షలను విస్మరించింది. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే విధానాన్ని కొనసాగిస్తూ ఎంఐఎం పార్టీకి భయపడి తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా జరపడం లేదని" ఎమ్మెల్యే పాయల్ శంకర్ ఆరోపించారు. తెలంగాణ విమోచన కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరుల త్యాగాలను భవిష్యత్ తరాలకు తెలియజేయడం ప్రతి ఒక్కరి బాధ్యత" అని ఆయన అన్నారు.తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత తెలంగాణ విమోచన దినోత్సవాన్ని మరింత ఘనంగా, అధికారికంగా, రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించి, విమోచన పోరాటంలో పాల్గొన్న వీరుల త్యాగాలను ప్రజలకు, ముఖ్యంగా యువతకు పరిచయం చేస్తామని ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. కార్యక్రమంలో నాయకులు జిల్లా అధ్యక్షులు బ్రహ్మానంద్. రాకేష్ . జోగు రవి, వేదావ్యాస్. ఆకుల ప్రవీణ్ . సెకవత్ .హనుమాన్లు సాయి శ్రీకాంత్. సుమన్ .పాల్గొన్నారు.

తిమ్మాపూర్‌లో ఘనంగా 'ఆశీర్వాద దీపం' కార్యక్రమం

తిమ్మాపూర్ వెలుతురు సెప్టెంబర్ 17:

ప్రధాని మోదీ దీర్ఘకాలిక ప్రజా సేవను కాంక్షిస్తూ మహిళలు నిర్వహించిన ఈ 'ఆశీర్వాద దీపం' వేడుక కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.తిమ్మాపూర్ లో జరిగిన రైతుల ముఖాముఖి కార్యక్రమం సందర్భంగా కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ గారి ప్రసంగంలోని ముఖ్యాంశాలు.. ఇవాళ మన ప్రియతమ ప్రధానమంత్రి శ్రీ నరేంద్రమోదీ గారి పుట్టినరోజు మాత్రమే కాకుండా విశ్వకర్మ జయంతి, తెలంగాణ విమోచన దినం కూడా. 2014 నుంచి నరేంద్రమోదీ గారు ప్రధానమంత్రి అయినప్పటి నుంచి భారతదేశానికి ప్రపంచవ్యాప్తంగా గౌరవం మరింత పెరిగింది. భారతదేశం వికసిత భారత్ గా విరాజిల్లుతోంది. ఇప్పుడు భారతదేశం వైపు వేలెత్తి చూపాలంటే ప్రపంచదేశాలు భయపడే పరిస్థితి ఉంది. మోదీ గారు సరికొత్త భారతదేశాన్ని నిర్మిస్తున్న నయా విశ్వకర్మ లాంటివారు. రజాకార్ల నుంచి కాపాడుకునేందుకు హైదరాబాద్ సంస్థాన ప్రజలు నిర్మించుకున్న బురుజు చూసి ఎంతో సంబరం అనిపించింది. నిజాం రాజు ముందు తలవంచకుండా.. పోరాడామని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి చెప్పారు. ఆ మాటలు నాకు ఎంతో స్ఫూర్తినిచ్చాయి. మోదీ ప్రభుత్వం ఏర్పడకముందు దేశ మహిళలు పేదరికంతో ఇబ్బందులు పడేవారు. కానీ ఇప్పుడు మోదీ ప్రభుత్వం వచ్చాక స్వయం సహాయక సంఘాల ద్వారా లక్షాధికారులుగా మారారు. మోదీ గారు రాకముందు ఎవరికీ బ్యాంకు ఖాతాలు లేవు. గ్యారంటీకి లేకుండా లోన్లు కూడా లేకపోయేవి. ఇప్పుడు

మోదీ గ్యారంటీతో మహిళలు గొప్పగా జీవిస్తున్నారు. ప్రతి ఒక్క అక్కా చెల్లెళ్లు లక్షాధికారులు అవుతారని మోదీ గ్యారంటీ ఇస్తున్నాను. మోదీ గారు ప్రధానమంత్రి ఆవాస్ యోజన ద్వారా ప్రతి ఒక్క పేదవారికి పక్కా ఇళ్లు కట్టిస్తున్నాం. గతంలోని ప్రభుత్వాలు పంట బీమా కూడా సరిగ్గా చెల్లించకపోయేవి. దేశానికి, ప్రజలకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ గారు 25 ఏళ్లుగా తన జీవితాన్ని అంకితం చేస్తూ వచ్చారు. మోదీ గారు మరింత ఆరోగ్యంగా ఉండాలని కోరుకుంటున్నాను. తెలంగాణ ప్రజల తరపున, దేశ ప్రజల తరపున మోదీ గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్నాను.

నేడే హైదరాబాద్‌లో దక్షిణ రాష్ట్రాల వ్యవసాయ మంత్రుల సదస్సు

హైదరాబాద్, వెలుతురు సెప్టెంబర్ 17:

ఉదయం 9.30 గంటలకు ప్రారంభోత్సవ సమావేశంతో కార్యక్రమం మొదలవును. 10.40 గంటలకు ప్రారంభమయ్యే సమీక్షా సమావేశంలో డిజిటల్ అగ్రికల్చర్ మిషన్ (DAM), రైతు రిజిస్ట్రీ, ఎరువుల యాప్ (FFS) పురోగతిని కేంద్ర అదనపు కార్యదర్శి డాక్టర్ ప్రమోద్ కుమార్ మెహెర్దా సమీక్షించనున్నారు. అనంతరం రైతు కేంద్రీకృత విస్తరణ వ్యవస్థ అయిన రైతు నేస్తం కార్యక్రమంపై తెలంగాణ ప్రభుత్వం ప్రజంటేషన్ ఇవ్వనుండగా, వాతావరణ మార్పులను ఎదుర్కొనే విధానంపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వివరణ అందించనుంది.సుగంధ ద్రవ్యాలు, జీడిమామిడి, కోకో, కొబ్బరి, ఉద్యానవన రంగాల పురోగతిపై చర్చతో పాటు, పప్పుధాన్యాల్లో ఆత్మనిర్భరత మిషన్, జాతీయ ప్రకృతి వ్యవసాయ మిషన్ (NMNF), జాతీయ వంటనూనెల మిషన్ - ఆయిల్ పామ్ (NMEO-OP) పురోగతిపై సమీక్ష జరుగనుంది. నకిలీ పురుగుమందులు, ఎరువుల నియంత్రణ, ఎరువుల బ్లాక్ మార్కెట్ కు తరలిపోకుండా అరికట్టడం వంటి అంశాలపై కూడా విస్తృత చర్చ చేపడతారు. ఉత్తమ విధానాల ప్రదర్శనలో భాగంగా పప్పుధాన్యాల ఉత్పత్తి విధానాలపై కర్ణాటక, వ్యవసాయ ఉత్పత్తుల సేకరణ-మార్కెటింగ్‌పై కేరళ, ఆధునిక ఖచ్చిత వ్యవసాయం-హైటెక్ వ్యవసాయంపై తమిళనాడు రాష్ట్రాలు తమ అనుభవాలను వివరించనున్నాయి.మధ్యాహ్నం 2.15 గంటల నుండి ముగింపు సమావేశం జరుగనుంది. ఇందులో , ఐసీఏఆర్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ మంగీ లాల్ జాట్, కేంద్ర వ్యవసాయ శాఖ కార్యదర్శి శ్రీ అతిష్ చంద్ర చర్చల సారాంశాన్ని వెల్లడించనున్నారు. అనంతరం ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, కేరళ, తమిళనాడు, తెలంగాణ, పుదుచ్చేరి రాష్ట్రాల వ్యవసాయ, ఉద్యాన శాఖ మంత్రులు ప్రసంగించనున్నారు. కేంద్ర వ్యవసాయ శాఖ సహాయ మంత్రులు శ్రీ రామ్‌నాథ్ ఠాకూర్, శ్రీ భగీరథ్ చౌదరి కూడా సభను ఉద్దేశించి మాట్లాడనున్నారు.కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ మంత్రి శ్రీ శివరాజ్ సింగ్ చౌహాన్ ముగింపు ప్రసంగంతో సదస్సు ముగియనుంది. అనంతరం సంయుక్త కార్యదర్శి శ్రీ సంజయ్ కుమార్ అగర్వాల్ కృతజ్ఞతలు తెలుపనున్నారు. కార్యక్రమం అనంతరం కేంద్ర మంత్రి శ్రీ శివరాజ్ సింగ్ చౌహాన్ మీడియా సమావేశంలో పాల్గొననున్నారు.

ఈ సదస్సులో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి మన రాష్ట్ర ప్రభుత్వం గత రెండేళ్లలో చేపట్టిన రైతు సంక్షేమ కార్యక్రమాలతో పాటు రాష్ట్ర రైతులకు అవసరమైన వివిధ అంశాలను ప్రస్తావించనున్నారు రాష్ట్ర మంత్రివర్యులు ఆదేశాలతో రాష్ట్ర వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులు సదస్సుకు సంబంధించిన ఏర్పాట్లన్నీటినింటిని దగ్గర వుండి పర్యవేక్షిస్తున్నారు.

పేదల ఇళ్ల స్థలాలపై ప్రత్యేక దృష్టి: మంత్రి పొంగులేటి

వెలుతురు హైదరాబాద్, కూసుమంచి, సెప్టెంబర్ 17:

పాలేరు నియోజకవర్గంలోని కూసుమంచి మండల కేంద్రంలో గురువారం నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పేదల సొంతింటి కలను సాకారం చేయడమే ప్రజా ప్రభుత్వం లక్ష్యమని తెలిపారు.ఇళ్ల స్థలాలు కావాలని అనేక మంది పేదలు ప్రభుత్వాన్ని కోరుతున్నారని మంత్రి పేర్కొన్నారు. గతంలో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి హయాంలో పేదలకు ఇళ్ల స్థలాలు అందించాలనే ఉద్దేశంతో కొన్ని గ్రామాల్లో భూములను సేకరించిన విషయాన్ని గుర్తు చేశారు.అయితే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పేదల ఇళ్ల స్థలాల కోసం సేకరించిన భూములు అన్యాక్రాంతమై, కొందరి ఆధీనంలోకి వెళ్లాయని మంత్రి ఆరోపించారు. ప్రభుత్వానికి చెందిన ఆ భూములను గుర్తించి, అన్యాక్రాంతం నుంచి విడిపించి, అర్హులైన పేదలకు అందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందని తెలిపారు.ఈ మేరకు ఆయా భూములను గుర్తించి, వివరాలను పరిశీలించి, అర్హులైన పేదలకు కేటాయించేలా ఇప్పటికే జిల్లా కలెక్టర్లకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు మంత్రి వెల్లడించారు."పేదలకు ఇళ్ల స్థలం ఇవ్వడం కేవలం ప్రభుత్వ పథకం కాదు.. ప్రతి పేద కుటుంబానికి ఆత్మగౌరవంతో జీవించే హక్కును కల్పించే బాధ్యత. గతంలో పేదల కోసం సేకరించిన భూములు ఎవరి ఆధీనంలో ఉన్నా వాటిని గుర్తించి, అర్హులైన పేదలకు అందిస్తాం" అని మంత్రి స్పష్టం చేశారు.ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన ప్రతి కుటుంబానికి సొంతింటి కలను సాకారం చేసేందుకు ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి తెలిపారు.

ఘనంగా తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకలు

- **జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన గౌరవ రాష్ట్ర ఐటీయ, పరిశ్రమల శాఖ, శాసనసభ వ్యవహారాల మంత్రి మరియు జిల్లా ఇంచార్జీ మంత్రి దుద్దీళ్ళ శ్రీధర్ బాబు.**

రంగారెడ్డి జిల్లా వెలుతురు సెప్టెంబర్ 17:
రంగారెడ్డి జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం కొంగరకలాన్ లో గురువారం తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకలు అట్టహాసంగా జరిగాయి. ఈ వేడుకలకు జిల్లా యంత్రాంగం విస్తృత స్థాయిలో ఏర్పాట్లు చేసింది. ముఖ్య అతిథిగా రాష్ట్ర ఐటిం, పరిశ్రమల శాఖ, శాసనసభ వ్యవహారాల మంత్రి మరియు జిల్లా ఇంచార్జ్ మంత్రి దుద్దీళ్ళ శ్రీధర్ బాబు గారు విచ్చేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అంతకు ముందు పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించిన మంత్రి దుద్దీళ్ళ శ్రీధర్ బాబు అమరవీరుల స్తూపం వద్ద, తెలంగాణ తల్లి విగ్రహం వద్ద నివాళ్లు అర్పించారు. పుర ప్రముఖులను, అధికార అనధికారులను కలిసి ప్రజాపాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా ప్రగతిని, సెప్టెంబర్ 17 ప్రాముఖ్యతను వివరిస్తూ ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. అనంతరం తెలంగాణ ఉద్యమంలో అశువులుబాసిన శేఖర్ రెడ్డి, సిరిపురం యాదగిరి, కాకి కుమార్, దినేష్ చంద్ర అమరవీరుల కుటుంబ సభ్యులను మంత్రి, శాసన సభ్యులు, కలెక్టర్ సత్కరించారు. ఈ వేడుకల్లో TUFIDC

చైర్మన్ చల్లా నరసింహారెడ్డి, శాసన సభ్యులు మల్రెడ్డి రంగారెడ్డి, వీర్లపల్లి శంకర్, జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి, అదనపు కలెక్టర్లు చంద్రా రెడ్డి, కిరణ్మయి, జిల్లా అటవీశాఖ అధికారి శివ ఆశిష్ సింగ్, శంషాబాద్ డిసిపి బి.రాజేశ్, జిల్లా రెవెన్యూ అధికారి శారద దేవి, కలెక్టరేట్ ఏ.ఓ. సునీల్, ప్రజా ప్రతినిధులు, అన్ని శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది, ప్రజలు, పాల్గొన్నారు.

ప్రజాపాలనతోనే అభివృద్ధి సాధ్యం

- **ప్రజల భాగస్వామ్యంతో పారదర్శక పాలనకు కృషి చేయాలి**
- **తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాల్ రావు**

మంచిర్యాల, వెలుతురు, సెప్టెంబర్ 17:
తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం–2026 సందర్భంగా మంచిర్యాల జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో నిర్వహించిన ప్రజాపాలన దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాల్ రావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్య విలువలను పరిరక్షిస్తూ, పారదర్శకమైన, జవాబుదారీతనంతో కూడిన పాలనను అందించడంతో పాటు ప్రభుత్వ కార్యక్రమాల్లో ప్రజల భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజల సంక్షేమం, ఆకాంక్షలకు అనుగుణంగా పాలన కొనసాగిస్తూ తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ప్రజల అవసరాలను గుర్తించి,కి అందుబాటులో ఉండే విధంగా పరిపాలనను మరింత సమర్థవంతంగా కొనసాగించడమే ప్రజాపాలన లక్ష్య మని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, జిల్లా డీసీపీ అగ్గిడి భాస్కర్, మినిమమ్ వేజెస్ బోర్డు చైర్మన్ జనక్ ప్రసాద్, శాఖలకు చెందిన జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

కోయిల్ సాగర్ ఆయకట్టుకు సాగునీటి విడుదలకు మంత్రి వాకిటి శ్రీహరి ఆదేశాలు

- **రైతుల విజ్ఞప్తి కి మంత్రి తక్షణ స్పందన**

నారాయణపేట వెలుతురు సెప్టెంబర్ 17:
కోయిల్ సాగర్ రిజర్వాయర్ కింద ఉన్న సుమారు 10 వేల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు విడుదల చేయాలని రైతులు మంత్రి వాకిటి శ్రీహరిని కోరారు. రైతుల విజ్ఞప్తిపై మంత్రి వెంటనే స్పందించి సంబంధిత అధికారులను పిలిపించి సాగునీటి విడుదలకు అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు.ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు ఏర్పడి పంటలు నష్టపోయే పరిస్థితి రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని మంత్రి అధికారులకు సూచించారు. ఎల్‌నినో ప్రభావం పై రైతులకు అవగాహన కల్పించాలన్నారు. ప్రస్తుతం రైతులు పంటలు సాగు చేసుకునేందుకు అవసరమైన నీటిని అందుబాటులో ఉంచేలా సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. రైతుల సమస్యలను తక్షణమే పరిష్కరించి సాగుకు ఇబ్బందులు లేకుండా చూడాలని మంత్రి

స్పష్టం చేశారు.

ఓటర్ల నోటీసుల పరిష్కారం మరింత సులభతరం

హైదరాబాద్, వెలుతురు సెప్టెంబర్ 17 :
సర్ ప్రక్రియలో భాగంగా ఓటర్లకు అందించిన నోటీసుల పరిష్కార ప్రక్రియను రాష్ట్ర ఎన్నికల సంఘం మరింత సులభతరం చేసింది. ఇప్పటి వరకు ఓటర్ల కు అందించిన నోటీసులను పరిష్కరించేందుకు సంబంధిత ఓటర్ కుటుంబ సభ్యులలో ఎవరైనా ఒకరు(adult family member) ఇఆర్ఓ/ఎఇఆర్ఓల ఎదుట వ్యక్తిగతంగా హాజరై తమ కుటుంబ సభ్యులకు సంబంధించిన అవసరమైన పత్రాలు, అవసరమై సమాచారాన్నిఅందించేందుకు రాష్ట్ర ఎన్నికల సంఘం అవకాశం కల్పించిందని సిఇఒ సుదర్శన్ రెడ్డి ఐ ఎ ఎస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఓటర్ కు సంబంధించిన పత్రాలను స్వీకరించి జారీ చేసిన నోటీసుల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. ఇప్పటికే జిల్లా ఎన్నికల అధికారులకు దీనికి సంబంధించిన సమాచారాన్ని అందించామని, దానికి అనుగుణంగా ఓటర్లకు ఇచ్చిని నోటీసులను పరిశీలించి వాటి పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. అదేవిధంగా ఫారం–6కు సంబంధించిన దరఖాస్తుల పరిశీలన, డిక్లరేషన్ ఫారం స్వీకరణ, క్లెయిమ్ ల పరిష్కార ప్రక్రియలో భాగంగా అర్హత తేదీ 1.10.2026 పరిగణిస్తూ ఇప్పటి వరకు పెండింగ్ లో ఉన్న ఫారం–6 దరఖాస్తులకు, అలాగే భవిష్యత్ లో అందే ఫారం–6 దరఖాస్తులకు సంబంధించి నిర్దేశిత డిక్లరేషన్ ఫారాన్ని తప్పనిసరిగా స్వీకరించాలని సిఇఒ ఆదేశించారు. ఓటరు జాబితా సవరణ ప్రక్రియ భారత ఎన్నికల సంఘం నిబంధనాలకు అనుగుణంగా జరిగేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను సిఇఒ సుదర్శన్ రెడ్డి ఆదేశించారు.

2004 వరకు కేసీఆర్ కు ఒక్క ఎకరా భూమి కూడా లేదు- సంచలన విషయాలు బయటపెట్టి మంత్రి ఇందిరమ్మ ఇండ్ల శీనన్న

- **స్వయంగా ఎన్నికల అఫిడవిట్ లో స్పష్టం చేసిన కేసీఆర్**

హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 17:
సున్నా ఎకరాల నుండి వేల కోట్ల విలువైన ఆస్తులకు ఎదిగిన భూ బకాసురుడు కేసీఆర్ – X లో మంత్రి ఇందిరమ్మ ఇండ్ల శీనన్న

అఫిడవిట్ తో అడ్డంగా దొరికిన కల్వకుంట్ల ముఠా!

తనకు ఒక్క ఎకరం కూడా భూమి లేదని 2004 కరీంనగర్ లోక్ సభ ఎన్నికల అఫిడవిట్‌లో తెలిపిన కేసీఆర్ గారికి, ఇప్పుడు వేల కోట్ల విలువైన భూములు ఎలా వచ్చాయి..?తెలంగాణ ఉద్యమ సమయంలో, ఆ తరువాత అధికారంలో ఉన్న పదేండ్లలో కేసీఆర్ గారికి భూములు భారీగా పెరిగిన విషయం, స్వయంగా కేసీఆర్ గారు సమర్పించిన ఎన్నికల అఫిడవిట్‌ల ద్వారా స్పష్టమవుతుంది.బీఆర్ఎస్ పదేండ్లు అధికారంలో ఉన్నప్పుడు, తెలంగాణ ఉద్యమకారులకు అప్పులే మిగిలాయి, కానీ కేసీఆర్ కుటుంబానికి లక్షల కోట్ల విలువైన ఆస్తులు వచ్చాయి.. ఎలా..? ప్రభుత్వ, పేదల, దళితుల అసైన్డ్ భూములను దోచుకోవడం ద్వారానే కదా..!ఉద్యమకారుల త్యాగాల పునాదుల

మీద లక్షల కోట్ల ఆస్తులను అక్రమంగా సంపాదించుకున్న కల్వకుంట్ల కుటుంబం..పుట్టుకతోనే కేసీఆర్కి వందల ఎకరాలు ఉన్నాయని బొంకుతున్న కేటీఆర్, ఎన్నికల అఫిడవిట్ లో తప్పులు రాసి మోసం చేసారా? లేక, ప్రజలకు అబద్దాలు చెప్తున్నారా...?

బీసీ సంఘం గణేష్ పూజా కార్యక్రమంలో పాల్గొన్న ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్

ఆదిలాబాద్ వెలుతురు సెప్టెంబర్ 17:
ఆదిలాబాద్ పట్టణంలో బీసీ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక చవితి పూజా కార్యక్రమంలో ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ గారు పాల్గొన్నారు.వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే గారు స్వయంగా హారతి ఇచ్చి, పూజా కార్యక్రమంలో కూర్చుని పాల్గొన్నారు. అనంతరం భక్తులకు, బీసీ సంఘం సభ్యులకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గణేష్ ఉత్సవాలు ఐక్యతను, భక్తి భావాన్ని పెంపొందిస్తాయని, ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆ గణనాథుని కోరుకుంటున్నానని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు, చిక్కాల దత్తు . కలల శ్రీనివాస్ స్థానిక నాయకులు, కార్యకర్తలు, భక్తులు పెద్ద

సంఖ్యలో పాల్గొన్నారు.

భారత ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ గారి జన్మదినాన్ని పురస్కరించుకొని ప్రజలంతా ఆశీర్వాద దీపాలు వెలిగించారు

ఆదిలాబాద్ వెలుతురు సెప్టెంబర్ 17:
ఈ సందర్భంగా ఆదిలాబాద్ ఎమ్మెల్యే శ్రీ పాయల్ శంకర్ గారు స్థానిక రిమ్స్‌లో విద్యార్థులతో కలిసి ఆశీర్వాద దీపం వెలిగించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయల్ శంకర్ గారు మాట్లాడుతూ..“ భారత ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ నేడు ప్రపంచ నాయకుడిగా భారతదేశానికి గర్వకారణంగా నిలుస్తున్నారు. 25 ఏళ్ల ప్రజా సేవలో దేశాన్ని ప్రగతి పథంలో ముందుకు నడిపిస్తున్న ప్రధాని నరేంద్ర మోదీ ఆయురారోగ్యాలతో, సంపూ

ర్ణ ఆరోగ్యంతో మరెన్నో సంవత్సరాలు దేశానికి సేవలందించాలని కోరుకుంటున్నాను.”

హైదరాబాద్ విమోచన దినోత్సవంలో పాలుపంచుకున్న ఉప రాష్ట్రపతి సి.పి.రాధాకృష్ణన్

హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 17:
తెలంగాణలోని సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో ఇవాళ నిర్వహించిన 79వ హైదరాబాద్ విమోచన దినోత్సవంలో ఉపరాష్ట్రపతి శ్రీ సి.పి.రాధాకృష్ణన్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ప్రసంగిస్తూ– స్వతంత్ర భారత చరిత్రలో ఒక కీలక ఘట్టానికి హైదరాబాద్ విమోచనం ముగింపు పలికిందని ఉపరాష్ట్రపతి గుర్తు చేశారు. ఈ మేరకు 1948 సెప్టెంబరు నాటి పరిణామాలు, ‘ఆపరేషన్ పోలో’ అనంతరం ఈ సంస్థానం భారత రాష్ట్రాల సమాఖ్యలో విలీనం కావడాన్ని ప్రస్తావించారు. ఈ నేపథ్యంలో నేటి వేడుక ఒక చారిత్రక తేదీ సంస్మరణకు మాత్రమే పరిమితం కాబోదన్నారు. ఇది భారత ప్రగతి ప్రస్థానాన్ని, దేశ సమైక్యతను సమున్నతంగా నిలిపే విలువలను గుర్తుచేసే సందర్భమని ఆయన అభివర్ణించారు.విభిన్న రాజకీయ పరిస్థితుల నడుమ ఎన్నో సంఘర్షణలకు గురైన ప్రజలను ఏకతాటిపైకి తేవడంలో ఒక నవ స్వతంత్ర దేశం ఎదుర్కొన్న అసంఖ్యాక సవాళ్లను హైదరాబాద్ చరిత్ర ప్రతిబింబిస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ పరిణామాన్ని రాజనీతిజ్ఞత, ధైర్యం, త్యాగాల గాథగా పేర్కొంటూ– ప్రతి పౌరుడికీ సమాన స్థాయినిచ్చే రాజ్యాంగబద్ధ ప్రజాస్వామ్య సౌధం నిర్మించే దిశగా నిరంతర, బృహత్తర ప్రక్రియ కొనసాగిందని గుర్తుచేశారు.జాతీయ సమగ్రత దిశగా సర్దార్ వల్లభాయ్ పటేల్ అవిరళ కృషిని ప్రస్తావిస్తూ– విభజన విషాదం నుంచి దేశం కోలుకుంటున్న వేళ భారత తొలి హోంశాఖ మంత్రిగా ఆయన అసాధారణ కర్తవ్య నిర్వహణ సదా స్మరణీయమన్నారు. వందలాది సంస్థానాలను ఒకే సమాఖ్యగా రూపొందించడంలో సంస్థానాల శాఖ మంత్రిగానూ తన బాధ్యతను సమర్థంగా నిర్వర్తించారని ఉపరాష్ట్రపతి చెప్పారు. “ఈ సంస్థాన విమోచనం ద్వారా బలమైన, ఏకీకృత సమైక్య భారతానికి శ్రీ సర్దార్ పటేల్ దృఢమైన పునాది వేశారు” శ్రీ సి.పి.రాధాకృష్ణన్ వ్యాఖ్యానించారు. దేశ పురోగమనంలో వివిధ దశలను పోలుస్తూ– “స్వాతంత్ర్య పోరాటంలో గాంధీజీ, నేతాజీ సుభాష్ చంద్రబోస్ కీలక పాత్ర పోషించారు. అటుపైన ఆధునిక భారతంతో సంస్థానాల ఏకీకరణకు శ్రీ సర్దార్ పటేల్ ఎనలేని కృషి చేశారు. తదుపరి తరంలో నేడు ‘వికసిత భారత్–2047’ దిశగా ప్రస్థానానికి ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ

సమర్థ సారథ్యం వహిస్తున్నారు” అని ఉపరాష్ట్రపతి పేర్కొన్నారు.హైదరాబాద్ విమోచన నేపథ్యంలో సాగిన ప్రజా ఉద్యమాన్ని కొనియాడుతూ– ఆనాడు విద్యార్థులు, మేధావులు, రచయితలు, సామాజిక–రాజకీయ కార్యకర్తలు, రైతులు సహా సామాన్య పౌరులు కూడా ఈ పోరాటంలో భాగస్వాములయ్యారని శ్రీ సి.పి.రాధాకృష్ణన్ పేర్కొన్నారు. ఈ క్రమంలో అనేకమంది కఠిన కారాగార వాసం, హింస, అంతులేని వ్యక్తిగత కష్టనష్టాలకు గురయ్యారని గుర్తుచేశారు. ఈ సందర్భంగా రామ్‌జీ గోండ్, తుర్రేబాజ్ ఖాన్, కొమురం భీమ్ వంటి దేశభక్తులకు నివాళి అర్పించారు. ప్రభుత్వ కార్యాలయాలు లేదా ప్రసిద్ధ రాజనీతిజ్ఞుల ద్వారా మాత్రమే చరిత్రకు రూపం ఏర్పడదన్నారు. అన్యాయాన్ని విధి లిఖితంగా అంగీకరించని సామాన్యుల ధైర్యసాహసాలు కూడా చరిత్రను సృష్టించగలవని స్పష్టం చేశారు.

చీకటిని చీల్చుకుంటూ.....
ధైర్యాన్ని నింపుకుంటూ....
ఉదయం ఒక కిరణం వస్తుంది
జీవితానికి కొత్త బాట చూపుతుంది
కష్టాల రాత్రి ఎంత పొడుగైనా ఆశల దీపం
ఎప్పుడు ఆరదుగా
చిరునవ్వు ఒక చిన్న వెలుగు అయితే
మనసులో బాధలన్నీ మాయం కదా
కాలాన్ని అనుగుణంగా మలుచుకున్న నువ్వు
కాయాన్ని ముందుకు నడపలేవా
ఆనందంలోనూ దుఃఖంలోనూ నువ్వే
ఉన్నప్పుడు నీ జీవితానికి నువ్వేగా
న్యాయమూర్తివి
రచన. నిట్టల. సీతారామ్ టానేలంక

ప్రధాని మోదీ గారి జన్మదినం సందర్భంగా ఆశీర్వాద దీపం వెలిగించిన మేయర్ కొలగాని శ్రీనివాస్

కరీంనగర్ వెలుతురు సెప్టెంబర్ 17:
భారత ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారి జన్మదినాన్ని పురస్కరించుకొని కరీంనగర్ నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ గారు గురువారం తన నివాస ఆవరణలో ఆశీర్వాద దీపం వెలిగించారు. ఈ సందర్భంగా ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ గారు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాల తో, సుఖసంతోషాలతో జీవిస్తూ దేశానికి మరింత సేవ చేయాలని మేయర్ ఆకాం క్షించారు. భగవంతుని ఆశీస్సులు ప్రధాని మోదీ గారిపై ఎల్లప్పుడూ ఉండాలని ప్రార్థించారు.దేశ అభివృద్ధి, ప్రజా సంక్షేమం, సుపరిపాలన లక్ష్యంగా ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ నాయకత్వంలో భారత్ అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోం దని మేయర్ కొలగాని శ్రీనివాస్ పేర్కొ న్నారు.వికసిత్ భారత్ నిర్మాణం కోసం నిరంతరం కృషి చేస్తున్న ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ గారికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ప్రధాని మోదీ సేవలు, నాయకత్వం దేశ ప్రజలకు స్ఫూర్తిదాయకమని మేయర్ పేర్కొన్నారు.

నరేంద్ర మోదీ ఎందుకు అజేయుడు

రచన: శ్రీ హస్ముఖ్ అధియా

వరుసగా 25 ఏళ్లుగా మోదీ జీ అనేక రంగాల్లో విజయాలు సాధించారు. స్థిరమైన, బలమైన ఆర్థిక పురోగతిని సాధించడం నుంచి కేంద్రంలో మూడుసార్లు, అనేక రాష్ట్రాల ఎన్నికల్లో గెలుపు సాధించడం వరకు ఈ విజయాల పరంపర కొనసాగింది. ఈ విజయాల వెనుక మోదీ జీ వ్యక్తిత్వంతో పాటు ఆయనలోని నిర్వహణ, మానవీయ, ఆధ్యాత్మిక లక్షణాలు ఉన్నాయి. 2001లో ఆయన తొలిసారి గుజరాత్ ముఖ్యమంత్రి అయినప్పటి నుంచి రాష్ట్ర స్థాయిలో, ఆ తర్వాత కేంద్ర స్థాయిలో ఆయనతో కలిసి పనిచేసే అవకాశం నాకు లభించింది. ముఖ్యమంత్రి కార్యాలయంలో ఏడాది పాటు అదనపు ప్రధాన కార్యదర్శిగా, ఆ తర్వాత రెండేళ్లు ప్రధాన కార్యదర్శిగా కూడా ఆయనతో కలిసి పనిచేశాను. దీనివల్ల ఆయనలోని ఎన్నో గొప్ప లక్షణాలను దగ్గరగా గమనించే అవకాశం నాకు లభించింది. ముందుగా ఆయన నిర్వహణ నైపుణ్యాల గురించి మాట్లాడుకుందాం. మొదటిది, దేశ భవిష్యత్తు గురించి ఆయన ఎప్పుడూ సుదీర్ఘ దృక్పథంతో ఆలోచిస్తారు. దీర్ఘకాలిక లక్ష్యాలను ముందుగానే ఊహించి, వాటికి అనుగుణంగా ప్రణాళిక రూపొందించే సామర్థ్యమే ఆయనను ప్రత్యేకంగా నిలబెడుతుంది. రెండోది, ఆయన ప్రతి ఒక్కరినీ గమనిస్తారు, వారి మాటలు వింటారు, వారి నుంచి నేర్చుకుంటారు. కేంద్ర బడ్జెట్ రూపకల్పన సమావేశాల్లో ఆర్థిక మంత్రిత్వ శాఖలోని ప్రతి విభాగం సమర్పించే ప్రజెంటేషన్లను ఆయన గంటల తరబడి ఎంతో శ్రద్ధగా వినడం నాకు గుర్తుంది. సమావేశంలో ఉన్నవారితో సుదీర్ఘంగా చర్చించిన తర్వాతే ఆయన తన తుది అభిప్రాయాన్ని వెల్లడించేవారు. మూడోది... ఆయుష్, గిరిజనాభివృద్ధి, క్రీడలు సహా ప్రతి మంత్రిత్వ శాఖ పని తీరును ఆయన నిరంతరం సమీక్షించేవారు. ఈ సమావేశాల్లో ఆయా శాఖలకు కొత్త, మెరుగైన దార్శనికతను చూపుతూ ప్రోత్సాహం అందించేవారు. నాలుగోది... ఉన్నత స్థాయి యాజమాన్యం ఏటా ప్రత్యేకంగా సమావేశమయ్యే అత్యుత్తమ కార్పొరేట్ విధానాన్ని ఆయన గుజరాత్‌లో 'చింతన్ శిబిర్' రూపంలో అమలు చేశారు. ఆ తర్వాత కేంద్ర స్థాయిలో 'వార్షిక ప్రధాన కార్యదర్శుల సదస్సు' రూపంలో దీన్ని విస్తరించారు. ఐదోది... ఒక బృందానికి మంచి నిర్వాహకుడిగా ఆయన ఎప్పుడూ అందుబాటులో ఉండడాన్ని నేను గమనించాను. అందరికీ అందుబాటులో ఉండటం వల్ల తన చుట్టూ ఏం జరుగుతోందనే సమాచారాన్ని ఎప్పటికప్పుడు తెలుసుకునేవారు. ఆరోది... 'వైబ్రంట్ గుజరాత్ సమ్మిట్' వంటి కొత్త కార్యక్రమాన్ని తొలిసారి నిర్వహించేటప్పుడు మోదీ జీ దానిపై పూర్తి దృష్టి పెట్టేవారు. ఆ తర్వాత ఆ అనుభవాన్ని సక్రమంగా నమోదు చేసి, వ్యవస్థీకృత ప్రక్రియగా మార్చాలని ఆశించేవారు. చివరిగా... ఒక ఆలోచనను తన బృందానికి లేదా విస్తృత ప్రజానీకానికి అత్యద్భుతంగా వివరించగల ఆయన సామర్థ్యం గురించి మనందరికీ తెలుసు. ఈ అత్యున్నత స్థాయి నిర్వహణ లక్షణాలే ఆయనను 'టీమ్ ఇండియా'కు గొప్ప నాయకుడిగా

నిలబెట్టాయి. మోదీ జీ మానవీయ లక్షణాల విషయానికి వస్తే... పేదలు, వెనుకబడిన వర్గాల పట్ల ఆయనకు నిజమైన సానుభూతి ఉంది. 2003లో గుజరాత్‌లో జరిగిన తొలి చింతన్ శిబిర్ ముగింపు ప్రసంగం నాకు గుర్తుంది. ఆ ప్రసంగంలో వెనుకబడిన ప్రజల కష్టాలను ఆయన ఎంతో భావోద్వేగంతో వివరించారు. ఆ సమయంలో అక్కడున్న చాలామంది ఉన్నతాధికారులు, మంత్రుల కళ్లలో కన్నీళ్లు వచ్చాయి. తన బృందం పట్ల కూడా ఆయన అంతే బలమైన మానవీయ స్పర్శను చూపుతారు. ఏ అధికారి లేదా రాజకీయ కార్యకర్త అనారోగ్యంతో ఉన్నారని తెలిసినా, వారికి లేదా వారి కుటుంబ సభ్యులకు ఫోన్ చేసి ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకునేవారు. వారి జీవితంలోని ప్రత్యేక సందర్భాల్లో శుభాకాంక్షలు చెప్పేవారు. ఎన్నో సంవత్సరాల తర్వాత కలిసినప్పటికీ, తాను గతంలో కలిసిన వ్యక్తుల పేర్లను గుర్తుంచుకునే సామర్థ్యం ఆయనలో ఆశ్చర్యం కలిగించే మరో మానవీయ లక్షణం. దీనికి ప్రజలు ఎంతో ముగ్ధులవుతారు. ఇది ఆయనలో సహజంగా ఉన్న అంతఃప్రజ్ఞ. మోదీ జీ వ్యక్తిత్వంలో అత్యంత ముఖ్యమైన అంశం ఆయన ఆధ్యాత్మిక లక్షణాలు. పని పట్ల ఆయన దృక్పథం, జీవితంలో ఎదురయ్యే మంచి లేదా చెడు ఫలితాలను స్వీకరించే తీరు భగవద్గీతలో నిర్వచించిన కర్మయోగాన్ని ప్రతిబింబిస్తుంది. మొదటిది, తాను చేసే ప్రతి పనిలో నాణ్యతతో కూడిన కఠోర శ్రమ పెడతారు. ఏ విషయాన్నీ తేలికగా తీసుకోరు. ఏ పని చేస్తున్నా ఆ సమయంలో తన పూర్తి దృష్టిని ఆ పనిపైనే కేంద్రీకరిస్తారు. నాణ్యత విషయంలో రాజీపడరు. తన ప్రయత్నాలు అద్భుతమైన ఫలితాలు ఇచ్చినప్పుడు కూడా వినయంగా ఉంటారు. ఆ విజయాలు ఆయనలో నిర్లక్ష్యాన్ని లేదా అహంకారాన్ని కలిగించవు. ఫలితాలు అనుకూలంగా లేనప్పుడు కూడా ప్రశాంతంగా ఉంటారు. ప్రతికూల ఫలితాలు ఆయనలో మరింత ప్రేరణను కలిగిస్తాయి. ప్రతికూల పరిస్థితులను అవకాశాలుగా ఎలా మార్చుకుంటారో అందరికీ తెలుసు. గీతలో పేర్కొన్న ఆధ్యాత్మిక లక్షణాల్లో 'ఆర్జవం' ఒకటి. దీనికి సూటిదనం అని అర్థం. ఆలోచన, మాట, ఆచరణ మధ్య ఏకరూపత ఉండటాన్నే 'ఆర్జవం' అంటారు. ఈ లక్షణాన్ని మనం మోదీ జీలో చూడవచ్చు. సృష్టికర్త అయిన భగవంతుడిపై మోదీ జీకి ప్రగాఢ విశ్వాసం ఉంది. ఎక్కడికి వెళ్లినా అక్కడి ప్రసిద్ధ ప్రార్థనా స్థలాన్ని సందర్శించే అవకాశం వస్తే ఆయన దాన్ని వదులుకోరు. భగవంతుడి శక్తిపై ఉన్న ఈ నమ్మకమే నిరంతరం పని చేసేందుకు ఆయనకు బలాన్ని ఇస్తుందవచ్చు. అదే విశ్వాసం ఆయనకు అన్ని రంగాల్లో విజయాన్ని అందిస్తోంది. వేదాంతం బోధించిన అద్వైత సందేశంపై మోదీ జీకి ఉన్న ఆధ్యాత్మిక విశ్వాసం గురించి చెప్పాలంటే... నేను ఆయన కార్యాలయంలో పనిచేస్తున్న సమయంలో ఒకసారి ఆయన నాతో చెప్పిన ఒక విషయం గుర్తుకొస్తోంది. చిన్న వయసులో ఒకసారి తనకు గాయమైందని ఆయన చెప్పారు. అప్పుడు ఎవరో "చాలా నొప్పిగా ఉందా?" అని అడిగారట. దానికి సహజంగానే "లేదు, నాకు నొప్పి లేదు. నా శరీరానికి మాత్రమే నొప్పిగా ఉంది" అని సమాధానం ఇచ్చానని ఆయన నాతో చెప్పారు. మన నిజమైన స్వరూపం ఆత్మే తప్ప శరీరం-మనస్సుల సమ్మేళనం కాదనే వేదాంత మూల భావనను ఆయన అప్పుడే సహజసిద్ధంగా వ్యక్తం చేశారు.

(రచయిత భారత మాజీ ఆర్థిక, రెవెన్యూ కార్యదర్శి)

పీఎం జ్ఞాపికల ఇ-వేలం 8వ ఎడిషన్ ప్రారంభం 1,498 జ్ఞాపికలతో ఇ-వేలం

- సెప్టెంబర్ 17 నుంచి అధికారిక పోర్టల్‌లో ప్రారంభం
- వేలం ద్వారా వచ్చిన ఆదాయం 'నమామి గంగే' కార్యక్రమానికి

న్యూఢిల్లీ, వెలుతురు, సెప్టెంబర్ 17:

పీఎం జ్ఞాపికల ఇ-వేలం 8వ ఎడిషన్‌ను కేంద్ర సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ గురువారం న్యూఢిల్లీలో ప్రారంభించారు. సాంస్కృతిక శాఖ కార్యదర్శి వివేక్ అగర్వాల్ సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమంలో దేశ పౌరులు, కలెక్టర్లు, సంస్థలు, కళా–సంస్కృతి అభిమానులకు ప్రధానమంత్రికి వివిధ సందర్భాల్లో బహూకరించిన ప్రత్యేక జ్ఞాపికలను సొంతం చేసుకునే అవకాశం కల్పిస్తున్నట్లు మంత్రి తెలిపారు. 8వ ఎడిషన్ ఇ–వేలం సెప్టెంబర్ 17, 2026 నుంచి అధికారిక పోర్టల్ www.pmmementos.gov.in ద్వారా ప్రారంభమైంది. ఈసారి మొత్తం 1,498 జ్ఞాపికలను వేలానికి ఉంచారు.ఈ సందర్భంగా గజేంద్ర సింగ్ షెకావత్ మాట్లాడుతూ, వేలానికి ఉంచిన జ్ఞాపికలు భారతదేశ గొప్ప, వైవిధ్యభరితమైన సాంస్కృతిక వారసత్వానికి ప్రతిబింబంగా నిలుస్తాయని తెలిపారు. దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన కళా సంప్రదాయాలు, హస్తకళలు, సాంస్కృతిక ఆచారాలు, ఆధ్యాత్మిక సంప్రదాయాలు, క్రీడా విజయాలను ప్రతిబింబించే వస్తువులు ఈ సేకరణలో ఉన్నాయని చెప్పారు.పశ్చిమ బెంగాల్, ఉత్తర ప్రదేశ్, గుజరాత్, మహారాష్ట్ర, అస్సాం, బీహార్, ఒడిశా తదితర రాష్ట్రాలకు చెందిన జ్ఞాపికలు ఈ ఎడిషన్‌లో గణనీయంగా ఉన్నాయని మంత్రి వెల్లడించారు. దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి జ్ఞాపికలను సేకరించడం ద్వారా భారతదేశ భౌగోళిక, సాంస్కృతిక వైవిధ్యాన్ని ఈ ఇ–వేలం ప్రతిబింబిస్తోందన్నారు.ఈసారి ప్రత్యేక గుర్తింపు పొందిన 50 కీలక జ్ఞాపికలు కూడా వేలంలో ఉన్నాయి. వాటిలో కర్ణాటకకు చెందిన శ్రీరాముడి వెండి జ్ఞాపిక కనీస ధర రూ.13.50 లక్షలు, కాకతీయ కళాతోరణం వెండి ప్రతిమ రూ.9 లక్షలు, ట్రీ ఆఫ్ లైఫ్ గోండ్ ఆర్ట్ పెయింటింగ్ ఫ్రేమ్ రూ.7.50 లక్షలు, జగన్నాథ పరివార్ రథం రూ.6 లక్షలు, 99.99 శాతం స్వచ్ఛత కలిగిన గోల్డ్ ప్లేటెడ్ రాధాకృష్ణ ఆర్ట్ వర్క్ రూ.5.40 లక్షల కనీస ధరతో ఉన్నాయి.గత ఎడిషన్ల మాదిరిగానే ఈసారి కూడా పౌరులు, కలెక్టర్లు, సంస్థలు తదితరుల నుంచి ఇ–వేలానికి విస్తృత భాగస్వామ్యం లభిస్తుందని శ్రీ షెకావత్ తెలిపారు. పీఎం జ్ఞాపికలను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడంతో పాటు, దేశంలోని విభిన్న కళా, సాంస్కృతిక సంప్రదాయాలను పరిచయం చేసే వేదికగా ఈ కార్యక్రమం నిలుస్తుందని పేర్కొన్నారు.

'నమామి గంగే'కు వేలం ఆదాయం

పీఎం జ్ఞాపికల ఇ–వేలం ద్వారా వచ్చే ఆదాయాన్ని 'నమామి గంగే' కార్యక్రమానికి కేటాయించనున్నట్లు మంత్రి తెలిపారు. భారతదేశ సాంస్కృతిక వారసత్వ పరిరక్షణతో పాటు గంగా నది పునరుజ్జీవనం, పరిరక్షణకు చేపట్టిన జాతీయ కార్యక్రమానికి ఈ వేలం ద్వారా ప్రజల భాగస్వామ్యం మరింత బలపడుతుందని ఆయన పేర్కొన్నారు.

ప్రదర్శనకు ప్రత్యేక అవకాశం

ఇ–వేలంలో పాల్గొనే ముందు జ్ఞాపికలను ప్రత్యక్షంగా వీక్షించేందుకు ప్రత్యేక ప్రదర్శనను ఏర్పాటు చేశారు. ఈ ప్రదర్శన ద్వారా సందర్శకులు భారతదేశ సంప్రదాయ హస్తకళలు, కళాత్మక పద్ధతులు, వివిధ సాంస్కృతిక సంప్రదాయాలను దగ్గరగా తెలుసుకునే అవకాశం కల్పించారు.

ఈ కార్యక్రమానికి సంబంధించిన జ్ఞాపికల డాక్యుమెంటేషన్, ప్రదర్శన, నిర్వహణ బాధ్యతలను సాంస్కృతిక మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని న్యూఢిల్లీలోని నేషనల్ గ్యాలరీ ఆఫ్ మోడరన్ ఆర్ట్ (ఎన్‌జీఎంఏ) నిర్వహిస్తోంది. సాంకేతిక, పోర్టల్ సహాయాన్ని ఎన్ఐసీ, మూల్యాంకనం–

విలువ నిర్ణయంలో సంబంధిత అధికారులు, చెల్లింపుల కోసం ఎస్‌బీఐ, కొనుగోలు చేసిన వస్తువుల ప్యాకింగ్–డెలివరీ కోసం నిర్దేశిత ఫైన్ ఆర్ట్ హ్యాండ్లింగ్ ఏజెన్సీ సహకరిస్తున్నాయి.పౌరులు, కలెక్టర్లు, సంస్థలు, కార్పొరేట్ సంస్థలు, కళాభిమానులు సహా ప్రజలందరూ జ్ఞాపికల సేకరణను పరిశీలించి, ప్రత్యేక ప్రదర్శనను సందర్శించి, పీఎం జ్ఞాపికల ఇ–వేలం 8వ ఎడిషన్‌లో పాల్గొనాలని సాంస్కృతిక మంత్రిత్వ శాఖ ఆహ్వానించింది.పీఎం జ్ఞాపికల ఇ–వేలం భారతదేశ వారసత్వం, కళ, హస్తకళలు, సాంస్కృతిక వైవిధ్యాన్ని ప్రజల భాగస్వామ్యంతో ప్రదర్శించే కార్యక్రమంగా కొనసాగుతోందని మంత్రిత్వ శాఖ పేర్కొంది. వేలం ద్వారా సమకూరే ఆదాయం 'నమామి గంగే' కార్యక్రమానికి అందించడం ద్వారా సాంస్కృతిక వారసత్వం, పర్యావరణ పరిరక్షణ అనే రెండు జాతీయ లక్ష్యాలను అనుసంధానించే కార్యక్రమంగా ఇది నిలుస్తోంది.

కేసీఆర్ చిత్రపటానికి పొన్నగుట్ట తండావాసుల పాలాభిషేకం

- తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చిన ఘనత కేసీఆర్.

శంకర్ పల్లి, వెలుతురు సెప్టెంబర్ 17 :
గిరిజనుల సంక్షేమం కోసం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన సేవలకు గుర్తింపుగా శంకర్ పల్లి మండలం పొన్నగుట్ట తండా లో బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ శ్రేణులు, తండావాసులు ఘనంగా పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ నాయకులు పాల్గొని, తండావాసులు తో కలిసి కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ అధ్యక్షులు గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. గిరిజనుల చిరకాల వాంఛ అయిన రిజర్వేషన్లను 6 శాతం నుంచి 10 శాతానికి పెంచిన ఘనత కేసీఆర్ కే దక్కుతుందన్నారు. 2022 సెప్టెంబర్ 17న కేసీఆర్ ప్రభుత్వం తీసుకున్న ఈ చారిత్రాత్మక నిర్ణయం గిరిజన సామాజిక వర్గంలో ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసిందని కొనియాడారు. తండాల రూపురేఖలు మార్చిన నాయకుడు, కేసీఆర్‌ను గిరిజన బాంధవుడిగా అభివర్ణించారు.స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి నిర్లక్ష్యానికి గురైన తండాలను ప్రత్యేక గ్రామ పంచాయతీలుగా మార్చి గిరిజనులకు విద్యనందించడంతో పాటు విద్యా, ఉద్యోగ అవకాశాల్లో పెద్దపీట వేశారని తెలిపారు. పోడు భూముల

సమస్యల పరిష్కారం, గిరిజనుల సంక్షేమం కోసం అనేక అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేశారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రాజు నాయక్, మాజీ ఎంపిటిసి సురేందర్ రెడ్డి, మండల సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షుడు ఏనుగు నర్సింహా రెడ్డి, సర్పంచులు నివేదిత ఇంద్రసేనారెడ్డి, మాజీ కౌన్సిలర్ శ్రీనాథ్ గౌడ్, మాజీ సర్పంచులు సంతోషా శంకర్ నాయక్ , నరసింహారెడ్డి, సతీష్, సత్యనారాయణ రెడ్డి, దొంతనపల్లి రాజు, అశోక్, మొకిలా గ్రామ అధ్యక్షుడు గోపాల్ చారి, సీనియర్ కమల్ నాయక్ , రాములు నాయక్, మహారాజపేట్ గ్రామ అధ్యక్షుడు అంజిరెడ్డి, నాయకులు గండి చర్ల రామచంద్రారెడ్డి, విట్టల్ నాయక్, అల్లాడ పెంట రెడ్డి, వెంకటేష్, వార్డు నెంబర్ అశోక్, కొండకల్ రాఘవేందర్, పొన్నగుట్ట గ్రామస్తులు గిరిజన నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

మత్తుకు దూరంగా.. మానసిక ఆరోగ్యానికి దగ్గరగా

- శంకర్‌పల్లి పీహెచ్‌సీలో నర్సింగ్ విద్యార్థినుల అవగాహన కార్యక్రమం
- నాటికల ద్వారా ప్రజల్లో చైతన్యం

శంకర్‌పల్లి, వెలుతురు సెప్టెంబర్ 17 :
సమాజంలో మానసిక ఆరోగ్యం పట్ల అవగాహన పెంచుకోవాలని, మత్తు పదార్థాల దుష్ప్రభావాల బారిన పడకుండా జాగ్రత్త వహించాలని శంకర్‌పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డా. రేవతి పిలుపునిచ్చారు. గురువారం శంకర్‌పల్లి పీహెచ్‌సీలో ఉస్మానియా నర్సింగ్ కళాశాల మరియు సంగారెడ్డి నర్సింగ్ కళాశాల విద్యార్థినులు తమ పాఠ్యప్రణాళికలో భాగంగా మానసిక ఆరోగ్యం, వ్యసనాలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థినులు ప్రదర్శించిన సామాజిక నాటిక ప్రజలను ఎంతగానో ఆకట్టుకుంది. మత్తు పదార్థాల అలవాటు వల్ల కుటుంబాలు ఎలా చిన్నాభిన్నం అవుతాయి, మానసిక ఒత్తిడి, డిప్రెషన్ (కుంగుబాటు), బైపోలార్ డిజార్డర్ మరియు ఇతర మానసిక వ్యాధుల పట్ల ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో నాటిక రూపంలో కళ్ళకు కట్టినట్లు వివరించారు. మానసిక సమస్యలు ఉన్నప్పుడు సంకోచించకుండా వైద్యులను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో దోబిపేట ఎంఎల్హెచ్‌పీ డా. అనూష,

ప్రభుత్వ నర్సింగ్ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్లు వనజ, ఇందిర, లావణ్యలతో పాటు పీహెచ్‌సీ వైద్య సిబ్బంది, రోగులు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. నర్సింగ్ విద్యార్థినులు సమాజ హితం కోసం చేపట్టిన ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగకరంగా ఉందని పలువురు అభినందించారు.

రామకృష్ణ వీధిలో ఘనంగా గణనాథుడి ప్రత్యేక పూజలు..

- భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహిస్తున్న కమిటీ సభ్యులకు అభినందనలు: ఏసీపీ నరేష్ రెడ్డి

కూకట్ పల్లి, సెప్టెంబర్ 17 వెలుతురు:

వివేకానంద నగర్ డివిజన్‌లోని రామకృష్ణ వీధిలో రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్, గణేష్ యూత్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భారీ గణనాథుడి వద్ద ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కూకట్‌పల్లి ఏసీపీ నరేష్ రెడ్డి, కూకట్‌పల్లి సీఐ డి. స్వామి గౌడ్, ఎస్సై చంద్రశేఖర్, నర్మద తదితరులు హాజరై గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా పోలీసు అధికారులు మాట్లాడుతూ రామకృష్ణ వీధిలో గణేష్ ఉత్సవాలను భక్తి శ్రద్ధలతో, క్రమశిక్షణతో నిర్వహించడం అభినందనీయమన్నారు. గణనాథుడి వద్ద నిర్వహిస్తున్న పూజా కార్యక్రమాల్లో భక్తులు, మహిళలు, చిన్నారులు, కాలనీ వాసులు, కమిటీ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొంటున్నారని తెలిపారు. ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహిస్తున్న నిర్వాహకులకు, కాలనీ వాసులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. అనంతరం కార్యక్రమానికి హాజరైన పోలీసు అధికారులను రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు జే. పురంధర్ రెడ్డి, గణేష్ యూత్ కమిటీ సభ్యులు

శాలువాలతో ఘనంగా సన్మానించి, జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో గణేష్ యూత్ కమిటీ సభ్యులు నందు, అశ్విత్, రిత్విక్, కళ్యాణ్, కమిటీ సభ్యులు వెంకటేశ్వరరావు, లక్ష్మీనారాయణ, సుధాకర్, ప్రసాద్, చంగల్ రెడ్డి, కె.వి. రావు, సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

కూకట్ పల్లి జనసేన కార్యాలయంలో ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు

- జాతీయ జెండాను ఆవిష్కరించిన ముమ్మారెడ్డి ప్రేమకుమార్..

కూకట్ పల్లి సెప్టెంబర్ 17 వెలుతురు:

తెలంగాణ విమోచన దినోత్సవం (ప్రజా పాలనా దినోత్సవం) సందర్భంగా కూకట్‌పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ కార్యాలయంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. కేపీహెచ్‌బీ కాలనీ 5వ ఫేజ్‌లోని జనసేన పార్టీ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమానికి కూకట్‌పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి ముమ్మారెడ్డి ప్రేమకుమార్ ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి సగౌరవంగా వందనం సమర్పించారు. అనంతరం తెలంగాణ విమోచన పోరాటంలో ప్రాణత్యాగం చేసిన అమరవీరుల త్యాగాలను స్మరించుకుని వారికి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ముమ్మారెడ్డి ప్రేమకుమార్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజల స్వేచ్ఛ, సమానత్వం అత్యంత కీలకమైనవని అన్నారు. అమరవీరుల త్యాగాలను స్ఫూర్తిగా

తీసుకుని వారి ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. కూకట్‌పల్లి నియోజకవర్గ అభివృద్ధితో పాటు ప్రజల సంక్షేమానికి జనసేన పార్టీ ఎల్లప్పుడూ కృషి చేస్తుందని ఆయన పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పార్టీ నాయకులు, జనసైనికులు పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు, జనసైనికులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రజాపాలన

శంకర్ పల్లి, వెలుతురు సెప్టెంబర్ 17 :
తెలంగాణ ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని శంకరపల్లి మున్సిపల్ కార్యాలయ ఆవరణలో గురువారం వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ సాత ప్రవీణ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా సాగుతున్న ప్రజా పాలనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, పట్టణ సమగ్ర అభివృద్ధికి ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ శ్వేత పాండు రంగారెడ్డి,

మార్కెట్ కమిటీ చైర్మన్ గోవిందమ్మ గోపాలరెడ్డి, వైస్ చైర్మన్ మోహన్, కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు చంద్రమౌళిలు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్లు ఆనంద్, సంధ్యారాణి అశోక్, ప్రశాంత్, అఖిల యాదిరెడ్డి, గణేష్, సమ్మి, దండు రాజేశ్వర్, అశోక్ లతో పాటు కో–ఆప్షన్ సభ్యులు రజని శ్రీనివాస్, మహమూద్, మోయిన్ పాల్గొన్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పార్శీ బాలకృష్ణ, పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

మంచాల మండలం వివిధ గ్రామాల్లో తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు

మంచాల వెలుతురు సెప్టెంబర్ 17:

మంచాల మండలం పలు గ్రామాల్లో తెలంగాణ విమోచన దినోత్స వం సందర్భంగా మంచాల మండలం కేంద్రంలో వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో చైర్మన్ వెదిరె హన్మంత్ రెడ్డి తెలంగాణ సాయుధ పోరాట అమరవీరులను స్మరించుకుంటూ జాతీయ జెండా ఎగురవేశారు మంచాల గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామసర్పంచ్ ఏర్పుల మానస వినయ్ జాతీయ జెండా ఎగరవేశారు ఆరుట్ల గ్రామపంచాయతీ కార్యాలయంలో మానిపాటి శోభా కుమార్ ఉప సర్పంచ్ నుకంరాజు ముదిరాజ్ జాతీయ జెండా ఎగర వేశారు మంచాల మండలంలోని వివిధ గ్రామాల్లో మంచాల మండలం కేంద్రంలోని వివిధ శాఖల కార్యాలయలలో అధికారులు జాతీ య జెండా ఎగురవేసి తెలంగాణ విమోచన దినోత్సవం ఘనంగా నిర్వహించారు.

భక్తిశ్రద్ధలతో విశ్వకర్మ జయంతి మహోత్సవం

- శంకరపల్లి మండల కేంద్రంలో ఘనంగా పూజా కార్యక్రమాలు
- శివలింగ అభిషేకం, మానస పూజల్లో పాల్గొన్న భక్తులు

శంకర్ పల్లి, వెలుతురు సెప్టెంబర్ 17 :

శంకరపల్లి మండల కేంద్రంలో విశ్వకర్మ జయంతి మహోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం స్థానిక విశ్వకర్మ గాయత్రీ దేవి పంచముఖ శివాలయం మరియు వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో వేడుకలను అత్యంత భక్తిశ్రద్ధలతో, వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల పరిధిలోని విశ్వకర్మ బంధువులు, భజన భక్తులు మరియు మహిళలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఉదయం నుంచే ఆలయంలో ప్రత్యేక పూజలు ప్రారంభమయ్యాయి. అర్చకుల వేదమంత్రాల నడుమ విఘ్నేశ్వరుడి అనుగ్రహం కోసం గణపతి పూజ, అనంతరం పుణ్యాహవాచనం కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. లోకకల్యాణార్థం నవగ్రహ పూజలను భక్తులు భక్తిశ్రద్ధలతో పూర్తి చేశారు. దేవాలయంలోని పరమశివునికి భక్తులు, అర్చకులు అత్యంత నిష్ఠతో శివలింగ అభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు స్వామివారికి

మానస పూజ కార్యక్రమాన్ని భక్తిప్రపత్తులతో జరిపారు. భజన భక్తుల ఆలపించిన కీర్తనలు, శివనామస్మరణతో ఆలయ ప్రాంగణం మారుమో గింది. విశ్వకర్మ భగవానుడి ఆశీస్సులు మండల ప్రజలం దరిపై ఉండాలని భక్తులు ప్రార్థించారు. ఈ వేడుకల్లో విశ్వకర్మ సంఘం నాయకులు, భజన బృంద సభ్యులు మరియు స్థానిక భక్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాద వితరణ చేపట్టారు.

ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా బాలానగర్‌లో జాతీయ జెండా ఆవిష్కరణ

- ప్రజల భాగస్వామ్యంతో పారదర్శక, బాధ్యతాయుత పాలనకు కృషి చేయాలి: బండి రమేష్

కూకట్ పల్లి సెప్టెంబర్ 17 వెలుతురు:
ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని బాలానగర్ డివిజన్‌లోని పీజేఆర్ విగ్రహం వద్ద జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టీపీసీసీ ఉపాధ్యక్షులు, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ బండి రమేష్ ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు.విఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాపాలన దినోత్సవం ప్రజాస్వామ్య విలువలకు, ప్రజల భాగస్వామ్యానికి ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పారదర్శకమైన, బాధ్యతాయుతమైన పాలన అందించడమే ప్రజాపాలన లక్ష్యమని పేర్కొన్నారు. ప్రజల హక్కులు, సంక్షేమం, సామాజిక న్యాయం కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరం కృషి చేస్తోందని బండి రమేష్ అన్నారు. అనంతరం

జాతీయ జెండాకు వందనం చేసి, ప్రజాస్వామ్య విలువలను పరిరక్షిస్తూ ప్రజా సంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ తమ బాధ్యతను నిర్వర్తించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏ–బ్లాక్ అధ్యక్షులు నాగిరెడ్డి, ఏఎంసీ చైర్మన్ పుష్ప రెడ్డి, బాలానగర్ డివిజన్ అధ్యక్షులు శివకుమార్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పుల్ శ్రీకాంత్ పటేల్, రామ్మోహన్ రావు, శివ, ప్రసన్న కుమార్, మధుమోహన్, మహేందర్, ప్రకాష్ ముదిరాజ్, క్రాంతి, ముస్తఫా, మద్దూరు రాము, పాల్గొనరావు, చంద్రరావు, రమణ, సాయి, భారతి, రేణుక తదితరులు పాల్గొన్నారు.

నిజాం నిరంకుశ పాలనకు చరమగీతం.. తెలంగాణకు విముక్తి

- సెప్టెంబర్ 17 చారిత్రక ఘట్టం.. ప్రపంచానికే ఆదర్శం: కుమార్ యాదవ్

కూకట్ పల్లి, సెప్టెంబర్ 17 వెలుతురు:
తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని భూదేవి హిల్స్ కాలనీలో బీజేపీ యువమోర్చా మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కుమార్ యాదవ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ 17 తెలంగాణ చరిత్రలో చిరస్మరణీయమైన రోజు అన్నారు. 1947 ఆగస్టు 15న దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటికీ తెలంగాణ ప్రాంతం నిజాం పాలనలోనే కొనసాగిందని తెలిపారు. నిజాం నిరంకుశ పాలన నుంచి తెలంగాణ ప్రజలకు విముక్తి కల్పించడంలో అప్పటి భారత హోం శాఖ మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు.1948 సెప్టెంబర్ 17న హైదరాబాద్

సంస్థానం భారత యూనియన్‌లో విలీనం కావడంతో తెలంగాణ ప్రజలకు విముక్తి లభించిందని కుమార్ యాదవ్ అన్నారు. ప్రజల స్వేచ్ఛ కోసం జరిగిన పోరాటం, తెలంగాణ చరిత్ర ప్రపంచానికే ఆదర్శంగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భూదేవి హిల్స్ కాలనీ వాసులు, తెలంగాణ అభిమానులు పాల్గొన్నారు.

శంకర్పల్లిలో వినాయక నిమజ్జన ఏర్పాట్ల ముమ్మర పరిశీలన

- స్థలాలను తనిఖీ చేసిన మున్సిపల్ కమిషనర్, ఎస్ హెచ్ఓ
- బారికేడ్లు, లైటింగ్ పనులపై అధికారులకు కీలక ఆదేశాలు

శంకర్పల్లి, వెలుతురు సెప్టెంబర్ 17 :

పురపాలక సంఘం శంకర్పల్లి పరిధిలో వినాయక నవరాత్రి ఉత్సవాల ముగింపు సందర్భంగా గురువారం నిమజ్జన ఏర్పాట్లను అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. శంకర్పల్లి మున్సిపల్ కమిషనర్, స్థానిక పట్టణ స్టేషన్ హౌస్ ఆఫీసర్ రుద్వీర్ కుమార్ మరియు పోలీస్ సిబ్బందితో కలిసి నిమజ్జన స్థలాలను సందర్శించారు.ఈ సందర్భంగా నిమజ్జన ఘాట్ల వద్ద భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మున్సిపల్ శాఖ, పోలీస్ యంత్రాంగం సంయుక్తంగా చేపడుతున్న రక్షణ చర్యలను వారు సమీక్షించారు. ముఖ్యంగా శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా

నిమజ్జన ప్రాంతాల్లో పటిష్టమైన బారికేడ్ల ఏర్పాటు, రాత్రి వేళల్లో భక్తుల సౌకర్యార్థం అంతరాయం లేని విద్యుత్ దీపాల (లైటింగ్) అమరికను నిశితంగా పరిశీలించారు.అనంతరం మున్సిపల్ డి.ఈ. జగదీశ్వరుడు మరియు ఇంజనీరింగ్ విభాగం సిబ్బందితో కమిషనర్ ప్రత్యేకంగా సమావేశమై పలు సూచనలు జారీ చేశారు. నిమజ్జనం ప్రశాంత వాతావరణంలో ముగిసేలా ప్రతీ ఒక్క అధికారి, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని, ఎక్కడా చిన్నపాటి లోపాలు కూడా తలెత్తకుండా నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



నిరుపేద మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

మోత్కూరు, సెప్టెంబర్ 17,వెలుతురు :
మున్సిపల్ కేంద్రంలోని అంగడి బజార్ 8 వ వార్డు లో నిరుపేద యువకుడు ఎడ్ల శేఖర్ ఇటీవల అకస్మాత్తుగా ఫిట్స్ తో చనిపోయారు.విషయం తెలుసుకున్న మున్సిపల్ వైస్ చైర్మన్ పల్లెర్ల వెంకన్న వారి కుటుంబానికి పది వేయిల రూపాయల ఆర్థిక సాహాయం అందించి కుటుంబ సభ్యులకు ధైర్యాన్ని చెప్పాడు.వీరివెంట 11 వ వార్డు కౌన్సిలర్ కారుపోతుల వెంకన్న, బొల్లేపల్లి శ్రావణ్ కుమార్, నరేందర్,రాజు, నరేష్,రమేష్ తదితరులు పాల్గొన్నారు..

గుట్టలో ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు

యాదగిరిగుట్ట, సెప్టెంబర్ 17 వెలుతురు:

విశ్వకర్మ భగవానుడి జయంతి వేడుకలు యాదగిరిగుట్టలో గురువారం విశ్వకర్మ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఉదయం యాదగిరిగుట్ట పట్టణ పరిధిలోని గుండ్లపల్లి గ్రామ దుర్గమ్మ గుడి దగ్గర నుండి పెద్ద ఎత్తున విశ్వకర్మ భగవానుడి రథంతో జెండాతో విశ్వకర్మ సంఘం సభ్యులు నాయకులు ప్రదర్శన నిర్వహించారు ఈ ప్రదర్శన యాదగిరిగుట్ట పట్టణ వీధుల గుండా పెద్ద ఎత్తున కొనసాగింది గుండ్లపల్లి శ్రీరాంనగర్ బస్టాండ్ మున్సిపాలిటీ కార్యాలయం తెలంగాణ చౌరస్తా వైకుంఠ ద్వారం మీదుగా పాత గోశాలలోని విశ్వకర్మ జయంతి వేడుకల కార్య స్థలానికి ప్రదర్శన చేరుకుంది. ఈ సందర్భంగా ఈ ప్రదర్శనకు స్థానికులు భక్తులు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. అనంతరం పాత గోశాలలోని కార్యస్థలంలో విశ్వకర్మ జయంతి సందర్భంగా జెండాను ఆవిష్కరించారు. అనంతరం ప్రత్యేకంగా హోమం, యాగం విశేష పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా యాదగిరిగుట్ట డిఏస్పి శ్రీనివాస్ నాయుడు, సిఐలు రమేష్ , శంకర్ గౌడ్ లు హాజరయ్యారు.వి ఈ సందర్భంగా వారిని నిర్వాహకులు ఘనంగా ఆహ్వానించి సత్కరించారు.బి వారు ప్రత్యేక పూజలలో పాల్గొనగా పూజారులు వారికి స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేసి, ఆశీర్వచనం చేశారు. అనంతరం వడ్లోజు వెంకటేష్, వడ్లోజు మన్మథ చారి ఉత్సవ సమితి నాయకులు వారిని శాలువాలు పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వడ్లోజు మన్మథ చారి వడ్లోజు బ్రదర్స్ తరఫున విశ్వకర్మ జయంతి కార్యక్రమం నిర్వహణ కోసం 10,116 రూపాయలను అందించారు. కార్యక్రమం అనంతరం విశ్వకర్మ సభ్యులకు, భక్తులకు ప్రముఖ వాస్తు శిల్పి, హస్త సాముద్రిక వేత్త టీఏస్ రాజశేఖర్ రఘు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయన తన తండ్రి ప్రముఖ వాస్తు శిల్పి, హస్త సాముద్రిక వేత్త దివంగత టీఏస్ రాజశేఖర్ వారసత్వాన్ని కొనసాగిస్తూ ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని పలువురు టీఏస్ రాజశేఖర్ రఘును అభినందించారు.

ఈ కార్యక్రమంలో విశ్వకర్మ ఉత్సవ కమిటీ నాయకులు శివకోటి వీరస్వామి , వడ్లోజు మన్మథ చారి , వడ్లోజు వెంకటేష్, తంగళ్ళపల్లి సుగుణాకర్ , కందుకూరి నాగభూషణం, శివకోటి భాస్కరాచారి, టిఏస్ రాజశేఖర్ రఘు, కందుకూరి లక్ష్మీనారాయణ , కందుకూరి రాములు, కందుకూరి నరసింహ చారి, వడ్లోజు శ్రీధర్ చారి, పద్మనాభం శివకుమార్ చారి , చెన్నోజు నరహరి చారి, ఎం విశ్వరూప చారి , భగవంతాచారి , అక్కెనపల్లి అశోక్ చారి , జనగాం గోపాల్ చారి, ఎం బ్రహ్మచారి, వలబోజు నవీన్ చారి, చెన్నోజు మహేష్ చారి, చెన్నోజు నరసింహాచారి , చెన్నోజు వీరనారాయణ చారి, రాళ్ల బండి లక్ష్మయ్య చారి, పాములపర్తి సమ్మయ్య చారి పాల్గొన్నారు.

తహసీల్దార్ కార్యాలయంలో ఘనంగా జాతీయ జెండా ఆవిష్కరణ

గుండాల, సెప్టెంబర్ 17 (వెలుతురు):
గుండాల మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం, మండల ప్రజా పరిషత్ కార్యాలయాల్లో ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం జాతీయ జెండాను ఘనంగా ఆవిష్కరించారు. తహసీల్దార్ ఎస్. హరికృష్ణ తహసీల్దార్ కార్యాలయంలో, మండల పరిషత్ ప్రత్యేక అధికారి శ్రీనివాస్ ఎంపీడీవో కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాపాలన దినోత్సవం ప్రాధాన్యతను వివరించారు. ప్రజలకు పారదర్శకమైన, జవాబుదారీ తనంతో కూడిన పాలన అందించడమే ప్రజాపాలన ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ప్రజల భాగస్వామ్యంతో ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా అమలు చేయాలని అన్నారు.కార్యక్రమంలో ఎంపీడీవో చండి రాణి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఇమ్మడి దశరథ గుప్తా, ఏపీఎం వెంకటేశ్వర్లు, ప్రభాకర్ రెడ్డి, పీఆర్ఏ దామోదర్ తదితరులు పాల్గొన్నారు.అదేవిధంగా గుండాల మండలంలోని ఆయా గ్రామాల్లో

గ్రామ సర్పంచులు గ్రామపంచాయతీ కార్యాలయాల వద్ద జాతీయ జెండాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాల్లో పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

గుండాలలో ఘనంగా మోదీ జన్మదిన వేడుకలు

గుండాల, సెప్టెంబర్ 17 (వెలుతురు):
భారత ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకొని గుండాల మండల కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షుడు పింగళి విజయ్ భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి రోగులకు బ్రెడ్ పంపిణీ చేయడంతో పాటు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు తుమ్మల మురళీధర్ రెడ్డి, మండల ఇన్‌చార్జ్ కామటి కృష్ణయ్య, జిల్లా కోశాధికారి, మండల ప్రభారి గుజ్జ సోమనర్సయ్య, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు దయ్యాల కుమారస్వామి తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రజా సేవే లక్ష్యంగా ఇలాంటి సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని తెలిపారు.కార్యక్రమంలో బీజేవైఎం నాయకులు మచ్చ వివేకర్ రెడ్డి, బుక్క చంద్రశేఖర్, వెంపటి సురేష్, కప్పరి

నాగిరెడ్డి, రొయ్యల ఉపేందర్, మహిళా మోర్చా అధ్యక్షురాలు సంగీతతో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

మోత్కూర్లో ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు

మోత్కూర్, సెప్టెంబర్ 17,వెలుతురు :

గురువారం నాడు తెలంగాణ విమోచన దినోత్సవ సందర్భంగా మోత్కూర్లో వివిధ ప్రదేశాలలో తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అందులో భాగంగా మండల తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ జ్యోతి తెలంగాణ తల్లి, జయశంకర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించి జెండా ఎగురవేశారు. కార్యక్రమంలో సివిల్ సప్లై నాయబ్ తహసీల్దార్ ch. యాదగిరి, ఆర్. ఐ. సుమన్, మోత్కూర్ కౌన్సిలర్ లు , జి. పి.ఓ .లు, ఆఫీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

శాఖా గ్రంధాలయంలో తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు :

శాఖా గ్రంధాలయంలో జాతీయ జెండాను గ్రంథాలయ చైర్మన్ కోమటి మత్స్యగిరి ఎగరవేశారు.ముందుగా తెలంగాణ తల్లి చిత్రపటానికి టౌన్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ గుండగొని రామచంద్ర గౌడ్ పూలమాలలు వేశారు. అనంతరం గ్రంథాలయ చైర్మన్ కోమటి మచ్చగిరి జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా తెలంగాణా విమోచన దినోత్సవ శుభాకాంక్షలు

తెలుపుతూ తెలంగాణ సాయుధ పోరాటం లో అసువులు బాసిన అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం లో గ్రంథాలయ డైరెక్టర్ రేగోటి ప్రణతి, గ్రంథాలయం ఇంచార్జి చిలక మర్రి బాబు చారి, పాఠకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన గిరిజనలు

నూతనకల్ సెప్టెంబర్ 17(వెలుతురు):

మండల పరిధిలోనిసోమ్లాతండా బక్కహేమ్లాతండా టిక్యాతండా కొత్తతండా దిర్శనపల్లి తండా గుగులోతుతండా (మాచనపల్లి) గ్రామ పంచాయతీలలో సెప్టెంబర్ 17 గురువారం నాడు తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు చిత్రపటానికి గిరిజన ప్రజలు,పార్టీ శ్రేణులు పాలాభిషేకం చేశారు.గిరిజన తండాలను,గూడాలను ఆవాస గ్రామాలను గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేసి గిరిజనులకు 6% నుండి 10% వరకు రిజర్వేషన్లు పెంచి నేటికీ నాలుగు సంవత్సరములు పూర్తయిన సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కిషోర్ కుమార్ ఆదేశానుసారం గిరిజన తండాలలో గిరిజనులు కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. గిరిజన రిజర్వేషన్లను 6% శాతం నుంచి 10% శాతానికి పెంచుతూ కేసీఆర్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పట్ల గిరిజన యువతకు విద్యా,ఉపాధి, ఉద్యోగ రంగాల్లో మరిన్ని అవకాశాలకు మార్గం చూపింది అదేవిధంగా మా తండాలో మా రాజ్యం అనే గిరిజనుల చిరకాల ఆకాంక్షను సాకారం చేస్తూ 3146 తండాలను, గుడాలను ప్రత్యేక గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేసిన ఘనత బిఆర్ఎస్ పార్టీ కేసీఆర్ దే అని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మున్న మల్లయ్య

యాదవ్ అన్నారు. తండాలను పంచాయతీలుగా చేయడం ద్వారా గిరిజనులకు స్వయంపాలలో పాలనలో భాగస్వామ్యం కల్పించారు.ఇట్టి కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి బత్తుల సాయిల్ గౌడ్ పిఏసిఎస్ మాజీ చైర్మన్ కనకటి వెంకన్న మాజీ జెడ్పిటిసి నర్సింగ్ నాయక్ చుడి లింగారెడ్డి సర్పంచ్ లు గుగులోతు కోటేష్ నాయక్ గాద్దుల లింగరాజు యాదవ్ జటంగి సరిత కృష్ణ యాదవ్ చురుకంటి మధుసూదన్ రెడ్డి మహేశ్వరం మల్లికార్జున్ బిఆర్ఎస్ నాయకులు బత్తుల విద్యాసాగర్ రేసు వెంకటేశ్వర్లు బత్తుల విజయ్ ఉప్పుల వీరు యాదవ్ గ్రామశాఖ అధ్యక్షులు వెంకన్న నాయక్ మూడు నెహ్రూనాయక్ కోటియా నాయక్ హనుమంతు నాయక్ గంగరాబోయిన వెంకన్న నాగు నాయక్ వస్రంనాయక్ పాండు నాయక్ హుస్సేన్ నాయక్ పాల్గొన్నారు.

చింతపట్లలో తెలంగాణ సాయుధ పోరాటం వార్షికోత్సవాల ముగింపు సభ

- విజయవంతం ఎర్ర జెండా నాయకత్వంలో రైతాంగ సాయుధ పోరాటం
- సాయుధ పోరాటంలో నేలకొరిగిన ఎర్ర మందారాలను చింతపట్ల అమరవీరులను స్మరిస్తూ
- రంగారెడ్డి జిల్లా సిపిఎం పార్టీ ప్రధాన కార్యదర్శి బోడ సామెల్ యాచారం మండల సిపిఎం పార్టీ మండల కార్యదర్శి అలంపల్లి నరసింహ

యాచారం వెలుతురు సెప్టెంబర్ 17:

యాచారం మండలం చింతపట్ల గ్రామంలో గురువారం వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరా ట వారోత్సవాలు ముగింపు సభఘనంగా నిర్వహించడం జరిగింది అనంతరం తెలంగాణ రై తాంగ సాయుధ పోరాట అమరవీరులకు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించడంజరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఎం పార్టీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి బోడ సామిల్ హాజ రై మాట్లాడుతూ భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా గ్రామాల్లో దోపిడీకి వ్యతిరేకంగా జరిగిన వీర తెలంగాణ రైతాంగ సాయుధపోరా టంప్రపంచ చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించబడిందని అని అన్నారుతెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో దొరల భూస్వాముల దోపిడీ దౌర్జన్యానికి వెట్టిచాకిరికి వ్యతిరేకంగాగ్రామం లో ఉన్న భూములు దున్నే వానికే భూములు దక్కాలని కామ్రేడ్ కృష్ణమూర్తి నాయకత్వాన జరి గిన పోరాటంలో చింతపట్ల గ్రామంలో కూడా కామ్రేడ్ పిరాటి శివయ్య ,మస్కుమదర్ బురుజు కింది మల్లయ్య కొండ చంద్రారెడ్డి రాజా రావుల రామస్వామి,తెలంగాణ సాయుధ రైతన్న పో రాటంలో గ్రామంలో ముఖ్య పాత్ర పోషించారు తెలంగాణ రైతాంగ సాయుధపోరాటంలోకమ్యూ నిస్టు పార్టీకి సంబంధించిన 4,500 మంది తమ ప్రాణాలు అర్పించిన చరిత్ర కమ్యూనిస్టుపార్టీది

అన్నారు3000 గ్రామాల్లో గ్రామ స్వరాజ్యాలు ఏర్పడిందని అన్నారు. అదేవిధంగా10 లక్షల ఎక రాలు పంపిణీ చేసిన ఘనత కమ్యూనిస్టు పార్టీ అని అన్నారు.ఏ సంబంధం లేని బిజెపి పార్టీ చ రిత్రను వక్రీకరించే విధంగా ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. పి వెంకటయ్య డి పెద్దులు తావునాయక్ కే జగన్ అర్చన ప ద్మ కుమార్ నాట్యమండలి మండల కార్యదర్శి విభూషణ్ శాఖ కార్యదర్శిలు సిహెచ్ సత్యంకుటూర గిరి కాంత్ పార్టీ సీనియర్ నాయకులు కామ్రేడ్ కాయితి యాదగిరి రెడ్డి,అర్చన నరసింహ గ్రామ ఉపసర్పంచ్ కాయితి శ్రీనివాస్ రెడ్డి,10వ వార్డు సభ్యులు శివలీల గణేష్,7వ వార్డుసభ్యు డు కొంద్రు భాస్కర్ మచ్చ జంగయ్య కే రమేష్ ఎం రాములు కె యాదగిరికొంద్ర శీను,కె కుమార్ అర్చన రమేష్ కొట్టమల్ల శ్రీశైలం.ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పోషణ మాస వారోత్సవాలు

మోత్కూరు, సెప్టెంబర్ 17, వెలుతురు :
పోషణ మాసం వారోత్సవాలలో బాగంగా మోత్కూర్ మండలంలోని పొడిచేడు గ్రామం అంగన్వాడీ కేంద్రం 1 లో పోషణ మాసం , అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్ వైజర్ జ్యోతి పాల్గొని మాటాడుతూ విటమిన్లు, పోషక విలువలు, పిల్లలకు బాలమృతం, పాలు,గుడ్లు అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్ మాస్టర్ సంధ్యారాణి, పల్లె డాక్టర్ దివ్య,అంగన్వాడీ టీచర్ దొంతరబోయిన కళమ్మ, తల్లులు , గర్భిణి స్త్రీలు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

మండల పరిధిలో ఘనంగా ప్రజా పాలన దినోత్సవం

నూతనకల్ సెప్టెంబర్ 17(వెలుతురు):
మండల వ్యాప్తంగా మండల కార్యాలయాలు గ్రామపంచాయతీలలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి ఘనంగా ప్రజా పాలన దినోత్సవం ను అధికారికంగా నిర్వహించారు. హైదరాబాద్ నిజాం స్టేట్ భారత ప్రభుత్వంలో కలిసిన సందర్భంగా ఈ ప్రజా పాలన

దినోత్సవం ను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుంది ఈ కార్యక్రమంలో తహసిల్దార్, ఎంపీడీవో, గ్రామ సర్పంచులు వివిధ శాఖల అధికారులు రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

"రెండు రోడ్లపైనే ఉరుకులు.. మిగతా రోడ్లపై ఎందుకు మౌనం?"

- హనుమాన్, భవాని మందిర్ రోడ్లలో చిరు వ్యాపారులపై ఒత్తిడి ఎందుకు?...
- బీజేపీ పట్టణ అధ్యక్షుడు పూల సంతోష్....

జహీరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 17:

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలో రోడ్ల విస్తరణకు మున్సిపల్ అధికారులు చేపడుతున్న చర్యలపై బీజేపీ జహీరాబాద్ పట్టణ అధ్యక్షుడు పూల సంతోష్ తీవ్ర ప్రశ్నలు లేవనెత్తారు. హనుమాన్ మందిర్ రోడ్డు, భవాని మందిర్ రోడ్డు విస్తరణపై అధికారులు దృష్టి సారిస్తున్నారని, అయితే పట్టణంలోని మిగతా ప్రధాన రహదారుల పరిస్థితిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు.హనుమాన్ మందిర్, భవాని మందిర్ రోడ్ల వద్ద చిరు వ్యాపారులు జహీరాబాద్ అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని తమ దుకాణాల ముందు అవసరమైన స్థలాన్ని స్వచ్ఛందంగా వదులుకుంటూ, నిర్మాణా లను తామే తొలగించుకుంటున్నారని పూల సంతోష్ తెలిపారు. మున్సిపల్ కమిషనర్ ఇచ్చిన గడువుకు అనుగుణంగా వ్యాపారులు సహకరిస్తున్నప్పటికీ, వారిపై అదనపు ఒత్తిడి తీసుకురావాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించారు."జహీరాబాద్‌లో హనుమాన్ మందిర్, భవాని మందిర్ రోడ్లు మాత్రమే ఉన్నాయా?" అని ఆయన ప్రశ్నించారు. లతీఫ్ రోడ్డుకు సంబంధించి కోర్టు ఆదేశాలు, కంటెంప్ట్ అంశాలు ఉన్నాయని చెబుతున్నప్పటికీ అక్కడ నిర్మాణాలపై నోటీసులు, రోడ్డు విస్తరణ చర్యలు ఎందుకు కనిపించడం లేదని నిలదీశారు.అదే విధంగా బ్లాక్ రోడ్, ఆదర్శనగర్ రోడ్డు, పట్టణంలోని ఇతర ప్రధాన రహదారులపై సమగ్ర మ్యాపింగ్, సర్వే నిర్వహించి రోడ్డు విస్తరణకు చర్యలు ఎందుకు చేపట్టడం లేదని ప్రశ్నించారు. చిరు వ్యాపారులు చిన్నచిన్న వ్యాపారాల ద్వారా కుటుంబాలను పోషించుకుంటున్నారని, వారు స్వచ్ఛందంగా అభివృద్ధికి సహకరిస్తున్న సమయంలో వారి సహకారాన్ని అభినందించాల్సింది పోయి ఒత్తిడి చేయడం సరికాదన్నారు.పట్టణ అభివృద్ధికి తాము వ్యతిరేకం కాదని స్పష్టం చేసిన పూల సంతోష్.. అభివృద్ధి పేరుతో ఎంపిక చేసిన కొన్ని రోడ్లపైనే చర్యలు తీసుకుని, ఇతర ప్రాంతాలను పట్టించుకోకపోతే ప్రజల్లో అనుమానాలు తలెత్తడం సహజమేనన్నారు.మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ చైర్మన్, టౌన్

ప్లానింగ్ అధికారులు రోడ్ల ఎంపికకు ప్రాతిపదిక ఏమిటో ప్రజలకు స్పష్టంగా వెల్లడించాలని డిమాండ్ చేశారు. ఎవరికి అనుకూలంగా? ఎవరి ప్రయోజనాల కోసం? ఏ నిబంధనల ఆధారంగా రోడ్లను ఎంపిక చేస్తున్నారు? అనే అంశాలపై స్పష్టత ఇవ్వాలన్నారు.పట్టణంలోని అన్ని ప్రధాన రహదారులపై సమగ్ర సర్వే, మ్యాపింగ్ నిర్వహించి, ఒకే నిబంధనలు, ఒకే ప్రమాణాలను అందరికీ సమానంగా అమలు చేయాలని పూల సంతోష్ డిమాండ్ చేశారు."జహీరాబాద్ అభివృద్ధి కావాలి.. కానీ ఎంపిక చేసిన ప్రాంతాల అభివృద్ధి కాదు. అందరికీ సమాన న్యాయంతో, పారదర్శకంగా అభివృద్ధి జరగాలి" అని ఆయన పేర్కొన్నారు.

గణేష్ నిమజ్జనానికి పకడ్బందీ ఏర్పాట్లు

- శోభాయాత్ర మార్గాల్లో రోడ్ల మరమ్మతులు....
- నారింజ వాగు వద్ద బారికేడింగ్, లైటింగ్, పారిశుద్ధ్య ఏర్పాట్లపై సమీక్ష...

జహీరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 17:

గణేష్ నిమజ్జనాలను ప్రశాంతంగా, సురక్షితంగా నిర్వహించేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేపడుతున్నట్లు సంగారెడ్డి జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపీఎస్ తెలిపారు. ఎస్పీ ఆదేశాల మేరకు జహీరాబాద్ సబ్‌డివిజన్ పరిధిలోని వివిధ శాఖల అధికారులతో జహీరాబాద్ మున్సిపల్ కార్యాలయంలో డీఎస్పీ సైదా నాయక్ సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా గణేష్ శోభాయాత్రలు జరిగే మార్గాల్లో రోడ్ల పరిస్థితి, అవసరమైన మరమ్మతులు, నిమజ్జన ప్రాంతంలో భద్రతా చర్యలపై అధికారులతో చర్చించారు. ముఖ్యంగా నారింజ వాగు వద్ద బారికేడింగ్, భద్రతా లైటింగ్, పారిశుద్ధ్య ఏర్పాట్లు, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తీసుకోవాల్సిన చర్యలపై సమీక్షించారు.అనంతరం అధికారులు సంబంధిత ప్రాంతాలను ప్రత్యక్షంగా సందర్శించి అక్కడ చేపట్టాల్సిన ఏర్పాట్లను పరిశీలించారు. నిమజ్జన కార్యక్రమానికి ముందే అన్ని ఏర్పాట్లు పూర్తిచేయాలని సంబంధిత శాఖల అధికారులకు సూచనలు చేశారు.గణేష్ నిమజ్జనం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా పోలీసు, రెవెన్యూ, మున్సిపల్, విద్యుత్ తదితర శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని డీఎస్పీ సూచించారు. శోభాయాత్ర మార్గాల్లో

ట్రాఫిక్, ప్రజల రాకపోకలు, భద్రత తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు.భక్తులు, ప్రజలు నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంతంగా నిర్వహించేందుకు పోలీసులకు సహకరించాలని అధికారులు కోరారు. సమావేశంలో వివిధ శాఖలకు చెందిన అధికారులు, జహీరాబాద్ సబ్‌డివిజన్ పరిధిలోని ఎస్ఐలు పాల్గొన్నారు.

కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా బిజెపి ఆధ్వర్యంలో
ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం

- **ప్రధాని మోదీ జన్మదిన వేడుకలు, విశ్వకర్మ జయంతి వేడుకలు....**

కరీంనగర్ వెలుతురు సెప్టెంబర్ 17:

కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు, దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ జన్మదినోత్సవ వేడుకలు, విశ్వకర్మ జయంతి వేడుకలు అత్యంత ఘనంగా, వైభవంగా నిర్వహించారు. కరీంనగర్లో జరిగిన వేడుకలకు బీజేపీ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు సాయిని మల్లేశం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా కరీంనగర్లోని పార్లమెంట్ కార్యాలయం వద్ద జిల్లా అధ్యక్షుడు సాయిని మల్లేశం జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. నిజాం రజాకారుల రాక్షస పాలన నుండి తెలంగాణ ప్రజలకు విముక్తి లభించిన చారిత్రక దినం సెప్టెంబర్ 17 అని ఆయన గుర్తుచేశారు. ఎంతో మంది అమరుల త్యాగాల ఫలితంగానే విముక్తి సాధ్యమైందని, నాటి పోరాటయోధులను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం అధికారికంగా విమోచన దినోత్సవాన్ని నిర్వహిస్తున్న, రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించకపోవడం బాధాకరమన్నారు. రజాకర్ వారసుల పార్టీ కి భయపడే కాంగ్రెస్ సర్కార్ తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించడం లేదని ఆయన ఆరోపించారు.

ఘనంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినోత్సవ వేడుకలు..

ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినోత్సవాన్ని జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని బిజెపి జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మేయర్ కోలగని శ్రీనివాస్ ఆధ్వర్యంలో నగరంలోని శ్రీ మహాశక్తి దేవాలయంలో ఆయుష్ష హోమం, గణపతి హోమం ప్రత్యేక పూజలు జరిగాయి. ప్రధాని మోదీ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా అధ్యక్షులు సాయిని మల్లేశం మాట్లాడుతూ దేశ ప్రజల సంక్షేమం కోసం అంకితభావంతో పనిచేస్తున్న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు జీవించి, దేశానికి మరింత సేవ చేయాలని ఆకాంక్షించారు. మోదీ నాయకత్వంలో భారత్ ప్రపంచ దేశాల సరసన అగ్రగామిగా నిలుస్తోందని కొనియాడారు.

బిజెపి ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షులు ఆకుల రాజేందర్ ఆధ్వర్యంలో విశ్వకర్మ జయంతి వేడుకలు...

బిజెపి ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షులు ఆకుల రాజేందర్ ఆధ్వర్యంలో గురువారం రోజున కరీంనగర్లో విశ్వకర్మ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సాయిని మల్లేశం విశ్వకర్మ

చిత్రపటానికి పూలమాల వేసి మాట్లాడారు. .శ్రామిక లోకానికి ఆరాధ్య దైవమైన భగవాన్ విశ్వకర్మ జయంతి సందర్భంగా దేశంలోని సమస్త కార్మిక లోకానికి, చేతివృత్తిదారులకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు చెప్పారు.. దేశ నిర్మాణంలో శిల్పులు, చేతివృత్తి నిపుణుల పాత్ర ఎనలేనిదన్నారు. ఓబిసి మోర్చా రాష్ట్ర కార్యదర్శి అడిచర్ల రాజు మాట్లాడుతూ సమాజానికి విశ్వకర్మలు దిక్సూచిగా ఉన్నారని, విశ్వకర్మలు లేని సృష్టి లేదన్నారు. ఈ వేడుకల్లో మేయర్ కోలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు, పార్లమెంటు కన్వీనర్ బోయిన్పల్లి ప్రవీణ్ రావు, బిజెపి సీనియర్ నాయకులు గుజ్జ శ్రీనివాసరావు, కార్పొరేటర్ లు బండ రమణా రెడ్డి, బండారి వేణు, ఎన్నం ప్రకాష్, కర్రే అనిల్, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు మోతే గంగారెడ్డి, ఆడిచర్ల రాజు, పుప్పాల రఘు, కనుమల్ల గణపతి, కటకంలోకేష్, దురిశెట్టి సంపత్, జాన పట్ల స్వామి, కోలా అశోక్, వైద రామానుజమ్, కడార్ల రతన్, గర్దాస్ సతీష్, గుంజేటి శివకుమార్, గాజుల సప్న, సుధాకర్ పటేల్, వాసు, కైలాస నవీన్, కందుల వెంకటేష్ వెంగళ రవిగోపాల్, కొమ్ము మధుకర్, దయ్యాల మల్లేశం పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణం పై నగర కమిషనర్ కు ఫిర్యాదు

- **దౌర్జన్యం బెదిరింపులపై సిపికి బాధితురాలు షేక్ సల్మా ఫిర్యాదు....**

కరీంనగర్ వెలుతురు సెప్టెంబర్ 17:

కరీంనగర్ నగరంలోని ఖాన్ పురా (రోడ్ నంబరు 6) ప్రాంతంలో ఎలాంటి మున్సిపల్ అనుమతులు లేకుండా అక్రమంగా చేపట్టిన భవన నిర్మాణంతో పాటు దౌర్జన్యాలకు, ఆస్తి ధ్వంసానికి పాల్పడుతున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ గురువారం రోజున బాధితురాలు షేక్ సల్మా కరీంనగర్ పోలీస్ కమిషనర్ , నగరపాలక సంస్థకమిషనర్లకు ఫిర్యాదు చేశారు. బాధితురాలి ఇంటికి ఆనుకుని ఉన్న సాహెరా బేగం ఎలాంటి మున్సిపల్ నిబంధనలు, అనుమతులు పాటించకుండా అక్రమంగా 3 ఫ్లోర్ల భవన నిర్మాణాన్ని చేపడుతున్నారు. ఉద్దేశ పూర్వకంగా వర్షపు నీరు పూర్తిగా బాధితురాలి ఇంటిలోకి వచ్చే విధంగా నిర్మాణ పనులు చేపట్టారు. .వర్షపు నీటిని ఇంటిలోకి రాకుండా , నివారించుకోవడానికి

తాత్కాలిక పనులు చేస్తుండగా, సాహెరా బేగం తో పాటు మరో ముగ్గురు మహిళలు బలవంతంగా ఆ నిర్మాణాన్ని కూల్చివేశారు. ఈ దౌర్జన్యంలో షేక్ సల్మా ఇంటి కిటికీ అద్దాలు, పిఓపి ధ్వంసమై సుమారు రూ. 50,000/- ఆర్థిక నష్టం వాటిల్లింది. సహేరా బేగం సౌదీ అరేబియాలో ఉంటున్న ఆమె సోదరుడు షేక్ రజాక్ ప్రోద్బలంతో స్థానికులు సలీం, బేబీ, మస్రు సపోర్ట్ తో తమపై నిరంతరం దౌర్జన్యాలకు పాల్పడుతుందని, ఆమె వల్ల , వారి కుటుంబ సభ్యుల వాళ్ళ తమ కుటుంబానికి ప్రాణహాని ఉందని షేక్ సల్మా ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ ఘటనపై స్థానిక 3-టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడానికి వెళ్లగా సిబ్బంది స్వీకరించడానికి నిరాకరించినట్లు బాధితురాలు ఆవేదన వ్యక్తం చేశారు. చట్టవిరుద్ధంగా అక్రమ నిర్మాణం చేపట్టి, దౌర్జన్యాలకు పాల్పడుతూ భయభ్రాంతులకు గురి చేస్తున్న వారిపై సమగ్ర విచారణ జరిపి చట్టపరంగా తగిన చర్యలు తీసుకోవాలని, అక్రమ నిర్మాణా న్ని తక్షణమే నిలిపివేయాలని , తమ ప్రాణాలకు, ఆస్తికి తగిన రక్షణ కల్పించి న్యాయం చేయాలని బాధితురా లు షేక్ సల్మా పోలీస్ కమిషనర్, మున్సిపల్ కమిషనర్ టౌన్ ప్లానింగ్ అధికారులను కోరారు.



Office of the
Commissioner of Police, Karimnagar
Dt: 17/9/26
SL.No. 2 C.No. 1186 /CCC/2026
Endorsed to. Inspr KNR-III(T)

కొడిపల్లి లో ఘనంగా విశ్వకర్మ జయంతి ఉత్సవాలు

కొడిపల్లి వెలుతురు సెప్టెంబర్ 17: మండల కేంద్రంలో విశ్వకర్మ జయంతి ఉత్సవాలను విశ్వకర్మలు అందరు కలిపి ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో

విశ్వకర్మ అధ్యక్షుడు వడ్ల జోగయ్య, ఉపాధ్యక్షుడు వడ్ల శేఖర్, ప్రధాన కార్యదర్శి వడ్ల సత్యనారాయణ, కోశాధికారి కమ్మరి అనిల్ కుమార్ , సంఘ సభ్యులు పాల్గొన్నారు.

దిగ్వాల్ మండల పరిషత్
ప్రాథమిక పాఠశాలలో ఆకస్మిక తనిఖీ

- **FLN అమలు, విద్యార్థుల అభ్యసన స్థాయిపై విద్యాశాఖ అధికారుల పరిశీలన...**

జహీరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 17:

సంగారెడ్డి జిల్లా విద్యాధికారి శ్రీమతి రోహిణి ఆదేశాల మేరకు కోహీర్ మండలంలోని దిగ్వాల్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను మండల విద్యాధికారి జాకిర్ హుసేన్‌తో పాటు జిల్లా తనిఖీ బృందం ఆకస్మికంగా సందర్శించింది. జిల్లాలోని పాఠశాలల్లో ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ (FLN) కార్యక్రమం అమలు, పాఠశాలల పనితీరును పరిశీలించే కార్యక్రమంలో భాగంగా ఈ తనిఖీ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా తనిఖీ బృందం సభ్యులు సురేష్, వల్లభజోషి, సంతోషమ్మ పాఠశాలలోని పలు రికార్డులను పరిశీలించారు. విద్యార్థులకు తరగతి గదుల్లో బోధిస్తున్న విధానం, విద్యా ప్రమాణాలు, FLN కార్యక్రమం అమలు తీరును పరిశీలించడంతో పాటు విద్యార్థులకు స్పాట్ అసెస్‌మెంట్ నిర్వహించారు.విద్యార్థులు కనీస అభ్యసన స్థాయిని చేరుకునేలా ఉపాధ్యాయులు ప్రత్యేకంగా బోధనా కృత్యాలను రూపొందించుకోవాలని అధికారులు సూచించారు. విద్యార్థుల అభ్యసన

లోపాలను గుర్తించి వాటిని అధిగమించేలా Remedial Teachingను పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. ప్రతి విద్యార్థి ప్రాథమిక స్థాయి అభ్యసన సామర్థ్యాలను సాధించేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తెలిపారు.పాఠశాల విద్యా కార్యక్రమాలపై అధికారులు పలు సూచనలు చేస్తూ, FLN లక్ష్యాలను సాధించే దిశగా నిరంతరం విద్యార్థుల పురోగతిని అంచనా వేయాలని సూచించారు.ఈ తనిఖీలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు యూసుఫ్, ఉపాధ్యాయులు K. సురేందర్, రాజేశ్వరి, CRP యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రధానమంత్రి మోడీ జన్మదిన వేడుకలు

వెలుతురు నారాయణఖేడ్ సెప్టెంబర్ 17 :

నారాయణఖేల్ నియోజకవర్గం పెద్ద శంకరంపేట్.. పెద్ద శంకరంపేటలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి జన్మదిన వేడుకలను భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా జరుపుకున్నారు. ఉదయం పెద్ద శంకరంపేట లోని రామాలయంలో మోడీ పుట్టినరోజు సందర్భంగా సంగారెడ్డి జిల్లా బిజెపి ఓబీసీ అధ్యక్షుడు కోణం విఠల్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో భారతదేశ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా బిజెపి ఓబీసీ అధ్యక్షు డు కోణం

విఠల్.. మండల బిజెపి అధ్యక్షుడు శ్రావణ్ కుమార్. బిజేవైఎం అధ్యక్షులు బుగుడాల కృష్ణ. మండల ప్రధాన కార్యదర్శి ఎం కృష్ణ. నాయకులు బోలా శంకర్. అనిల్ భూషణం నర్సింలు అంజయ్య వెంకయ్య అరె అనిల్ తదితరులు పాల్గొన్నారు .తెలంగాణ విమోచన దినోత్సవం పురస్కరించుకొని భారతీయ జనతా పార్టీ కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రజా పాలన దినోత్సవ వేడుకలు

- **మండలంలో అన్ని శాఖల కార్యాలయాల ముందు జాతీయ పతాకావిష్కరణ**

కొడిపల్లి వెలుతురు సెప్టెంబర్ 17:

ప్రజా పాలన దినోత్సవం పురస్కరించుకొని మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల ముందు జాతీయ పతాకాన్ని ఆ ఆ శాఖల అధికారులు ఆవిష్కరించారు. ఎంపీడీవో ఆఫీసు ముందు స్పెషల్ ఆఫీసర్ సురేష్ బాబు, ఎం ఆర్ సి ముందు ఎంఈఓ బాలరాజు, వ్యవసాయ కార్యాలయం ముందు ఏడిఈ పుణ్యవతి, పంచాయతీరాజ్ కార్యాలయం ముందు ఏఇఇ మారుతి, తాసిల్దార్ కార్యాలయం ముందు తాసిల్దార్ కృష్ణ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

భారతమాత ముద్దుబిడ్డ, భారత ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకొని కరీంనగర్ నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు

- **నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా ప్రధాని మోదీ జన్మదిన వేడుకలు..**
- **శ్రీ మహాశక్తి దేవాలయంలో ఆయుష్య హోమం మరియు గణపతి హోమం ,ప్రత్యేక పూజలు,**
- **వృద్ధాశ్రమంలో సేవా కార్యక్రమాలు, చిన్నారులకు నోట్ బుక్స్ పంపిణీ...**

కరీంనగర్ వెలుతురు సెప్టెంబర్ 17:

దేశ ప్రధాని నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలను గురువారం రోజున కరీంనగర్ లో మేయర్ కొలగాని శ్రీనివాస్ ఘనంగా , అత్యంత వైభవంగా, సేవా దృక్పథంతో నిర్వహించారు. ప్రధాని మోదీ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని కోరుతూ, ప్రధాని మోదీ దేశానికి అందిస్తున్న సేవలు మరింత కాలం కొనసాగాలని, ఆయనకు దైవబలం తోడుండాలని ఆకాంక్షిస్తూ స్థానిక ప్రతిష్టాత్మక మహిమాన్విత దివ్య క్షేత్రం శ్రీ మహాశక్తి దేవాలయంలో మేయర్ కొలగాని శ్రీనివాస్ ప్రత్యేక హోమం, పూజలు నిర్వహించారు. ప్రధాని దీర్ఘాయువును కాంక్షిస్తూ వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య వైభవంగా ఆయుష హోమం , గణపతి హోమం లను ప్రత్యేక అర్చనలు అభిషేకాలను మేయర్ కొలగాని శ్రీనివాస్ జరిపించి అమ్మవారి ఆశీస్సులు కోరారు.కేవలం పూజా కార్యక్రమాలకే పరిమితం కాకుండా, ప్రధాని మోదీ ఆశయాలకు అనుగుణంగా సమాజ సేవే లక్ష్యంగా పలు కార్యక్రమాలను మేయర్ కొలగాని శ్రీనివాస్ చేపట్టారు. నగరంలోని వృద్ధాశ్రమంలో వృద్ధులకు పండ్లు పంపిణీ చేసి వారి ఆశీర్వాదాలను తీసుకున్నారు. రేపటి బావి భారత పౌరులైన చిన్నారులలో ఉత్సాహాన్ని నింపుతూ, వారి చదువుకు ప్రోత్సాహకరంగా నోట్ బుక్స్ పెన్నులను పంపిణీ చేశారు.

మోదీజీ వందేళ్లు వర్ధిల్లు: మేయర్ కొలగాని శ్రీనివాస్

ప్రధాని మోదీ జన్మ దినోత్సవాన్ని పురస్కరించుకొని మేయర్ కొలగాని శ్రీనివాస్ మాట్లాడుతూ.. దేశాన్ని విశ్వవేదికపై నిలబెట్టిన ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వం దేశ ప్రజలందరికీ స్ఫూర్తిదాయకమని కొనియాడారు. ప్రజాసేవ కోసమే ప్రధాని మోడీ జీ 25 ఏళ్ల రాజకీయ ప్రస్థానం కొనసాగిందన్నారు. ప్రధాని మోదీ రాజకీయ జీవితం స్ఫూర్తిదాయకమన్నారు. ప్రధాని మోదీ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించడానికి ప్రజలందరూ భగవంతుని ప్రార్థించాలని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమాల్లో డిప్యూటీ మేయర్ వై. సునీల్ రావు, స్థానిక కార్పొరేటర్ బండ రమణారెడ్డి, కార్పొరేటర్లు బోయినపల్లి ప్రవీణ్ రావు, , కొంపల్లి శ్వేత రమన్, సోమిడి వేణు ప్రసాద్, ఏపీపీ చంద్ర, ఎన్నం లక్ష్మీ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

“చరిత్రను మతం పేరుతో వక్రీకరించొద్దు!”

- **“తెలంగాణ సాయుధ పోరాటం ప్రజల ఉమ్మడి పోరాటం...బీజేపీ, ఆర్ఎస్ఎస్‌కు సంబంధం లేదు...**
- **సీపీఎం జహీరాబాద్ ఏరియా కార్యదర్శి బి. రాంచందర్...**

జహీరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 17:

తెలంగాణ సాయుధ పోరాట చరిత్రను వక్రీకరించి మతపరమైన కోణంలో ప్రచారం చేయడం సరికాదని సీపీఎం జహీరాబాద్ ఏరియా కార్యదర్శి బి. రాంచందర్ అన్నారు. తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల ముగింపు సందర్భంగా సీపీఎం ఆధ్వర్యంలో జహీరాబాద్‌లో బైక్ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా రాంచందర్ మాట్లాడుతూ.. నిజాం పాలనలో రజాకార్ల అకృత్యాలకు, దొరలు, జాగిర్దారులు, పటేల్, పట్వారీల దోపిడీ, వెట్టిచాకిరికి వ్యతిరేకంగా కమ్యూనిస్టుల ఆధ్వర్యంలో ప్రజలు పోరాటం చేశారని పేర్కొన్నారు. ఈ పోరాటంలో పేదలకు భూములు పంచిన చరిత్ర కమ్యూనిస్టు ఉద్యమానికి ఉందని అన్నారు.తెలంగాణ సాయుధ పోరాటాన్ని హిందూ–ముస్లిం ఘర్షణగా చిత్రీకరించడం చారిత్రక వాస్తవాలను వక్రీకరించడమేనని ఆయన వ్యాఖ్యానించారు. ఈ పోరాటంలో మతాలకు అతీతంగా ప్రజలు కలిసి పోరాడారని తెలిపారు. సాయుధ పోరాటంతో ఆర్ఎస్ఎస్, బీజేపీకి సంబంధం లేదని రాంచందర్ పేర్కొన్నారు. అయితే ప్రస్తుతం బీజేపీ, దాని అనుబంధ సంస్థలు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రను తమ రాజకీయ ప్రయోజనాలకు అనుగుణంగా మార్చే ప్రయత్నం చేస్తున్నాయని ఆయన ఆరోపించారు. మతపరమైన ఉద్రేకాలను రెచ్చగొట్టి ప్రజలను విభజించే ప్రయత్నాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు.నాటి తెలంగాణలో దొరలు, జాగిర్దారులు, పటేల్, పట్వారీ వ్యవస్థల ద్వారా ప్రజలపై పన్నుల భారం, వెట్టిచాకిరీ, దోపిడీ కొనసాగిందని ఆయన పేర్కొన్నారు. దీనికి

వ్యతిరేకంగా ప్రజలను సమీకరించి సాగించిన పోరాటమే తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటమని వివరించారు.ప్రస్తుతం కూడా పేదలకు ఇళ్లు, ఇంటి స్థలాలు అందడం లేదని, పాలకులు ఇచ్చిన హామీలు పూర్తిస్థాయిలో అమలు కావడం లేదని రాంచందర్ విమర్శించారు. సాయుధ పోరాట స్ఫూర్తితో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా విధానాలపై సీపీఎం ఆధ్వర్యంలో మరిన్ని ఉద్యమాలు చేపడతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీపీఎం జహీరాబాద్ ఏరియా కమిటీ సభ్యులు ఎస్. మహిపాల్, నర్సయ్య, వీరగౌడ్‌తో పాటు నాయకులు నరసింహులు, సుకుమార్, బాల్రాజ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం

కొడిపల్లి వెలుతురు సెప్టెంబర్ 17:

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు, ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో కెసిఆర్ గారి చిత్రపటానికి క్షీరాభి షేకం చేశారు బి ఆర్ ఎస్ ప్రభుత్వంలో తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చి నేటికీ 5 సంవత్సరాలు పూర్తైన సందర్భంగా, కొడిపల్లి మండలం బతుకమ్మ తండాలో మాజీ సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు.ఈ కార్యక్రమంలో పోలా నవీన్ కుమార్ తో పాటు

మాసనగరి హరీష్, యూసుఫ్, రమేష్, దశరథ్ గౌడ్, డాక్య, ఫుర్ఖాన్, నీరజ్, ప్రమో ద్, తో పాటు తండా వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు

వెలుతురు నారాయణఖేడ్ సెప్టెంబర్ 17 :

నారాయణఖేడ్ డివిజన్ లోని తెలంగాణ రైతంగా సాయుధ పోరాట వార్షికోత్సవా ముగింపు సభనిర్వహించారు. టి. కుమార్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా. పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు. సంగారెడ్డి జిల్లా ఇంచార్జ్. వీ. తుకారం నాయక్ మాట్లాడుతూ. చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. భూమి భుక్తి వెట్టి చాకిరి విముక్తి కోసం వీర తెలంగాణ రైతంగ సాయుధ పోరాటం 1946 సెప్టెంబర్ 11 నుండ 1951 అక్టోబర్ 21 వరకు కొనసాగింది. ఈ మహా తార పోరాట స్ఫూర్తి స్వతంత్రం కోసం పోరాడుతున్న అనేక రాష్ట్రాల్లో మరింత స్ఫూర్తినిచ్చింది. నైజంప్రభుత్వానికి ప్రజలు మెడలు వంచారు కమ్యూనిస్టు పార్టీ నేతృత్వంలో ప్రజా సమూహంతో జరుగుతున్న ఈ పోరాట దెబ్బకు లొంగిన నైజం ప్రభుత్వం చివరి రాజు మీరు ఉస్మాన్ అలీ ఖాన్ 1948 సెప్టెంబర్ 17న భారత యూనియన్ కు సరెండర్ అయ్యాడు. ఈ తెలంగాణ గడ్డపై బంచన్ ధోర నీ కాళ్లు మొక్కుతా అన్న సామాన్య ప్రజలను చైతన్యపరిచి ఆయుధాలు పట్టి సాయుధాలుగా మలచిన చరిత్ర కమ్యూనిస్టు పార్టీ ది పుచ్చలపల్లి సుందరయ్య. భీమ్ రెడ్డి నర



సింహారెడ్డి. మద్ది కాయల ఓంకార్. చాకలి ఐలమ్మ. మద్ది కాయల లక్ష్మక్క. మల్లు స్వరాజ్యం. ఆరుట్ల కమలమ్మ. జాత్రోత్ తను నాయక్. సుగుణమ్మ లాంటి యోధులు. కవులు. రచయితలు. కళాకారులు. నేతృ వహించి తెలంగాణ సాయుధపోరాటం నడిపించారు.. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు. రమేష్. దత్తు. బలిసి నాయక్. వెంకటేష్. పాల్గొన్నారు.

ఫీజు రీయంబర్స్మెంట్ బకాయిలు తప్పించుకుంటానికే ఇంజనీరింగ్ కళాశాలపై విజిలెన్స్ తనిఖీలు

- గత నాలుగు సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న ఫీజు బకాయిలన్నింటినీ విడుదల చేసి అప్పుడు తనిఖీలు చేయండి విద్యార్థుల జీవితాలతో ఆటలాడుకోకండి
- బడుగు బలహీన వర్గాల విద్యార్థులు ఫీజులు రాక తీవ్ర ఇబ్బందులు పడుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి ఏమాత్రం చలనం లేదు
- బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ ఆగ్రహం

హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 17:
పెండింగ్ లో ఉన్న ఫీజు బకాయిలు విడుదల చేయడం చేతగాక ఇంజనీరింగ్ కాలేజీలో విజిలెన్స్

తనిఖీలు అని చెప్పి విద్యార్థులకు ఇవ్వవలసిన ఫీజు బకాయిలను ఎగ్గొట్టాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రయత్నిస్తున్నారని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న ఫీజు రీయంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేసిన తర్వాత కాలేజీల మీద విజిలెన్స్ దాడులు చేయండి అని ఈ సందర్భంగా ఆయన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి సూచించారు. పెండింగ్లో ఉన్న ఫీజు బకాయిలు విడుదల కాక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈడిగ శ్రీనివాస్ సదానందం ఇంద్రం రజక వెంకటేష్ గౌడ్ ఉన్నారు.

వామపక్ష - ప్రజాతంత్ర శక్తుల ఐక్యవేదిక (ULDF)సదస్సును జయప్రదం చేయండి

హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 17:
సెప్టెంబర్ 20న, సుందరయ్య విజ్ఞాన కేంద్రం, బాగ్ లింగంపల్లి, హైదరాబాదులో జరిగే వామపక్ష ప్రజాతంత్ర శక్తుల ఐక్యవేదిక (ULDF) సదస్సును జయప్రదం చేయాలని సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో తేదీ.17.9.2026న పత్రిక/ ఎలక్ట్రానిక్ మీడియా సమావేశం జరిగింది. ఈ సమావేశానికి బొజ్జ బిక్షమయ్య అధ్యక్షత వహించారు. వామపక్ష ప్రజాతంత్ర శక్తుల ఐక్యత యొక్క ప్రాధాన్యతను వివరించారు. దేశంలోని పాలకవర్గాలు దోపిడీతో ప్రజల ముందు బట్టబయలు అయ్యాయి. వామపక్ష ప్రజాతంత్ర శక్తుల ఐక్యత అనివార్యమైందన్నారు. జస్ట్ చంద్రకుమార్ (ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ హైకోర్టు మాజీ న్యాయమూర్తి): మాట్లాడుతూ 80 ఏళ్ల స్వాతంత్రంలో ప్రజల దోపిడీ భారీగా పెరిగింది. బడా పెట్టుబడిదారుల 18.50 లక్షల కోట్ల రుణాలు మాఫీ చేశారు. పెట్టుబడిదారులు ప్రభుత్వ బ్యాంకుల్లో రుణాలు ఎగ్గొడుతున్నారు. కౌలు రైతుల ఆత్మహత్యలు పెరుగుతున్నాయి. లక్షల మంది కాంట్రాక్టు ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు సమయానికి ఇవ్వడం లేదు. విద్య వైద్యం భారీ వ్యాపారం అయ్యింది. ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొడుతున్నారు. అవినీతి, కాలుష్యం, కల్తీ తారాస్థాయికి చేరింది. నిరుద్యోగం పెరిగింది. ఈ పాలకవర్గాలే ఈ దుస్థితికి కారణం. నైనాల గోవర్ధన్ (వామపక్ష ప్రజాతంత్ర ఐక్యవేదిక నాయకులు): దేశంలోని జాతీయ ప్రాంతీయ పార్టీలు వారి దోపిడీతో ప్రజలలో విపరీతమైన వ్యతిరేకత ఏర్పడింది. అధికారానికి వచ్చిన కేసీఆర్ భారీ అవినీతికి పాల్పడ్డారు. సుప్రీంకోర్టు జడ్జి అవినీతిని తేల్చినా చర్యలు తీసుకునే వారు లేరు. బిజెపి పెట్టుబడిదారుల సేవ చేస్తూ, యూపీఏ చెల్లింపుల పేరిట, అనేక రూపాల్లో భారీగా పన్నులు ప్రజలపై వేస్తుంది. రైతుల ఆదాయం రెండింతలు పెరగకపోగా మరింత దిగజారింది. సాలుకు రెండు కోట్ల నిరుద్యోగ హామీనీ ఉల్లంఘించి విద్యార్థులకు తీరని ద్రోహం చేస్తుంది. రేవంత్ రెడ్డి ప్రభుత్వం భారీ అవినీతి దోపిడీలో కూరుకుపోయింది.కోల జనార్ధన్ (వామపక్ష ప్రజాతంత్ర ఐక్య వేదిక నాయకులు): పాలక వర్గాలు ప్రజలకు ప్రత్యామ్నాయం కాదని, బహుజన సామాజిక శక్తులు వామపక్షాలతో ఐక్యం కావాలన్నారు. భౌగోళిక తెలంగాణ భూ కబ్జాల తెలంగాణ గా మారింది అన్నారు. డాక్టర్ శ్రీనివాసరావు: (వామపక్ష ప్రజాతంత్ర ఐక్యవేదిక నాయకులు) కమ్యూనిస్టులు ప్రజాతంత్ర శక్తులు

మాత్రమే ప్రజల కొరకు నిలబడగలవు అన్నారు. విజయ్ కుమార్ (వామపక్ష ప్రజాతంత్ర ఐక్యవేదిక నాయకులు) అట్టడుగు వర్గాలని పాలకవర్గాలు మోసం చేస్తున్నాయని, వాడుకుంటున్నాయని, వామపక్షాలతో ఐక్యం కావడం మాత్రమే మార్గమన్నారు. నాగయ్య (ULD నాయకులు): ప్రజాతంత్ర శక్తులు, అశేష బాధిత ప్రజలందరూ వామపక్ష శక్తులతో ఐక్యం కావాలన్నారు. డాక్టర్ నాగేశ్వరరావు (వామపక్ష ప్రజాతంత్ర ఐక్యవేదిక నాయకులు): హాజరైన పాత్రికేయులకు నాయకులకు ధన్యవాదాలు చెబుతూ దోపిడీ పాలకవర్గాలకు వ్యతిరేకంగా విద్యార్థి యువజన కార్మికులందరూ ఐక్యం కావాలని ముగించారు. మల్లేష్ (రైతు సంక్షేమ సమితి), రహీం న్యాయవాది, ప్రభు (రైతు సంక్షేమ సమితి), సాయి కిరణ్ (రైతు సంక్షేమ సమితి), నరసింహా (రైతు సంక్షేమ సమితి) పాల్గొన్నారు.

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించిన ప్రభుత్వ సలహాదారు కె.కేశవరావు

మేడ్చల్ వెలుతురు సెప్టెంబర్ 17:
మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం లో గురువారం తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకలు అట్టహాసంగా జరిగాయి. ఈ వేడుకలకు జిల్లా యంత్రాంగం విస్తృత స్థాయిలో ఏర్పాట్లు చేసింది. ముఖ్య అతిథిగా ప్రభుత్వ సలహాదారు కె.కేశవరావు విచ్చేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అంతకు ముందు తెలంగాణ తల్లి విగ్రహం వద్ద నివాళ్లు అర్పించి, పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించారు. జిల్లా కలెక్టర్ మను చౌదరి, ఉప్పల్ డిసిపి సురేష్ కుమార్, అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, విజయేందర్ రెడ్డి లు కలిసి ప్రజాపాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా ప్రగతిని, సెప్టెంబర్ 17 ప్రాముఖ్యతను వివరిస్తూ ప్రజలనుద్దేశించి ప్రభుత్వ సలహాదారు కె.కేశవరావు ప్రసంగించారు.ఈ సందర్భంగా కేశవరావు మాట్లాడుతూ ఈ స్వేచ్ఛ, స్వాతంత్ర్యం మన సొంతం కావడానికి ఎంతోమంది మహనీయుల అసమాన త్యాగాల ఫలితమే నేటి తెలంగాణ అని, ఆ పోరాట పటిమను స్ఫూర్తిగా తీసుకొని రాష్ట్రంలో మన జిల్లాను అభివృద్ధి పథంలో మొదటిస్థానంలో ఉండేందుకు అందరం కలిసికట్టుగా కృషి చేయాలన్నారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో ప్రభుత్వ పథకాలను పేదలకు అందించడంతోపాటు జిల్లా ను అన్నిరంగాలలో అభివృద్ధి పరచడంలో జిల్లా కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారని అన్నారు. జిల్లా అభివృద్ధిలో చెందడం అంటే కలెక్టర్, జిల్లా అధికారులు యంత్రాంగం ఎంతో కృషి చేయడమేనన్నారు. మహిళలను ఆర్థికంగా అభివృద్ధి పరచడం, అంగన్ వాడీల నిర్వహణ,రేషన్ కార్డుల పంపిణీ, అభయహస్తం పథకాలు, ఇందిరమ్మ ఇళ్లు, ఇందిరా మహిళా శక్తి, ఆరోగ్య కేంద్రాలు,రైతు భరోసా, మహిళ, చిన్నారుల భద్రత కోసం టీ సేఫ్ యాప్ వంటి

ఎన్నో పథకాలను ప్రజలకు ఉపయోగపడేలా పథకాలను ప్రభుత్వం రూపొందించి అమలు పరుస్తుందన్నారు. తెలంగాణ సాయుధ, రైతాంగ పోరాటయోధులైన మహనీయుల స్ఫూర్తితో రెట్టింపు ఉత్సాహముతో అందరం కలిసికట్టుగా శ్రమించి సంక్షేమం మరియు సమతుల్య అభివృద్ధి కలను సాకారం చేసుకోవాలన్నారు. ఈ వేడుకల్లో జిల్లా మార్కెటింగ్ కమిటి ఛైర్మన్ నర్సింహులు యాదవ్, గ్రాంధాలయ కమిటి ఛైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, ఆర్టిఎ కమిటి సభ్యులు జైపాల్ రెడ్డి, డిఆర్ఓ మాలతి, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రజల సంక్షేమం, భద్రత, అభివృద్ధే ప్రజాపాలనకు ప్రధాన లక్ష్యం

- సైబరాబాద్ సీపీ డా. ఎం. రమేష్

సైబరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 17:
ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డా. ఎం. రమేష్ గారు పోలీసు సిబ్బంది కి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా సీపీ గారు మాట్లాడుతూ, ప్రజల సంక్షేమం, భద్రత, అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వ యంత్రాంగం సమన్వయంతో పనిచేయడం ప్రజాపాలనలో అత్యంత ముఖ్యమని అన్నారు. ప్రజలకు పారదర్శకంగా, వేగవంతంగా, బాధ్యతాయుతంగా సేవలు అందించడమే ప్రజాపాలన యొక్క ప్రధాన ఉద్దేశ్యమని తెలిపారు. ప్రజల సమస్యలను సానుకూల దృక్పథంతో పరిష్కరించేందుకు అధికారులు, సిబ్బంది ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని సూచించారు. ముఖ్యంగా శాంతిభద్రతల పరిరక్షణ, ట్రాఫిక్ నియంత్రణ, మహిళలు,

బాలికలు, వృద్ధులు మరియు వలస కార్మికుల భద్రతకు సైబరాబాద్ పోలీసులు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు.ప్రజలు కూడా చట్టాలను గౌరవిస్తూ, పోలీసులకు సహకరించాలని సీపీ గారు కోరారు. ప్రజలు–పోలీసుల మధ్య పరస్పర నమ్మకం, సహకారం మరింత బలోపేతం అయినప్పుడే సురక్షితమైన మరియు అభివృద్ధి చెందిన సమాజాన్ని నిర్మించగలమని అన్నారు. సైబరాబాద్ పోలీస్ శాఖ నిరంతరం అంకితభావంతో పనిచేస్తుందని సీపీ గారు స్పష్టం చేశారు.ఈ సమావేశంలో అడ్మిన్ డీసీపీ అన్నపూర్ణ, ఎస్బీ డీసీపీ వై.వి.ఎస్. సుధీంద్ర, హెడ్క్వార్టర్స్ డీసీపీ సంజీవ్, అడిషనల్ డీసీపీ షమీర్తో పాటు పలువురు పోలీస్ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

ఖైరతాబాద్ మహాగణపతిని దర్శించుకున్న ఎం.బి. కృష్ణ యాదవ్

హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 17:
గురువారం రోజున ఖైరతాబాద్ మహాగణపతిని దర్శించుకున్న .ఎంబి.కృష్ణ యాదవ్ టీజీవో హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు ఆ

స్వామివారి ప్రత్యేక పూజలు పాల్గొని ఆశీస్సులు తీసుకోవడం జరిగింది.
ఆ విఘ్నేశ్వ రుని కృపతో ప్రతి ఒక్కరి జీవితంలో సుఖశాం తులు, ఆరోగ్యం, ఐశ్వర్యం, విజయాలు కలగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను.

తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ

హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 17:
తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ జిల్లా వైద్య & ఆరోగ్యశాఖ కార్యాలయం సికింద్రాబాద్ లో జిల్లా వైద్య & ఆరోగ్యశాఖ అధికారి డా. పుట్ల శ్రీనివాస్ జాతీయ జెండాను ఆవిష్కరించి గౌరవ వందనం సమర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ 17 తెలంగాణ చరిత్రలో ఒక ముఖ్యమైన రోజని పేర్కొన్నారు. హైదరాబాద్ రాష్ట్రాన్ని భారత యూనియన్లో విలీనం చేయడంలో సర్దార్ వల్లభభాయ్ పటేల్ చూపిన దృఢ సంక ల్పం, నాయకత్వం ,కీలక పాత్రను స్మరించుకుంటూ, నిజాం పాలన నుండి విముక్తి కోసం కృషి చేసిన నాటి వీరుల

త్యాగాలను కొనియాడారు. ప్రజా సంక్షేమం, సమర్థవంతమైన పరిపాలన , ప్రజల ఆరోగ్య రక్షణే లక్ష్యంగా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, సిబ్బంది అం కిత భావంతో పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ ఆఫీసర్లు డా.శ్రీధర్, సీనియర్ పబ్లిక్ హెల్త్ ఆఫీసర్స్, జిల్లా మాస్ మీడి యా అధికారి జక్కుల రాములు,ఆంజనేయులు మలేరియా అధికారి , కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఉప్పర్పల్లిలో ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు

వెలుతురు రాజేంద్రనగర్/ఉప్పర్పల్లి సెప్టెంబర్ 17:
ఉప్పర్పల్లి భారతీయ జనతా పార్టీ కార్యాలయం మరియు ఉప్పర్పల్లి బస్ స్టాండ్ ఆవరణలో తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు బొక్క బాల్ రెడ్డి గారు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించా రు.అనంతరం బొక్క బాల్ రెడ్డి మాట్లాడుతూ... నిజాం నిరంకుశ పాలన నుండి తెలంగాణ ప్రాంతానికి విముక్తి కలిగించేందుకు పోరాడిన వీరుల త్యాగాలు వెలకట్టలేనివని కొనియాడారు. తెలంగాణ విమోచన కోసం ప్రాణాలర్పించిన అమరవీరుల సేవలను స్మరించుకుంటూ, నాటి పోరాట యోధుల

చారిత్రక త్యాగాలను నేటి తరానికి అందించాల్సిన బాధ్యత అందరిపై ఉందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు సులిగే విఠల్, గోనే శ్రీకాంత్ రెడ్డి, ఉప్పిలితి పవన్, పలుగు చెరువు నరేందర్, వనపర్తి భూపాల్, నర్సింగ్ రావు, రమేష్, మహేష్, ప్రవీణ్, బాలసాయి, మద్యపాగ తరుణ్, సద్దుల మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీ గాయత్రిలో వైభవంగా గణేష్ నిమజ్జన వేడుకలు

చౌటుప్పల్ వెలుతురు సెప్టెంబర్ 17:
చౌటుప్పల్ లోని శ్రీ గాయత్రీ జూనియర్ కళాశాలలో గణేష్ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు సాంప్రదాయ దుస్తులు ధరించి వినాయకుడికి పూజలు చేశారు. పూలతో అందంగా అలంకరించిన వాహనం పై వినాయకుడిని ప్రతిష్టించి నిమజ్జన శోభాయాత్ర నిర్వహిం చారు. విద్యార్థులు ఆటపాటలతో సందడి చేశారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ బండారు మయూర్ రెడ్డి మాట్లాడుతూ, ఈ ఉత్సవాలతో విద్యార్థుల్లో ఐకమత్యం, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు పెంపుతాయని తెలి పారు. భారతీయ సంస్కృతి సంప్రదాయాల పట్ల అవగాహన ఏర్పడుతుందని చెప్పారు. కళాశాల కరస్పాండెంట్ భీమిడి సుభాష్ రెడ్డి మాట్లాడు తూ, వినాయక ఉత్సవాలు పర్యావరణం పట్ల విద్యార్థుల్లో అవగాహన కల్పించేందుకు దోహదపడతాయి అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ దయా కర్ అధ్యాపకులు విద్యార్థులు ఉత్సాహంగా నిమజ్జనోత్సవం లో పాల్గొన్నారు.

మండల ఉత్తమ ఉపాధ్యాయురాలిగా వి. శ్వేతకు అవార్డు

- మల్చల్మ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలికి మండల స్థాయి పురస్కారం

జహీరాబాద్వెలుతురు సెప్టెంబర్ 17:
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మండల ఉత్తమ ఉపాధ్యాయురాలిగా మల్చల్మ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు వి.శ్వేత ఎంపికయ్యారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా గురువారం జహీరాబాద్ ఎం.పీ.డీ.ఓ. కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆమెకు అవార్డు ప్రదానం చేశారు. మండల విద్యాధికారి మానయ్య, కాంప్లెక్స్ హెచ్ఎం విఠల్ చేతుల మీదుగా పురస్కారం అందజేసి ఘనంగా సన్మానించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంతో పాటు బోధనలో ప్రతిభకు గుర్తింపుగా ఈ పురస్కారం లభించింది. కార్యక్రమంలో పాఠశాలల ఉపాధ్యాయులు, సీఆర్పీలు పాల్గొని శ్వేతను అభినందించారు.

ఆరుట్ల గ్రామంలో భారత ప్రధాని నరేంద్రమోధీ జన్మదిన వేడుకలు

మంచాల వెలుతురు సెప్టెంబర్ 17:
మంచాల మండలం భారత ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినం సందర్భంగా ఆరుట్ల గ్రామంలో బి జెపి పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు కొత్తపల్లి శేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో పండ్లు పంపిణీ చేసి భా రత ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈకార్యక్రమంలో మంచాల మండలం అధ్యక్షుడు నుకం రాజు ముదిరాజ్ మంచాల సహకార సంఘం డైరెక్టర్ కొంగర జనా ర్ధన్ రెడ్డి మాజీ ఉపసర్పంచ్ పాండాల జంగయ్యగౌడ్ మరియు బీజేపీ నాయకులు కొంగర శేఖర్ రెడ్డి ఆర్ల శ్రీనివాస్ తంగడిపల్లి నరేందర్ గౌడ్ పెద్దిరెడ్డియాదగిరిరెడ్డి అచ్చన

రవి కందాల నరేష్ గుడ్డిమల్ల హరి శ్రీను తదితరులు పాల్గొన్నారు

డీడీ కాలనీలో ఘనంగా హైదరాబాద్ విమోచన దినోత్సవ వేడుకలు..

- పారిశుద్ధ్య కార్మికులకు దుప్పట్లు, స్వీట్ల పంపిని

బషీర్ బాగ్ వెలుతురు 17 సెప్టెంబర్ :
హైదరాబాద్ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకుని అంబర్పేట్ నియోజకవర్గంలోని డీడీ కాలనీ అహోబిలం మఠం చౌరస్తా వద్ద బీజేపీ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. డిడీ కాలనీ శక్తి కేంద్రం ఇంచార్జ్ రాంరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి బీజేపీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి ఓ. శ్రీనివాసరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై జాతీయ జెండాను ఎగురవేశారు.ఈ సందర్భంగా గౌరవ ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ గారి జన్మదిన వేడుకలను పురస్కరించుకుని జీహెచ్ఎంసీ. పారిశుద్ధ్య కార్మికులకు దుప్పట్లు మరియు స్వీట్స్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. హైదరాబాద్ విమోచన దినోత్సవం సందర్భంగా ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని సేవా సంకల్పంతో నెలరోజుల పాటు వివిధ సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. సమాజంలోని అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలవడం, సేవా కార్యక్రమాల ద్వారా

ప్రజలకు సహాయపడటమే తమ లక్ష్యమని తెలిపారు.దేశభక్తి, సామాజిక సేవా స్ఫూర్తిని ప్రజల్లో పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని ఆయన అన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు జగన్,గోవర్ధన్ రెడ్డి, పాండు రంగయ్య,ప్రవీణ్ కుమార్, యోగేష్ గౌడ్,అచ్చినీ,రమేష్, రోహిత్,నాగరాజు మహిళా నాయకులు నీలావతి,కుసుమ మరియు కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

శ్రీ విరాట్ విశ్వకర్మ భగవాన్ యజ్ఞ మహోత్సవ కార్యక్రమం

కుత్బుల్లాపూర్ (వెలుతురు ప్రతినిధి) సెప్టెంబర్ 17:
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జీడిమెట్ల డివిజన్(కుత్బుల్లాపూర్ డివిజన్) పరిధి జీడిమెట్ల గ్రామంలో బ్రహ్మం గారి గుట్ట వద్ద శ్రీ శ్రీ శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రాహ్మేంద్రస్వామి వారి ఆలయం లో శ్రీ విరాట్ విశ్వకర్మ భగవాన్ యజ్ఞ మహోత్సవం సందర్భంగా ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు విచ్చేసి యజ్ఞ మహోత్సవ కార్యక్రమం లో పాల్గొని స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా

కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహా రెడ్డి.ఈ కార్యక్రమం లో కృష్ణమాచారి,సంతోష్ చారి,వెంకటేష్ చారి, శేఖర్ చారి,రాజేష్ చారి,నార్లకంటి దుర్గయ్య,నార్లకంటి ప్రతాప్, నల్లనాగుల్ కృష్ణ,సతీష్ చక్రవర్తి,నాగదీప్ గౌడ్,పాపయ్య దొర, మహేష్, వర్మ, శివ, హేమంత్,వరుణ్ పాల్గొన్నారు.

తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరణ

కుత్బుల్లాపూర్ (వెలుతురు ప్రతినిధి)సెప్టెంబర్ 17:
తెలంగాణ ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి – నిజాంపేట్ సర్కిల్ ఆధ్వర్యంలో శ్రీనివాస్ నగర్ కాలనీ పార్క్ గణేష్ మండపం వద్ద జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్ర మం నిర్వహించారు.నిజాంపేట్ సర్కిల్ కో–కన్వీనర్ మహేష్ గుప్తా ఆధ్వర్యంలో వందేమాతరం ఆలపించి జాతీయ జెండాను ఎగురవేశారు.ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్

అసెంబ్లీ కన్వీనర్ ఆకుల సతీష్, శ్రీనివాస్, మాధవరావు, వెంకటేష్, పలువురు సీనియర్ సిటిజన్స్, స్థానికులు పాల్గొ న్నారు. దేశభక్తి, భక్తి భావాలతో కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

22/A నిషేధిత జాబితా నుంచి కాలనీల స్థలాలను తొలగించాలని మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్‌కు మాజీ ఎమ్మెల్యే శ్రీశైలం గౌడ్ వినతి

కుత్బుల్లాపూర్ (వెలుతురు ప్రతినిధి)సెప్టెంబర్ 17: మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా పరిధిలోని పద్మానగర్, మారుతినగర్ కాలనీలకు చెందిన ఇళ్ల స్థలాలను 22/A ప్రొహిబిటెడ్ జాబితాలో చేర్చిన విషయాన్ని పరిష్కరించాలని కోరుతూ మాజీ ఎమ్మెల్యే శ్రీశైలం గౌడ్ ఆధ్వర్యంలో కాలనీవాసులు జిల్లా కలెక్టర్ మనో చౌదరి ని కలెక్టరేట్ లోని వారి కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ 22/A జాబితాలో చేర్చిన పద్మా నగర్, మారుతినగర్ కాలనీల స్థలాలను పరిశీలించి, న్యాయపరంగా అర్హమైన స్థలాలను నిషేధిత జాబితా నుంచి తొలగించి కాలనీవాసులకు న్యాయం చేయాలని కలెక్టర్‌ను కోరారు. గత ప్రభుత్వ హయాంలో 22/A జాబితాలో చేర్చిన భూముల వివరాలను కూడా పరిశీలించి, అర్హత ఉన్న భూములను జాబితా నుంచి తొలగించాలని కోరారు, అదేవిధంగా గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం 10 సంవత్స రాలలో అన్ని అనుమతులు అన్ని రకాల ఆధారాలు ఉన్నప్పటికీ కాలనీ వాసుల ఇళ్ల స్థలాలను నిషేధిత జాబితాలో పెట్టి అక్రమ వసూళ్లకు పాల్పడ్డారని విమర్శించారు, నిన్న ముఖ్యమంత్రి సైతం అసెంబ్లీలో సానుకూలంగా ప్రకటన చూసి న్యాయమైన స్థలాలను వాటి జాబితా నుండి తొలగించేందుకు కృషి చేస్తామని చెప్పడంతో వారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు తెలిపారు.ఈ విషయంపై కలెక్టర్ మనో చౌదరి సానుకూలంగా స్పందించి, సంబంధిత ఆర్డీవో మరియు ఎమ్మార్వో అధికారులకు ఆ స్థలాల వివరాలను పరిశీలించి అందించాలని ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు.అనంతరం తమ సమస్యపై సానుకూలంగా స్పందించిన మాజీ ఎమ్మెల్యే శ్రీశైలం గౌడ్ కి మరియు జిల్లా కలెక్టర్ మనో చౌదరి కి కాలనీల వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు కృతజ్ఞతలు తెలియపరిచారు.ఈ కార్యక్రమంలో పద్మానగర్, మారుతినగర్ కాలనీల సంక్షేమ సంఘాల సభ్యులు, కాలనీవాసులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

తిమ్మాపూర్ లో ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు

తిమ్మాపూర్ వెలుతురు సెప్టెంబర్ 17: తిమ్మాపూర్ మండల బిజెపి శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. తిమ్మాపూర్ మండలం అలుగునూరు పరిధిలోని 134 పోలింగ్ బూత్ అధ్యక్షులు చిందం అంజి ఆధ్వర్యంలో నిర్వహించిన తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకల్లో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర, మండల అధ్యక్షులు చింతం శ్రీనివాస్ , నాయకులు ఓదెలు పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ తెలంగాణ విమోచన కోసం ప్రాణాలర్పించిన అమరుల త్యాగాలను స్మరించు కున్నారు. రజాకారుల పాలన తెలంగాణకు విముక్తి లభించి న సెప్టెంబర్ 17 చారిత్రక ప్రాముఖ్యతను ఈ సంద ర్భంగా వక్తలు వివరించారు. దేశ సమైక్యత కోసం సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసిన సాహసోపేతమైన పోరాటాన్ని కొని యాడారు. తెలంగాణ అమరులకు ఘన నివాళులు అర్పించారు.

ఘనంగా ప్రధాని నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలు...

తిమ్మాపూర్ మండల అధ్యక్షులు చింతం శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రధాని మోదీ జన్మదిన వేడుకలను తిమ్మాపూర్ మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి నాయకులు ప్రధానికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మోదీ దూరదృష్టి గల నాయకత్వంలో భారతదేశం ప్రపంచ దేశాల సరసన అగ్రగామిగా నిలుస్తోందని నాయకులు ప్రశంసించారు. పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. అలాగే అల్గునూరు చౌరస్తాలో లో ప్రధాని మోదీ జన్మదినం వేడుకలను ఘనంగా నిర్వహించారు. చౌరస్తాలో భారీ ఎత్తున టపాసులు పేల్చి , కేక్ కటింగ్ చేసి , స్వీట్లు పంపిణీ చేశారు. ఈ వేడుకలలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇనుకొండ నాగేశ్వర్

రెడ్డి, బిజెపి జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర, మాజీ మండలాధ్యక్షులు సుగుర్తి జగదీశ్వర చారి , మండల ప్రధాన కార్యదర్శి గొట్టేముక్కుల తిరుపతిరెడ్డి , బీజేవైఎం అధ్యక్షులు గడ్డం అరుణ్ , శ్రీనివాస్ రెడ్డి , బూట్ల శ్రీనివాస్ , మోహన్ , ఓదేలు , 8వ డివిజన్ కాంటెస్ట్ కార్పొరేటర్ తోర్తి సంతోష్, కన్వీనర్ వెల్పుల నరేష్ , బుర్ర నరేష్ గౌడ్ , ముంజ ప్రశాంత్ గౌడ్ , బుర్ర మహేందర్ , ఉప్పు శేఖర్ , కర్లే వినయ్ , లింగమూర్తి , దాసం ప్రకాష్ , మనీ పాల్గొన్నారు.

ఘనంగా ప్రధాని నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలు

- **కిసాన్‌నగర్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నోట్‌బుక్స్, పెన్నుల పంపిణీ..**

కరీంనగర్ వెలుతురు సెప్టెంబర్ 17: భారత దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలను పురస్కరించుకుని కరీంనగర్ నగరపాలక సంస్థ 29వ డివిజన్ కార్పొరేటర్ సోమిడి వేణు ప్రసాద్ ఆధ్వర్యంలో కిసాన్‌నగర్‌లోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నోట్‌బుక్స్ పెన్నులను పంపిణీ చేశారు. విద్యార్థులకు ఉత్సాహాన్ని నింపేలా ఈ సేవా కార్యక్రమం కొనసాగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన నగర మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు లు మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్ర మోదీ దేశాభివృద్ధికి, పేదల సంక్షేమానికి అంకితమై పనిచేస్తున్నారన్నారు. సమాజంలో వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి, విద్యారంగ బలోపేతానికి ప్రధాని మోదీ తీసుకుంటున్న చొరవ ఎంతో స్ఫూర్తిదాయకమని కొనియాడారు. పుట్టినరోజు వేడుకలను కేవలం ఆర్భాటాలకు పరిమితం చేయకుండా, విద్యార్థులకు అవసరమైన నోట్‌బుక్స్, పెన్నులు పంపిణీ చేయడం ద్వారా కార్పొరేటర్ సోమిడి వేణు ప్రసాద్ గొప్ప సేవాభావాన్ని చాటు కున్నారని ప్రశంసించారు. విద్యార్థులు చిన్నతనం నుంచే లక్ష్యాలను ఏర్పరచుకుని కష్టపడి చదువుకోవాలని, దేశ భవిష్యత్తులో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు బోయినపల్లి ప్రవీణ్ రావు , కార్పొరేటర్ ఏపీపీ చంద్ర బీజేపీ నాయకులు బండిపల్లి సంజీవ్, గాలి సురేష్, సతీష్, నాగేంద్ర, మధు, రాజు, భాను, శేషిధర్, వేణు, పవన్, సాయి వర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రధాని మోడీ జన్మదినోత్సవం.. ఘనంగా 'ఆశీర్వాద దీపం' కార్యక్రమం..

- **కపిల్ బాల కుటీర్లో విద్యార్థుల తో కలిసి ఆశీర్వాద దీపం వెలిగించిన బీజేపీ జిల్లా అధ్యక్షుడు సాయిని మల్లేశం**

కరీంనగర్ వెలుతురు సెప్టెంబర్ 17: దేశ ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినాన్ని పురస్కరిం చుకుని బిజెపి జిల్లా శాఖ ఆధ్వర్యంలో కరీంనగర్లోని బాల కుటీర్ లో విద్యార్థుల సమక్షంలో గురువారం రాత్రి 7 గంటలకు చేపట్టిన 'ఆశీర్వాద దీపం' కార్యక్రమం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన బీజేపీ జిల్లా అధ్యక్షుడు సాయిని మల్లేశం కపిల్ బాల కుటీర్ విద్యార్థుల తో కలిసి ప్రత్యేకంగా 'ఆశీర్వాద దీపం' వెలిగించారు. ఈ సందర్భంగా సాయిని మల్లేశం మాట్లాడుతూ దేశ ప్రధానిగా నరేంద్ర మోడీ అందిస్తున్న అంకితభావంతో కూడిన సేవలను, పేదల సంక్షేమం కోసం అమలు చేస్తున్న విప్లవాత్మక పథకాలను ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. దేశ ప్రజల శ్రేయస్సు కోసం నిరంతరం శ్రమిస్తున్న ప్రధాని మోడీ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, దేశానికి మరింత కాలం సేవలందించాలని ఆకాంక్షిస్తూ, ఆ దిశలోనే ఆ భగవంతున్ని వేడుకుంటూ ఆశీర్వాద దీపం కార్యక్రమాన్ని నిర్వహించినట్టు తెలిపారు. ఈ బాల కుటీర్ విద్యార్థులకు స్వీట్లు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు గుజ్జ శ్రీని వాసరావు, గుంజేటి శివ , ఆడిచర్ల రాజు , ఈస్ట్ జోన్ అధ్యక్షులు అవదుర్తి శ్రీనివాస్ , కచ్చకాయల రాజు , శశి, జీపు సత్యం, కార్పొరేటర్ సత్యవతి , మునీందర్, బల్బీర్ సింగ్ , పాశం తిరుపతి పాల్గొన్నారు

బీఆర్ఎస్ భూదోపిడీని ప్రస్తావించింది డీల్ కోసమే

- **6 గ్యారంటీలను పక్కదారి పట్టిస్తున్నరు**
- **కాచిగూడ 'ఆశీర్వాద దీపం' కార్యక్రమంలో పాల్గొన్న బండి సంజయ్**
- **భారీ ఎత్తున హాజరై దీపం వెలిగించి మోదీ నిండు నూరేళ్లు ప్రజా సేవలో తరలిం చాలని ప్రార్థన**

హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 17: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిండు అసెంబ్లీలో బీఆర్ఎస్ భూదోపిడీని ప్రస్తావించింది ఓపెన్ డీల్ కోసమేనని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సంచలన ఆరోపణలు చేశారు. యూపీ ఎన్నికల నేపథ్యంలో ఏఐసీసికి ఈఎంఐ కట్టాల్సిన సమయం రావడంతో బీఆర్ఎస్ కు ఓపెన్ ఆఫర్ ఇచ్చారని చెప్పారు. కేసీఆర్ కుటుంబంసహా బీఆర్ఎస్ నేతల భూదందాకు సంబంధించి అన్ని ఆధారాలు ప్రభుత్వం వద్ద ఉన్నాయని ముఖ్యమంత్రే అసెంబ్లీలో ప్రకటిం చారని చెప్పారు. అట్లాంటప్పుడు వెంటనే భూదోపిడీదా రులను అరెస్ట్ చేసి చర్యలు తీసుకోకుండా స్పెషల్ ఎంక్వైరీ కమిషన్ పేరుతో జాప్యం చేయడమెందుకని ప్రశ్నించారు. కేసీఆర్ పుట్టుకతోనే వందల ఎకరాల యజమాని అంటూ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై తీవ్రస్థాయిలో తప్పుపట్టారు. ''కే సీఆర్ పుట్టకతోనే వందల ఎకరాల యజమాని అయితే... 2004 ఎన్నికల అఫిడవిట్ లో ఎకరా భూమి కూడా లేదని ఎన్నికల కమిషన్ కు ఎందుకు అఫిడవిట్ సమర్పించారు'' అని ప్రశ్నించారు. కేసీఆర్ పుట్టకతో భూ యజమాని కాదని, చిన్నప్పుడే పుస్తెల తాడు దొంగతనం చేసిన చరిత్ర ఆయన కుందని అన్నారు. యువజన కాంగ్రెస్ లో రాష్ట్ర ఉపాధ్య క్షుడిగా కేసీఆర్ సమయంలో అక్రమ పాస్ పోర్టుల దందా చేస్తే కేసులు నమోదయ్యాయని, ఆనాడు యూత్ కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడిగా ఉన్న గులాంనబీ ఆజాద్ కేసీఆర్ ను సస్పెండ్ చేసేందుకు సిద్ధమైతే.. అప్పటికప్పుడు టీడీపీలో చేరిన మోసగాడు కేసీఆర్, ఇందుకు వీహెచ్ (వి.హనుమం తరావు) సజీవ సాక్ష్యమని చెప్పారు. గురువారం రోజున ప్రధాని నరేంద్రమోదీ 76వ జన్మదినోత్సవాన్ని పురస్కరిం చుకుని హైదరాబాద్ కాచిగూడ రైల్వే స్టేషన్ వద్ద బీజేపీ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు లంకల దీపక్ రెడ్డి ఆధ్వర్యంలో ''ఆశీర్వాద దీపం'' కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా హాజరైన బండి సంజయ్ వందలాది మంది కార్యకర్తలతో కలిసి 'ఆశీర్వాద దీపం' వెలిగించి మోదీ నిండు నూరేళ్లు ప్రజాసేవలో కొనసాగేలా భగవంతుడు ఆశీస్సులు అందించాలని వేడుకున్నారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతమ్ రావు, సీనియర్ నేతలు చింతల రామచంద్రారెడ్డి, డాక్టర్ గంగిడి మనోహర్ రెడ్డి, శ్రీవర్ధన్ రెడ్డి, బద్దం మహిపాల్ రెడ్డి తదిత రులతో కలిసి పాల్గొన్నారు. ఈసందర్భంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ మాట్లాడారు. ముఖ్యాంశాలు...ప్రపంచం మెచ్చిన మహానేత, ప్రధాని నరేంద్రమోదీ నిండు నూరేళ్లు ప్రజాసేవలో కొనసాగాలని భగవంతుడిని ప్రార్థిస్తూ ఈరోజు మనందరం 'ఆశీర్వాదం దీపం' వెలగించడం చాలా సంతో షంగా ఉంది. రాష్ట్ర ముఖ్యమంత్రి నిండు అసెంబ్లీలో కేసీఆర్ కుటుంబంసహా 8 మంది ఎమ్మెల్యేల భూదోపిడీపై గంటసేపు మాట్లాడారు. అన్ని ఆధారాలున్నాయని చెబుతున్నారు. మాట్లాడితే సిట్, సెట్ అంటున్నడు. కేరళ ఎన్నికల సమయంలో రాష్ట్రానికి చెందిన ఒక మంత్రి సీఎంకు తెలియకుండా హైకమాండ్ కు కప్పం కట్టి వచ్చాడట. దీంతో భయపడ్డ సీఎం తన సీటుకు ఎక్కడ ఎసరు వస్తోందోననే భయంతో ఠంచన్ గా ఏఐసీసికి కప్పం కడుతున్నడు. ఆ డబ్బుల కోసమే ఇప్పుడు భూ భాగోతాన్ని తెరమీదకు తెచ్చి డీల్ స్టార్ట్ చేసిండు. సిట్ సెట్ అని అంటున్నడు. యూపీ ఎన్నికలొస్తున్నయ్. కప్పం కట్టాలని తొందరగా డీల్ చేసుకో వాలని సీఎం బీఆర్ఎస్ నేతలకు ఆఫర్ ఇస్తున్నడు.బీఆర్ఎస్ నేతలేమో కేసీఆర్ పుట్టినప్పుడే వందల ఎకరాల యజమాని అని మాట్లాడుతున్నరు. నేనడుగుతున్నా... నిజంగా కేసీఆర్ పుట్టినప్పుడే వందల ఎకరాల యజమాని అయితే 2004 ఎన్నికల సమయంలో తనకు ఎకరం భూమి కూడా లేదని ఎలక్షన్ కమిషన్ కు అఫిడవిట్ ఎందుకిచ్చినట్లు? ఎన్నికల కమిషన్ ను మోసం చేసిన మిమ్ముల్ని ఏం చేయాలి? మీకు ఆనాడు ఎకరా భూమి లేదు. మరి ఇయాళ వేల ఎకరాల భూములెలా వచ్చాయి?కేసీఆర్ చిన్నప్పుడు పుస్తెలతాడు కొట్టేసి దెబ్బలు తిన్నాడని చాలా మంది నేతలు నాకు చెప్పారు. కేసీఆర్ కొడుకు కేటీఆర్ అసలు పేరు అజయ్ రావు. టీడీపీలో ఎమ్మెల్యే టిక్కెట్ రాదని తెలిసి ఆనాడు ఎన్టీఆర్ వద్దకు పోయి తారక రామారావు పేరు పెట్టానని చెప్పుకుని టిక్కెట్ తెచ్చుకున్నడు. ఇదీ కేసీఆర్ చరిత్ర.ము ఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిన్న అసెంబ్లీలో సిగ్గు లేకుండా నిజాం గొప్పోడని పొగిడారు. నేను అడుగుతున్నా... ''ఆనాడు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంది. నాటి ప్రధాని నెహ్రూ ఆధ్వర్యంలో సర్దార్ పటేల్ ఆర్మీని పంపి నిజాం మెడలు వంచి తెలంగాణకు విమోచన కల్పించింది కదా? మరి నిజాం గొప్పోడైతే ఆర్మీని పంపి రజాకార్లను ఎందుకు తరిమి కొడతారు? నిజాం గొప్పోడైతే నెహ్రూ, పటేల్ చేసింది తప్పా? సీఎం సమాధానం చెప్పాలి. వీరబైరాన్ పల్లి, పరకాల, గుండ్రాంపల్లి, నిర్మల్ వెయ్యి ఊడల మర్రి వద్ద వందల మందిని నిజాం చంపించారు. బొట్టు పెట్టుకుంటే చంపించారు. హిందువులు పెళ్లిళ్లు చేసుకోవద్దని ఫత్వా జారీ చేశారు. తెలంగాణ బాగుపడతని భావిస్తున్నరు. తెలంగాణలో డబుల్ ఇంజన్ సర్కార్ వస్తేనే ఇది సాధ్యమై తదని జనం నిర్ణయానికొచ్చారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రజలందరినీ కోరుతున్నా... అందరికీ ఇచ్చారు అధికారం.. ఈసారి బీజేపీకి ఇవ్వండి అవకాశం. అందుకోసం ప్రతి బీజేపీ కార్యకర్త సంకల్పం తీసుకుని బీజేపీని అధికారంలోకి తీసుకురావడానికి కష్టపడి పనిచేయాలని కోరుతున్న.

పుస్తెమెట్టెలు స్వర్ణకారులే విక్రయించే ఫైల్ పైనే మొదటి సంతకం: కల్వకుంట్ల కవిత

హైదరాబాద్, వెలుతురు, సెప్టెంబర్ 17: విశ్వకర్మలకు భూములు లేక పోవడంతో భూమిలేని వర్గాలకు భూమి పంపిణీ చేయాలనే ఉద్దే శంతో 'భూలక్ష్మీ' పథకాన్ని రూ పొందించామని చెప్పారు. భూలక్ష్మీ పథకానికి మారోజు వీరన్న, ప్రొఫెసర్ జయశంకర్, శ్రీకాంత చారి స్ఫూర్తి అని కవిత పేర్కొ న్నారు. ప్రొఫెసర్ జయశంకర్ తన కు తండ్రి తర్వాత తండ్రి లాంటి వారని, ఆయన ఫొటో లేకుండా తమ పార్టీ కార్యక్రమం జరగదని అన్నా రు.విశ్వకర్మల కష్టాలను అర్థం చేసుకున్న బిడ్డగా తనను ఆశీ ర్వదించాలని ఆమె కోరారు. ప్రభు త్వాలు పట్టించుకోకపోయినా నా లుగు దశాబ్దాలుగా విశ్వకర్మ జయంతిని కుల పెద్దలు ఘనంగా నిర్వహించడం అభినందనీయమ న్నారు. విశ్వకర్మ జయంతి కార్య క్రమంలో పాల్గొనడం తన పూర్వ జన్మ సుకృతంగా భావిస్తున్నానని కల్వకుంట్ల కవిత పేర్కొన్నారు.

తహసీల్దార్‌పై అసత్య ఆరోపణలు చేస్తే సహించేది లేదు

- **ఆధారాలు లేకుండా ఆరోపణలు చేయడం మానుకోవాలి**
- **రైతు దేవరి సాయిలు హెచ్చరిక**

వెలుతురు నారాయణఖేడ్ సెప్టెంబర్ 17 : సంగారెడ్డి జిల్లా :– నారాయణఖేడ్ నియోజకవర్గం నిజాంపేట్ తహసీల్దార్ కార్యాలయంపై కొందరు చేస్తున్న ఆరోపణలపై బాచేపల్లి గ్రామానికి చెందిన రైతు దేవరి సాయిలు, నిజాంపేట గ్రామానికి చెందిన కడవత్ కిషన్, పోచయ్యలు తీవ్రంగా స్పందించారు. ఆధారాలు లేకుండా అధికారులపై బురదజల్లడం, ప్రజల్లో అపోహలు సృష్టించడం సరికాదని ఆయన మండిపడ్డారు. తహసీల్దార్ కార్యాలయంలో అధికారులు ప్రజలకు అందుబాటులో ఉంటూ, సమస్యలను పరిష్కరించేందుకు పనిచేస్తున్నారని తెలిపారు. ప్రజా సమస్యల పేరుతో కొందరు వ్యక్తిగత ఆరోపణలు చేయడం, కార్యాలయ ప్రతిష్ఠను దెబ్బతీసేలా వ్యవహరించడం తగదన్నారు.నిజంగా అవకతవకలు జరిగితే ఆధారాలతో ఉన్నతాధికా రులకు ఫిర్యాదు చేయాలని.. అంతే తప్ప నోటికొ చ్చినట్లు ఆరోపణలు చేయడం మానుకోవాలని హితవు పలికారు. ప్రభుత్వ ఉద్యోగులపై నిరాధార ఆరోపణలు చేస్తే వారి మనోభావాలు దెబ్బతినడంతో పాటు ప్రజల్లో కూడా తప్పుడు సంకేతాలు వెళ్తాయని పేర్కొన్నారు.ప్ర జలకు సేవ చేయాల్సిన అధికారులను వివాదాల్లోకి లాగి కార్యాలయాలపై అపోహలు సృష్టించడం వెనుక ఉన్న ఉద్దేశాలను ప్రజలు గమనించాలని ఆయన అన్నారు. ఆరోపణలకు ఆధారాలు ఉంటే బయట పెట్టాలి.. లేకపోతే అసత్య ప్రచారాలకు స్వస్తి పలకాలి అని దేవరి సాయిలు స్పష్టం చేశారు.

డిసెంబర్ నుంచి హైదరాబాద్ లో హార్వర్డ్ యూనివర్సిటీ ఎగ్జిక్యూటివ్ ఎడ్యుకేషన్ కోర్సు

.ఎంసీఆర్ హెచ్ ఆర్డీలో నిర్వహించిన భేటీలో యూకే హౌస్ ఆఫ్ లార్డ్స్ సభ్యుడు కరణ్ బిలిమోరియా, బ్రిటిష్ కౌన్సిల్ డైరెక్టర్ జనక పుష్పనాథన్, చార్టర్డ్ అసోసియేషన్ ఆఫ్ బిజినెస్ స్కూల్స్ సీఈఓ ఫ్లోరా హామిల్టన్, బ్రిటిష్ డిప్యూటీ హైకమిషనర్ ప్రతినిధులతో సహా 30 మంది వివిధ యూకే యూనివర్సిటీ ప్రతినిధులతో సీఎం సమావేశ మయ్యారు.ఈ సందర్భంగా వివిధ యూకే బిజినెస్ స్కూల్స్ కు సంబంధించిన డీన్లు, ఉన్నత స్థాయి అధికారులతో చర్చిస్తూ, విశ్వవిద్యాలయాలకు అవసరాలకు తగ్గట్టు అన్ని రకాలుగా రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. ఎంఐటీ, పర్డ్యూ వంటి పలు ఐవీ లీగ్ యూనివర్సిటీలు హైదరాబాద్ లో ఆఫ్ షోర్ క్యాంపస్ ఏర్పాటు ప్రక్రియ మొద లైందన్నారు.విదేశీ విద్యాసంస్థల రాకతో స్థానిక విశ్వవిద్యా లయాలు, పరిశ్రమలతో కలిసి పనిచేయడానికి, ఇక్కడే పరిశో ధనలు చేపట్టడానికి దోహదపడుతుందన్నారు. యూకే బిజినెస్ స్కూల్స్ తెలంగాణలో ఏర్పాటైతే ప్రపంచ స్థాయి కార్పొరేట్ వ్యాపార సంస్థలు రాష్ట్రం వైపు చూస్తాయని అన్నారు.అదే సమయంలో రాష్ట్ర విద్యార్థులు, అధ్యాపకులకు అంతర్జాతీయ సంస్థలు, అంతర్జాతీయ అనుభవం, ప్రపంచ స్థాయి అవకాశాలు అందుబాటులో ఉంటాయన్నారు. ఈ దిశగా హార్వర్డ్, ఎంఐటి, లండన్ విశ్వవిద్యాలయం, వర్జీని యా టెక్, నార్త్ఈస్టర్న్ విశ్వవిద్యాలయం వంటి అనేక ప్రముఖ అంతర్జాతీయ విశ్వవిద్యాలయాలతో ఎగ్జిక్యూటివ్ ప్రోగ్రామ్‌లు, డ్యూయల్ డిగ్రీ కోర్సులు, అధ్యాపకుల శిక్షణ, పరిశోధన వంటి రంగాల్లో భాగస్వామ్యాలు ప్రారంభించవ చ్చన్నారు. .మారుతున్న మార్కెట్ అవసరాలకు అనుగుణంగా యువతకు అత్యాధునిక నైపుణ్య శిక్షణ అందించేందుకు భారత్ ఫ్యూచర్ సిటీలో యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేస్తున్నట్టు వివరించారు. అత్యంత ప్రతిష్టాత్మకంగా అభివృద్ధి చేస్తున్న భారత్ ఫ్యూచర్ సిటీని దాదాపు 30,000 ఎకరాల విస్తీర్ణంలో, దేశంలోనే మొట్టమొదటి నెట్–జీరో గ్రీన్‌ఫీల్డ్ స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దుతు న్నామన్నారు. అక్కడ ఎడ్యుకేషన్ హబ్ ఏర్పాటుతో భావిత రాలకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని చెప్పారు.డి సెంబర్ లో అక్కడ నిర్వహించనున్న ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ 2026కు బృందానికి ఆహ్వానం పలికారు. దావోస్ లో నిర్వహించే వరల్డ్ ఎకనా మిక్ ఫోరమ్ తరహాలో ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ ను ప్రతిష్టాత్మకంగా నిర్వ హిస్తున్నామన్నారు. ఫ్యూచర్ సిటీలో భారీ పెట్టుబడులు పెట్టేందుకు ప్రపంచ అగ్రగామి సంస్థలు ముందుకొ స్తున్నాయి. టీసీఎస్ 70 వేల కోట్లతో దేశంలోనే అతిపెద్ద ఏఐ డేటాసెంటర్ నిర్మించనుంది. లక్ష కోట్ల పెట్టుబడితో అమెజాన్ ఇప్పటికే డేటాసెంటర్ నిర్మాణం చేపట్టిందన్నారు.

ప్రపంచంలోనే మేటి విశ్వవిద్యాలయాలు, ఫా ర్ఛ్యూన్–500 కంపెనీలు తెలంగాణాలో ఉండే విధంగా అడు గులు వేస్తున్నామన్నారు. నర్సరీ నుంచి ఉన్నత విద్య వరకు, అలాగే ఐటీఐలు, పాలిటెక్నిక్ కాలేజీలు, స్కిల్స్ యూనివర్సిటీల ద్వారా యువతలో నైపుణ్యాలను పెంపొం దించడం, తెలంగాణ పబ్లిక్ స్కూళ్లు, యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూని వర్సిటీ వంటి వాటి ద్వారా విద్యా వ్యవస్థను సమూలంగా మార్చడమే ప్రభుత్వ ఉద్దేశమని వివరించారు.2047 నాటికి తెలంగాణను మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా, 2034 నాటికి 1 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చా లన్న లక్ష్యం గురించి ప్రస్తావించారు.

ఎంసీఆర్ హెచ్ ఆర్డీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారితో యూకే బిజినెస్ స్కూల్స్ బృందం భేటీ తెలంగాణలో విదేశీ విద్యాలయాల ఏర్పాటుకు భారీ ఆసక్తి నెలకొన్న నేపథ్యంలో యూకే విశ్వవి ద్యాలయాల ఏర్పాటు వేగవంతం చేసే ప్రక్రియపై చర్చ భారత్ ఫ్యూచర్ సిటీ, యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సి టీలపై యూకే బృందానికి వివరించిన అధికారులు హాజరైన యూకే హౌస్ ఆఫ్ లార్డ్స్ సభ్యుడు కరణ్ బిలిమోరియా, బ్రిటిష్ కౌన్సిల్ డైరెక్టర్ జనక పుష్పనాథన్, చార్టర్డ్ అసోసి యేషన్ ఆఫ్ బిజినెస్ స్కూల్స్ సీఈఓ ఫ్లోరా హామిల్టన్, బ్రిటిష్ డిప్యూటీ హైకమిషనర్ ప్రతినిధులతో సహా 30 మంది వివిధ యూకే యూనివర్సిటీ ప్రతినిధులుసమావేశంలో పాల్గొన్న ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, స్పెషల్ చీఫ్ సెక్రటరీ జయేష్ రంజన్, సీఎం ముఖ్య కార్యదర్శి ఎన్. శ్రీధర్, ఉన్నతాధికారులు

ప్రజల సంక్షేమం, రాష్ట్రాభివృద్ధికే మా తొలి ప్రాధాన్యత

- అభివృద్ధిలో ముందంజలో మెదక్
- మెదక్ సమగ్ర అభివృద్ధికి ప్రత్యేక చర్యలు
- ప్రజాపాలన దినోత్సవ వేడుకల్లో మంత్రి వివేక్ వెంకటస్వామి

మెదక్, వెలుతురు సెప్టెంబర్ 17:

ప్రజల సంక్షేమం, రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని శక్తి , గనుల శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు. తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా మెదక్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన వేడుకల్లో మంత్రి పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం జరుపుకుంటున్న శుభసందర్భంగా రాచరిక వ్యవస్థ నుంచి ప్రజాపాలన వ్యవస్థ ఆవిర్భావానికి కృషి చేసిన తెలంగాణ సాయుధ, రైతాంగ పోరాట యోధులు, అమరవీరులు, స్వాతంత్ర్య సమరయోధులందరికీ మంత్రి జోహార్లు అర్పించారు. సెప్టెంబర్ 17 తెలంగాణ చరిత్రలో కీలకమైన రోజ అని అన్నారు. హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్‌లో విలీనమై ప్రజాపాలనకు నాంది పలికి 78 సంవత్సరాలు పూర్తిచేసుకుని 79వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా జిల్లా ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు.

స్వేచ్ఛ, స్వాతంత్ర్యం, ప్రజాస్వామ్యం కోసం ఈ గడ్డపై అనేక మంది త్యాగాలు చేశారని మంత్రి గుర్తుచేశారు. 1947 ఆగస్టు 15న దేశమంతా స్వాతంత్ర్య వేడుకల్లో మునిగితేలుతున్న సమయంలో హైదరాబాద్ సంస్థాన ప్రజలు మాత్రం నిజాం రాచరిక పాలనకు వ్యతిరేకంగా స్వేచ్ఛ కోసం పోరాటం కొనసాగించారని తెలిపారు. హైదరాబాద్ సంస్థానం స్వతంత్రంగా ఉంటుందని నిజాం ప్రకటించి రాచరిక పాలనను కొనసాగించేందుకు ప్రయత్నించారని పేర్కొన్నారు.రాచరిక వ్యవస్థకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో తొలి అమరుడైన దొడ్డి కొమురయ్య స్ఫూర్తితో తెలంగాణ సాయుధ, రైతాంగ పోరాటం మరింత తీవ్రతరమైందన్నారు. చాకలి ఐలమ్మ, మల్లు స్వరాజ్యం, ఆరుట్ల కమలాదేవి వంటి మహిళా యోధులు పోరాటంలో కీలక పాత్ర పోషించారని కొనియాడారు. బండి యాదగిరి రచించిన 'బండెనక బండి కట్టి పదహారు బండ్లు కట్టి' వంటి గేయాలు ప్రజల్లో పోరాట స్ఫూర్తిని నింపాయని చెప్పారు.నాటి ప్రధానమంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ, కేంద్ర హోంమంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ కృషితో 1948 సెప్టెంబర్ 17న హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్‌లో విలీనమైందని మంత్రి తెలిపారు. ప్రజల త్యాగాలు, పోరాటాల ఫలితంగానే ప్రజాస్వామ్య పాలనకు మార్గం సుగమమైందన్నారు.

48 గంటల్లోనే సంక్షేమానికి శ్రీకారం

ప్రజా ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల్లోనే అభయహస్తం హామీల అమలుకు శ్రీకారం చుట్టిందని మంత్రి వివేక్ వెంకటస్వామి తెలిపారు. ఇందిరమ్మ గ్రామసభలు నిర్వహించి ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించి వివిధ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నట్లు చెప్పారు. మహిళలు, రైతులు, పేదలు, విద్యార్థులు, కార్మికులు, యువతతో పాటు అన్ని వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.

మహిళలకు ఉచిత ప్రయాణం..
గృహజ్యోతితో జీరో బిల్లులు

మెదక్ జిల్లాలో మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఇప్పటి వరకు 4.73 కోట్ల ఉచిత ప్రయాణాలు కల్పించామని మంత్రి తెలిపారు. దీని ద్వారా రూ.171.04 కోట్ల ప్రయోజనం మహిళలకు అందిందన్నారు.గృహజ్యోతి పథకం కింద జిల్లాలో 1,29,756 విద్యుత్ వినియోగదారులకు 200 యూనిట్ల వరకు జీరో బిల్లులు జారీ చేసి, రూ.113.80 కోట్ల సబ్సిడీని ప్రభుత్వం అందించినట్లు వెల్లడించారు.

రైతులకు అండగా ప్రభుత్వం

రైతు భరోసా కింద వానాకాలం 2026లో మెదక్ జిల్లాలో 2,66,674 మంది రైతుల ఖాతాల్లో రూ.222.69 కోట్ల పెట్టుబడి సాయం జమ చేసినట్లు మంత్రి తెలిపారు.ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో వరికి ప్రత్యామ్నాయంగా కంది, పెసలు, మినుములు, సోయాబీన్, మొక్కజొన్న, ఆముదం, కూరగాయలు, ఆయిల్‌పామ్ తదితర పంటలను 28,933 ఎకరాల్లో సాగు చేసినట్లు చెప్పారు. రైతులు ప్రత్యామ్నాయ పంటల వైపు మళ్లేలా ప్రభుత్వం ప్రోత్సహిస్తోందన్నారు.

రూ.1,116 కోట్లతో ధాన్యం కొనుగోళ్లు

యాసంగి 2025–26 సీజన్‌లో రైతులకు కనీస మద్దతు ధర కల్పించేందుకు జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు మంత్రి తెలిపారు. 1,00,344 మంది రైతుల నుంచి 4,25,305 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి ఇప్పటి వరకు రూ.1,116.06 కోట్లు చెల్లించినట్లు వెల్లడించారు.

పేదలకు మెరుగైన వైద్యం

రాజీవ్ ఆరోగ్యశ్రీ వైద్య పరిమితిని రూ.10 లక్షలకు పెంచడం ద్వారా మెదక్ జిల్లాలో 40,351 మంది పేదలు వైద్య సేవలు పొందారని మంత్రి తెలిపారు. ఇందుకోసం ప్రభుత్వం రూ.114.07 కోట్లు ఖర్చు చేసిందన్నారు. మెదక్‌లో కొత్త మెడికల్, నర్సింగ్ కళాశాలలను ఏర్పాటు చేశామని, మెడికల్ కళాశాల భవనానికి రూ.180 కోట్లు, నర్సింగ్ కళాశాల భవనానికి రూ.26 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు.

విద్యకు పెద్దపీట

మెదక్ జిల్లాలో విద్యా రంగాన్ని బలోపేతం చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టిందని మంత్రి తెలిపారు. కార్పొరేట్ స్థాయి విద్యను అందించేందుకు రెండు తెలంగాణ పబ్లిక్ స్కూళ్లను మంజూరు చేసి, వాటి నిర్మాణానికి సుమారు రూ.20 కోట్లు ఖర్చు చేస్తున్నామని చెప్పారు.రామాయంపేటలో 20 ఎకరాల్లో రూ.200 కోట్ల అంచనా వ్యయంతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్‌ను ఏర్పాటు చేస్తున్నామని, ఇందులో 2,500 మంది విద్యార్థులకు వసతి కల్పించనున్నట్లు తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలను మరింత అభివృద్ధి చేస్తున్నామని, ప్రభుత్వ పాఠశాలల్లో అల్పాహారం అందిస్తున్నామని మంత్రి చెప్పారు.

ఇందిరమ్మ ఇళ్లకు రూ.484 కోట్లు

ఇందిరమ్మ ఇళ్ల పథకం తొలి, రెండో విడతల్లో మెదక్ జిల్లాకు 9,682 ఇళ్లు మంజూరయ్యాయని మంత్రి తెలిపారు. ఇందుకోసం రూ.484.10 కోట్ల బడ్జెట్ కేటాయించగా, నిర్మాణ పురోగతి ఆధారంగా 6,483 మంది లబ్ధిదారుల ఖాతాల్లో ఇప్పటి వరకు రూ.177.08 కోట్లు జమ చేసినట్లు వివరించారు.

రూ.500కే గ్యాస్.. ఉచిత సన్నబియ్యం

మెదక్ జిల్లాలో 1,27,040 మంది వినియోగదారులకు ఒక్కొదానికి 500 రూపాయల చొప్పున 8,64,388 ఎల్పీజీ సిలిండర్లు అందించామని మంత్రి తెలిపారు. ఇందుకోసం రూ.26.14 కోట్ల సబ్సిడీని ప్రభుత్వం భరించింద న్నారు.ఆగస్టు, సెప్టెంబర్, అక్టోబర్ నెలలకు 2,42,353 కుటుంబాలకు 15,033 మెట్రిక్ టన్నుల సన్న బియ్యాన్ని ఉచితంగా పంపిణీ చేసినట్లు చెప్పారు. జిల్లాలో 28,582 కొత్త రేషన్ కార్డులు మంజూరు చేసి, 1,06,448 మంది కొత్త సభ్యులను కార్డుల్లో చేర్చినట్లు తెలిపారు.

మహిళా సంఘాలకు ప్రోత్సాహం

మహిళా స్వయం సహాయక సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని మంత్రి తెలిపారు. ఇందిరా మహిళా శక్తి భవన్ నిర్మాణానికి రూ.5 కోట్లు కేటాయించి పనులు ప్రారంభించినట్లు చెప్పారు.2026–27 ఆర్థిక సంవత్సరానికి 150 యూనిట్లకు రూ.4.50 కోట్ల రుణ లక్ష్యం నిర్దేశించగా, ఇప్పటి వరకు 55 యూనిట్లకు రూ.1.31 కోట్ల రుణాలను అందించినట్లు తెలిపారు.

గ్రామీణ అభివృద్ధికి ప్రాధాన్యం

గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు. ఉపాధి హామీ పథకం కింద మెదక్ జిల్లాలో 1,086 పనులకు రూ.98.51 కోట్లు మంజూరు కాగా, 271 పనులు పూర్తయ్యాయని, మరో 438 పనులు కొనసాగుతున్నాయని తెలిపారు.ఎస్‌డీఎఫ్ కింద 219 అభివృద్ధి పనులు మంజూరు కాగా, 42 పనులు పూర్తయ్యాయని చెప్పారు. రహదారులు, సాగునీరు, తాగునీరు, పంచాయతీలు, మున్సిపాలిటీలు, రెవెన్యూ తదితర రంగాల్లో అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయని తెలిపారు.

మెదక్ అభివృద్ధికి ప్రత్యేక చర్యలు

ఉమ్మడి మెదక్ జిల్లా అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని మంత్రి వివేక్ వెంకటస్వామి తెలిపారు. విద్య, వైద్యం, వ్యవసాయం, ఉపాధి, మహిళా–శిశు సంక్షేమం, మౌలిక వసతులు సహా అన్ని రంగాల్లో అభివృద్ధిని వేగవంతం చేస్తున్నామని చెప్పారు.ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరవేస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు, సిబ్బందిని మంత్రి అభినందించారు. మెదక్ జిల్లాను అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి చేసేందుకు ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్, ఎస్పీ శ్రీనివాసరావు, మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావుతో పాటు వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ప్రభుత్వం ప్రజా పాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తోంది

- తెలంగాణ మీడియా అకాడమి ఛైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి

హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 17:

తెలంగాణ ప్రభుత్వం ప్రజా పాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తోందని తెలంగాణ మీడియా అకాడమి ఛైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారంనాడు నాంపల్లిలోని తెలంగాణ మీడియా అకాడమి కార్యాలయంలో సెప్టెంబర్, 17వ తేదీ పురస్కరించుకుని జాతీయ జెండాను ఛైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి ఆవిష్కరించారు. అనంతరం ఛైర్మన్ మాట్లాడుతూ, అప్పటి హైదరాబాద్ రాష్ట్రాన్ని భారత యూనియన్ లో విలీనం చేయడానికి హైదరాబాద్ కు చెందిన ప్రజా సంఘాలు ఉద్యమాలు, సభలు, సమావేశాలు నిర్వహించి నైజాం నిరంకుశ పాలనపై ప్రజలు తిరగబడ్డారు. హైదరాబాద్ విలీన చరిత్రలో రజాకార్ల భూస్వామ్య వ్యవస్థకు వ్యతిరేకంగా రైతాంగ సాయుధ పోరాటాలను ఆయన వెల్లడించారు. భారత ప్రభుత్వంతో చర్చలతో పరిష్కారం కాకపోవడంతో సెప్టెంబర్ 13వ తేదీన ఆపరేషన్ పోలో ప్రారంభించి భారత సైన్యం మూడు వైపులా హైదరాబాద్ సంస్థానాన్ని ముట్టడించింది. దీనితో నిజాం భారత ప్రభుత్వానికి లొంగిపోయారు. ఆ విధంగా సెప్టెంబర్, 17వ తేదీకి చారిత్రక ప్రాధాన్యత వచ్చిందని అన్నారు. భారత దేశానికి 1947 ఆగష్టు, 15వ తేదీన స్వాతంత్ర్యం వచ్చినప్పటికీ హైదరాబాద్ ప్రాంతానికి మాత్రం 1948 సెప్టెంబర్, 17వ తేదీన వచ్చిందని ఆయన గుర్తు చేశారు. ఈ ప్రస్థానంలో అనేక మంది పాల్గొని తమ త్యాగాలు, పోరాటల ఫలితమే నేడు మనం జరుపుకుంటున్న పతాకావిష్కరణ కార్యక్రమం అని ఆయన తెలిపారు. కొన్ని రాజకీయ శక్తులు దీనిని మత విద్వేశాలు రెచ్చగొట్టే విధంగా వాడుకుంటున్నారని, కానీ ఇది నైజాం నిరంకుశ పాలన నుండి మనకు విముక్తి వచ్చిన దినంగా గుర్తుంచుకోవాలని అన్నారు. తెలంగాణ విముక్తి పోరాటంలో అందరితోపాటు అనేక ముస్లీం కుటుంబాలు ప్రాణాలు కోల్పోయాని గుర్తు చేశారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలన దినోత్సవాన్ని సెప్టెంబర్, 17వ తేదీన నిర్వహించడం శుభ పరిణామం అన్నారు. ప్రజా ప్రభుత్వంలో భాగంగా మహలక్ష్మీ పథకం, నూతన రేషన్ కార్డులు పంపిణీ, ఇందిరమ్మ ఇండ్లు పేదలకు అందించడం మొదలగు ప్రభుత్వ, అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. అదే విధంగా రాబోయే కాలంలో హైదరాబాద్ అభివృద్ధిలో భాగంగా ఫ్యూచర్ సిటీ పేరుతో అనేక పరిశ్రమల స్థాపన, అర్బన్ డెవలప్ మెంట్, క్రీడా రంగం, ఫార్మా రంగం, ఐ.టి. వంటి అనేక సంస్థలు భాగస్వామ్యం అవుతున్నాయని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో మీడియా అకాడమి కార్యదర్శి నాగులపల్లి వెంకటేశ్వర రావు, మేనేజర్ శైలేశ్వర్ రెడ్డి, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

హిమాయత్‌నగర్‌లో సీసీ రోడ్ల పనులు ప్రారంభం

- తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించిన మాజీ కార్పొరేటర్

హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 17:

హిమాయత్‌నగర్ డివిజన్‌లోని వీధి నంబర్ 2లో నూతనంగా చేపట్టిన సీసీ రోడ్ల పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక అపార్ట్‌మెంట్ వాసులు, ఇండిపెండెంట్ ఇళ్లలో నివసిస్తున్న ప్రజలు తమకు తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని హిమాయత్‌నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్‌గౌడ్ దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే స్పందించిన మహాలక్ష్మి రామన్‌గౌడ్ స్థానికులతో మాట్లాడి సమస్యను తెలుసుకున్నారు. అనంతరం సంబంధిత జలమండలి మేనేజర్ మున్నవర్,

కాంట్రాక్టర్‌తో మాట్లాడి సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రస్తుతం రోడ్డు పనులు పూర్తయ్యేందుకు కొంత సమయం పడుతున్నందున, రోడ్డు పనులు పూర్తయిన అనంతరం అవసరమైన అనుమతులు తీసుకుని స్థానికులకు తాగునీటి కనెక్షన్లు అందించాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా రోడ్డు, తాగునీటి సమస్యలను సమన్వయంతో పరిష్కరించాలని సూచించారు.

తెలంగాణలోని రెండు పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాలకు ఓటర్ల జాబితా కసరత్తు

- 2027 మార్చిలో ఖాళీ కానున్న మహబూబ్‌నగర్–రంగారెడ్డి–హైదరాబాద్, వరంగల్–ఖమ్మం–నల్గొండ స్థానాలు

హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 17:

తెలంగాణలో రెండు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికల నేపథ్యంలో ఓటర్ల జాబితా రూపకల్పన ప్రక్రియ ప్రారంభం కానుంది. 2027 మార్చిలో మహబూబ్‌నగర్–రంగారెడ్డి–హైదరాబాద్, వరంగల్–ఖమ్మం–నల్గొండ గ్రాడ్యుయేట్స్ నియోజకవర్గాల్లో ఖాళీలు ఏర్పడనున్న నేపథ్యంలో కొత్తగా ఓటర్ల జాబితాను సిద్ధం చేయనున్నారు.అర్హత కలిగిన పట్టభద్రులు ఫారం–18 ద్వారా ఓటరుగా నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. గ్రాడ్యుయేట్స్ నియోజకవర్గాల ఓటర్ల జాబితాలను ఎన్నికల సందర్భంగా తాజాగా రూపొందిస్తారని ఎన్నికల సంఘం నిబంధనలు స్పష్టం చేస్తున్నాయి.

నవంబర్ 6 వరకు ఫారం–18 స్వీకరణ

ఓటర్ల జాబితా తయారీకి సంబంధించిన ప్రజా నోటీసును సెప్టెంబర్ 28న జారీ చేయనున్నారు. అక్టోబర్ 15న పత్రికల్లో తొలి పునఃప్రచురణ, అక్టోబర్ 25న రెండో పునఃప్రచురణ చేపట్టనున్నారు. పట్టభద్రుల నుంచి ఫారం–18 దరఖాస్తుల స్వీకరణకు నవంబర్ 6ను తుది గడువుగా నిర్ణయించారు. నవంబర్ 20న ముసాయిదా ఓటర్ల జాబితా ముద్రణ పూర్తి చేసి, నవంబర్ 25న డ్రాఫ్ట్ ఓటర్ల జాబితాను ప్రచురించనున్నారు. అదే రోజు నుంచి డిసెంబర్ 10 వరకు క్లెయిమ్‌లు, అభ్యంతరాలను స్వీకరిస్తారు. వాటిని పరిశీలించి డిసెంబర్ 25లోగా పరిష్కరించనున్నారు. అనంతరం డిసెంబర్ 30న తుది ఓటర్ల జాబితాను ప్రచురించనున్నారు.

పాత ఓటర్లు కూడా మళ్లీ దరఖాస్తు చేయాలి

గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటర్ల జాబితాలో గతంలో పేరు ఉన్నవారు కూడా తాజా జాబితాలో చేరేందుకు కొత్తగా ఫారం–18 సమర్పించాల్సి ఉంటుంది. గతంలో ఓటరుగా నమోదయ్యామనే కారణంతో ఈసారి దరఖాస్తు చేయకుండా ఉండరాదని అధికారులు సూచిస్తున్నారు.ఫారం–18తో పాటు విద్యార్హతకు సంబంధించిన ధ్రువపత్రాల ధ్రువీకరించిన ప్రతులను సమర్పించాల్సి ఉంటుంది. ఎన్నికల సంఘం ప్రకారం, సంబంధిత నియోజకవర్గంలో సాధారణ నివాసిగా ఉండటంతో పాటు, అర్హత తేదీకి ముందు కనీసం మూడేళ్లుగా గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం లేదా సమానమైన గుర్తింపు పొందిన సంస్థ నుంచి డిగ్రీ లేదా సమాన విద్యార్హత కలిగి ఉండాలి.

OFFICE OF THE CHIEF ELECTORAL OFFICER, TELANGANA
GENERAL ADMINISTRATION (ELECTIONS) DEPARTMENT
9th Floor, B.R.K.R Bhavan, Adarshnagar, Hyderabad – 63

PRESS NOTE

No.3040/Elecs.B/A1/2026-2, Dated:17.09.2026.

The Election Commission of India has stated regular vacancies in the State Legislative Council of Telangana for Mahabubnagar-Rangareddy-Hyderabad Graduates' Constituency and Warangal-Khammam-Nalgonda Graduates' Constituency are due in March 2027, which are required to be filled by conducting biennial elections, and hence, ordered for de-novo preparation of Electoral Rolls of the said two Graduates' Constituencies with reference to 01.11.2026 as the qualifying date, as per the following schedule:-

Sl. No.	Activity	Period/Date
1	Issue of public notice under Rule 31(3) of the Registration of Electors Rules, 1960	28.09.2026 (Monday)
2	First re-publication of notice in Newspapers under Rule 31(4) of the Registration of Electors Rules, 1960	15.10.2026 (Thursday)
3	Second re-publication of notice in Newspapers under Rule 31(4) of the Registration of Electors Rules, 1960	25.10.2026 (Sunday)
4	Last date of receipt of applications in Form 18	06.11.2026 (Friday)
5	Date by which preparation of manuscripts and printing of draft Electoral Rolls be done	20.11.2026 (Friday)
6	Draft Publication of Electoral Rolls	25.11.2026 (Wednesday)
7	Period for filing of claims and objections under Rule 12 of the RER, 1960	25.11.2026 (Wednesday) to 10.12.2026 (Thursday)
8	Date by which claims and objections shall be disposed of and supplements prepared and printed	25.12.2026 (Friday)
9	Final Publication of Electoral Rolls	30.12.2026 (Wednesday)

2. As the electoral rolls for the Graduates' Constituency are required to be prepared afresh, all persons whose names are included in the existing rolls should also submit fresh application in the modified Form-18. Every application in modified Form-18 by a person seeking enrolment in Graduates' Constituency shall be accompanied by authenticated copies of requisite documents / certificates. It may be noted that mere reference to an entry in the existing electoral roll will not be taken into account for determining the eligibility of a person for enrolment in the electoral rolls.

3. Applications can be filed online through CEO website (https://ceotelangana.nic.in) or submit applications in Form-18 along with required documents / Certificates to the EROs / AEROs / Designated Officers / Additional Designated Officers in person. The applications can also be sent by post to the Electoral Registration Officer/ Assistant Electoral Registration Officer/Designated Officer.

C.SUDHARSAN REDDY
CHIEF ELECTORAL OFFICER &
E.O. SECRETARY TO GOVERNMENT.

To
The Commissioner, I&PR Department (for giving wide publicity)

// FORWARDED:: BY ORDER //

SECTION OFFICER.

ఓటర్లు వివరాలు పరిశీలించుకోవాలి

ముసాయిదా ఓటర్ల జాబితా ప్రచురించిన తర్వాత పట్టభద్రులు తమ పేరు, చిరునామా, ఇతర వివరాలను తప్పనిసరిగా పరిశీలించుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. ఏవైనా తప్పులు లేదా అభ్యంతరాలు ఉంటే నిర్ణీత గడువులోగా తెలియజేయాలని పేర్కొన్నారు.ప్రస్తుతం ప్రకటించినది ఓటర్ల జాబితా తయారీకి సంబంధించిన ప్రక్రియ మాత్రమే. ఈ రెండు స్థానాలకు పోలింగ్ తేదీ, నామినేషన్లు, ఇతర ఎన్నికల కార్యక్రమాలకు సంబంధించిన పూర్తి షెడ్యూల్‌ను ఎన్నికల సంఘం తదుపరి ప్రకటించనుంది.

ముఖ్యమైన తేదీలు

- సెప్టెంబర్ 28: ఓటర్ల జాబితా ప్రక్రియపై ప్రజా నోటీసు
- అక్టోబర్ 15: తొలి పునఃప్రచురణ
- అక్టోబర్ 25: రెండో పునఃప్రచురణ
- నవంబర్ 6: ఫారం–18 దరఖాస్తుల స్వీకరణకు చివరి తేదీ
- నవంబర్ 25: ముసాయిదా ఓటర్ల జాబితా ప్రచురణ
- నవంబర్ 25–డిసెంబర్ 10: క్లెయిమ్‌లు, అభ్యంతరాల స్వీకరణ
- డిసెంబర్ 25: క్లెయిమ్‌లు, అభ్యంతరాల పరిష్కారం
- డిసెంబర్ 30: తుది ఓటర్ల జాబితా ప్రచురణ

చౌటుప్పల్‌లో బీజేపీ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవం

- పార్టీ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరణ..
- అమ్మానాన్న అనాథాశ్రమంలో అన్నదానం

చౌటుప్పల్, వెలుతురు, సెప్టెంబర్ 17:

భారతీయ జనతా పార్టీ చౌటుప్పల్ మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ బీజేపీ కార్యాలయంలో మున్సిపల్ అధ్యక్షురాలు కడారి కల్పన యాదవ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ.. 1947 ఆగస్టు 15న దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటికీ హైదరాబాద్ సంస్థానం నిజాం పాలనలో కొనసాగిందన్నారు. రజాకార్ల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా ప్రజలు సాగించిన పోరాటం, సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ చొరవతో చేపట్టిన 'ఆపరేషన్ పోలో' అనంతరం 1948 సెప్టెంబర్ 17న హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో విలీనమైందని పేర్కొన్నారు.తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలన్న డిమాండ్‌ను బీజేపీ చాలాకాలంగా కొనసాగిస్తోందని నాయకులు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో సెప్టెంబర్ 17 కార్యక్రమాలకు ప్రాధాన్యం కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు.

ప్రధాని మోదీ జన్మదినం సందర్భంగా సేవా కార్యక్రమం

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినం సందర్భంగా నిర్వహిస్తున్న సేవా సంకల్ప కార్యక్రమాల్లో భాగంగా చౌటుప్పల్‌లోని అమ్మానాన్న అనాథాశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కాసుల వెంకటేశం–సరస్వతి దంపతుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు దూడల భిక్షం గౌడ్, జిల్లా మాజీ కమిటీ ఉపాధ్యక్షుడు రమణగోని శంకరయ్య, మాజీ ఫ్లోర్ లీడర్ పోలోజు శ్రీధర్‌బాబు, కౌన్సిలర్ పోలపల్లి లక్ష్మీ ముత్తయ్య, రమణగోని దీపిక, కంచర్ల గోవర్ధన్‌రెడ్డి, ఉడుగు వెంకటేశంగౌడ్, రిక్కల సుధాకర్‌రెడ్డి, దిండు భాస్కర్, ఆలే చిరంజీవి, గోశిక పురుషోత్తం, నల్ల అంజయ్య, కడారి ఐలయ్య, అమృతం దశరథ, ఉప్పు ఆంజనేయులు, గుండెబోయిన వేణు, చెరుకు శివ, వరగంటి భానుప్రకాష్, ఊదరి రంగయ్య, బూత్ అధ్యక్షులు ఇటికాల దామోదర్‌రెడ్డి, బాతరాజు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా పాలనకు ప్రజలే కేంద్రం

మహిళల ఆర్థిక సాధికారతే లక్ష్యం

కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలన్న లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందని సీఎం అన్నారు. మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించామని, గృహజ్యోతి కింద 53 లక్షలకు పైగా కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని తెలిపారు.స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు లింకేజీ, వడ్డీ రాయితీలు కల్పించడంతో పాటు మహిళా మార్టులు, పెట్రోల్ బంకులు, ఆర్టీసీ అద్దె బస్సుల ద్వారా మహిళల ఆదాయాన్ని పెంచుతున్నామని చెప్పారు.

సంక్షేమానికి ప్రాధాన్యం

ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా 3.42 కోట్ల మందికి సన్న బియ్యం అందిస్తున్నామని, 15 లక్షలకు పైగా కొత్త స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేశామని సీఎం తెలిపారు. 43 లక్షలకు పైగా మందికి సామాజిక భద్రతా పింఛన్లు అంది స్తున్నామని చెప్పారు.ఇందిరమ్మ ఇళ్ల తొలి దశలో రూ.22,500 కోట్లతో 4.50 లక్షల ఇళ్లు మంజూరు చేశామని, రెండో దశలో మరో 2.50 లక్షల ఇళ్లకు అనుమతి ఇచ్చామని తెలిపారు.

సామాజిక న్యాయమే ప్రజా పాలనకు పునాది

సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ అంశాలపై కుల సర్వేను శాస్త్రీయంగా నిర్వహించామని సీఎం తెలిపారు. సర్వే గణాంకాల ఆధారంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లులను శాసనసభ ఆమోదించి రాష్ట్రపతి ఆమోదానికి పంపామని చెప్పారు.సామాజిక న్యాయం తమకు నినాదం కాదని, వెనుకబడిన వర్గాలను ముందుకు తీసుకురావడం, అవకాశాలు తక్కువగా దక్కిన వారికి మరిన్ని అవకాశాలు కల్పించడమే లక్ష్యమని అన్నారు.

విద్య, వైద్య రంగాలకు ప్రాధాన్యం

ప్రతి నియోజకవర్గంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లను నిర్మిస్తున్నామని సీఎం తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రీ–ప్రైమరీ తరగతులు ప్రారంభించామని, విద్యార్థులకు అల్పాహారం, పాలు అందించేందుకు రూ.927 కోట్లు ఖర్చు చేస్తున్నామని చెప్పారు.రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచామని, ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా 5.19 లక్షల మందికి రూ.2,526 కోట్ల సాయం అందించామని వెల్లడించారు. గోషామహల్‌లో రూ.2,700 కోట్లతో కొత్త ఉస్మానియా ఆసుపత్రి నిర్మాణం ప్రారంభమైందని తెలిపారు.

యువతకు ఉద్యోగాలు, నైపుణ్యాలు

72 వేలకు పైగా ప్రభుత్వ ఉద్యోగ నియామకాలను పారదర్శకంగా పూర్తి చేశామని సీఎం అన్నారు. ఏఐ కారణంగా ఉద్యోగాల స్వరూపం మారుతున్న నేపథ్యంలో నైపుణ్యాభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తున్నామని, యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేశామని తెలిపారు. ఐటీఐలను అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లుగా అప్‌గ్రేడ్ చేశామని, పాలిటెక్నిక్ కాలేజీల్లో కొత్త కోర్సులు ప్రవేశపెడుతున్నామని చెప్పారు.

మౌలిక వసతుల విస్తరణ

మెట్రో రెండో దశలో 122.9 కిలోమీటర్ల విస్తరణకు రూ.38,595 కోట్లతో ప్రతిపాదనలు పంపామని సీఎం తెలిపారు. ఆదిలాబాద్, మామునూరు విమానాశ్రయాలకు అనుమతులు సాధించామని చెప్పారు. మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టు ద్వారా 55 కిలోమీటర్ల పరిధిలో మూసీని పునరుద్ధరించేందుకు చర్యలు చేపట్టామని తెలిపారు. ఆహార కల్తీ నియంత్రణకు టీజీ సేఫ్, మాదకద్రవ్యాల నియంత్రణకు ఈగల్ వ్యవస్థను బలోపేతం చేశామని వెల్లడించారు.

2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ లక్ష్యం

తెలంగాణ రైజింగ్ విజన్ 2047లో భాగంగా 2047 నాటికి రాష్ట్రాన్ని మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకున్నామని సీఎం తెలిపారు. దేశ జీడీపీలో తెలంగాణ వాటాను 10 శాతానికి పెంచే దిశగా చర్యలు చేపడుతున్నామని చెప్పారు. దాదాపు 30 వేల ఎకరాల్లో భారత్ ఫ్యూచర్ సిటీని దేశంలో తొలి నెట్–జీరో స్మార్ట్ సిటీగా అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. ఏఐ సిటీ, హెల్త్ సిటీ, ఎడ్యుకేషన్ సిటీ, లైఫ్ సైన్సెస్ హబ్, ఈవీ పార్క్ వంటి ప్రత్యేక జోన్లను ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు.

చరిత్రను మరిచిపోం.. చరిత్ర దగ్గరే ఆగిపోం

సెప్టెంబర్ 17 గతాన్ని గుర్తు చేసే రోజు మాత్రమే కాదని, మన బాధ్యతను గుర్తు చేసే రోజు అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. రైతుకు భరోసా, మహిళలకు ఆర్థిక స్వావలంబన, అట్టడుగు వర్గాలకు న్యాయం, పేద పిల్లలకు నాణ్యమైన విద్య, వైద్యం, యువతకు ప్రపంచస్థాయి అవకాశాలు, రాష్ట్రంలోని ప్రతి ప్రాంతానికి అభివృద్ధి చేరేలా కృషి చేయడమే ప్రజా పాలన లక్ష్యమని చెప్పారు.చరిత్రను మరిచిపోం.. చరిత్ర దగ్గరే ఆగిపోం. ఆ పోరాట స్ఫూర్తితో ఆధునిక తెలంగాణను నిర్మించుకుందాం. నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల భాగస్వామ్యంతో తెలంగాణను ప్రపంచం గర్వించే రాష్ట్రంగా తీర్చిదిద్దుకుందాం అని ముఖ్యమంత్రి అన్నారు.

Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com